APTEL/2008/28200

## ప్రభుత్వ హాస్టళ్లలో కొనసాగుతున్న ఏసీబీ దాడులు

హైదరాబాద్ ఆగష్టు 13 : హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ప్రభుత్వ హాస్టళ్లలో ఏసీబీ దాడులు కొనసాగుతున్నాయి. హైదరాబాద్‌లోని బీసీ, ఎస్సీ, మైనార్టీ సంక్షేమ వసతి గృహాల్లో మంగళవారం తెల్లవారుజాము నుంచి అధికారులు తనిఖీలు చేస్తున్నారు. హాస్టళ్లలో ఆహారం సహా సౌకర్యాలు తదితర విషయాలపై ఆకస్మిక సోదాలు చేస్తున్నారు. ఇక నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహంలో మంగళవారం తెల్లవారుజాము నుంచి ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. వసతి గృహంలో విద్యార్థులకు అందుతున్న ప్రభుత్వ ప్రయోజనాల తీరును పరిశీలిస్తున్నారు. కొంత కాలంగా ప్రభుత్వ వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం పెట్టడం లేదన్న ఫిర్యాదుల మీరు దాడులు చేస్తున్నట్లు సమాచారం.



# తెలంగాణ ఫోకస్

తెలుగు దినపత్రిక

ప్రజల తెలంగాణ ప్రతిబింబం

## గురుకుల స్కూళ్ల సమస్యలపై స్పందించడం అభినందనీయం


రాష్ట్రంలో గురుకులాల పనితీరు, పరిశుభ్రతపై పార్టీ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటనతో ప్రభుత్వంలో చలనం వచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రభుత్వ యంత్రాంగం ప్రభుత్వ హాస్టళ్ల బాటపట్టింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ జగిత్యాల జిల్లా పెద్దాపూర్ గురుకుల హాస్టల్‌కు వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ స్పందిస్తూ.. గురుకుల స్కూళ్ల సమస్యలపై మొద్దు నిద్రలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొన్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. 8నెలల్లో కలుషిత ఆహారంతో 500 మంది విద్యార్థులు ఆస్పత్రి పాలయ్యారు. నిన్న బీబీపేట పాఠశాలలో 24 మంది విద్యార్థులు అస్వస్థతకు లోనయ్యారు.

సంపుటి: 16 సంచిక : 93 కరీంనగర్ బుధవారం, ఆగష్టు 14, 2024 ఎడిటర్ : బోనగిరి నర్సింగ్ పేజీలు : 8 రూ. 2 రూపాయిలు

### పదవుల పందేరంపై కాంగ్రెస్‌లో జోరుగా చర్చ

# మంత్రివర్గ విస్తరణలో బెర్తు దక్కేదెవరికి?





తెలంగాణలో అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ పార్టీలో ఫుల్ జోష్ నింపింది. మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల భర్తీతోపాటు పార్టీ పోస్టుల కోసం నేతలు ఎదురుచూస్తున్నారు. ఆశల పల్లకిలో విహరిస్తున్నారు. అసెంబ్లీ సమావేశాల ముందే ఈ ప్రక్రియ పూర్తి అవుతుందని నేతలు అశించారు. అయితే సామాజిక సమీకరణలపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో వాయిదా పడింది. ఇంతలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం విదేశీ పర్యటనకు వెళ్లడంతో మరింత గ్యాప్ వచ్చింది. ఇక తాజాగా మరోసారి పదవుల పందారంపై కాంగ్రెస్ పార్టీలో జోరుగా చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ మంత్రి వర్గ విస్తరణలో బెర్తు దక్కేదెవరికి? మరికొద్ది రోజుల్లో సీట్ న్యూస్ అందుకునేదెవరు? 6 బెర్తుల్లో ఒకటైనా దక్కకపోతుందా అనే ఆలోచనతో లాబీయింగ్ చేసుకుంటున్న ఆశావహులెవరో చూద్దాం. తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై చాలామంది నేతలు ఆశలు పెట్టుకున్నారు. ఆషాఢం ముగిసి %ొ%శ్రావణ మాసం నడుస్తోంది. ఉందీలే మంత్రీ కాలం ముందుముందునా అని పాడుకుంటున్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే పదవుల పంపకం ఉంటుందని అందరూ భావించారు. అయితే పెట్టుబడులే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం అమెరికా, దక్షిణ కొరియాల పర్యటనకు వెళ్లడంతో పదవులు ఆశిస్తున్న నేతలు వేచి చూస్తున్నారు. విదేశీ పర్యటన ముగించుకుని సీఎం రేవంత్ రెడ్డి, బుధవారం (ఆగస్ట్ 14) హైదరాబాద్ రానున్నారు. మరుసటి రోజు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారు. 13 రోజులపాటు విదేశాల్లో పర్యటించిన సీఎం రేవంత్, ఆగస్ట్ 16వ తేదీ నుంచి పాలనాపరమైన అంశాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించనున్నారు. ఆ తర్వాత పదవుల పంపకంపై అధిష్టానంతో చర్చించేందుకు ఢిల్లీ వెళ్లే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇక సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్‌లో ఆరు బెర్తులు ఖాళీగా ఉన్నాయి. నెల రోజుల క్రితమే సీఎం రేవంత్ ఢిల్లీకి వెళ్లడం, కాంగ్రెస్ సీనియర్లు కూడా హస్తినకు వెళ్లడంతో.. మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని అప్పట్లో బాగా ప్రచారం జరిగింది. అయితే కూడికలు తీసివేతలు ఓ కొలిక్కి రాలేదో ఏమో గానీ..! ఆషాఢం ఆశలకు ఫుల్ స్టాప్ పడింది. శ్రావణంలో మంత్రి వర్గం విస్తరణ చేద్దాం, అప్పుడే చూద్దాం అని అధిష్టానం చెప్పడంతో ఈ ఆశలకు టెంపరరీగా కామా పడింది. ఇంతలో రేవంత్ ఫారిన్ టూర్‌తో కొంత జాప్యం జరిగింది. అయితే, నాలుగు మంత్రి పదవులు మాత్రమే ఇప్పుడు భర్తీ చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇప్పుడు శ్రావణ మాసం ముంచుకొస్తున్న శుభ ముహూర్తాన ఆశావహుల్లో మళ్లీ కదలిక మొదలైంది. మంత్రివర్గ బెర్తులపై కర్చీఫులు వేయడం మొదలైంది. మొన్న మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, తుంగతుర్తి ఎమ్మెల్యే శామ్యూల్, మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ, నకిరేకల్ శాసనసభ్యుడు వేముల వీరేశం, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు సీఎం రేవంత్ రెడ్డిని ఇదివరకే కలిశారు. తమ సామాజిక వర్గాన్ని కూడా దృష్టిలో పెట్టుకోండి అంటూ సీఎం దృష్టిలో పడ్డారు. ఇక లేటెస్టుగా ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఎంట్రీ ఇచ్చారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 34 అసెంబ్లీ సీట్లలో కాంగ్రెస్ తరఫున గెలిచింది తాను ఒక్కడినే కాబట్టి, మంత్రివర్గం విస్తరణలో తనకు అవకాశం వస్తుందంటున్నారు ఆయన.

# మహిళా డాక్టర్ హత్య కేసు సిబిఐకి

### ఆదిలోనే హత్య కేసు ఎందుకు దాఖలు చేయలేదని ప్రభుత్వానికి ప్రశ్న


### అసహజ మరణం కేసు ఎందుకు నమోదు చేశారని అడిగిన కోర్టు

### కేసు డైరీ సిబిఐకి అప్పగించాలని కోల్‌కతా పోలీసులకు ఆదేశం



కోల్‌కతా ఆగష్టు 13 : ఒక మహిళా డాక్టర్‌పై హత్యాచారం కేసు దర్యాప్తును సిబిఐకి బదలాయించాలని కలకత్తా హైకోర్టు మంగళవారం ఆదేశించింది. కేసు డైరీని వెంటనే కేంద్ర దర్యాప్తు సంస్థకు అందజేయాలని, అన్ని ఇతర పత్రాలను బుధవారం ఉదయం 10 గంటలకల్లా అప్పగించాలని కోల్‌కతా పోలీసులను కోర్టు ఆదేశించింది. ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆర్‌జి కర్ ఆసుపత్రిసెమినార్ హాల్ లోపల హత్యాచారానికి గురైన పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనీ మృతదేహం శుక్రవారం ఉదయం కనిపించింది. ఈ సందర్భంగా ఒక పౌర వాలంటీర్‌ను శనివారం అరెస్టు చేశారు. సమ్మె విరమించుకోవాలని ఆందోళనకారులైన వైద్యులకుహైకోర్టు విజ&ఞప్తి చేసింది. వారిది 'పవిత్రమైన బాధ్యత' అని కోర్టు తెలిపింది.కాగా, ఆదిలోనే హత్య కేసు ఎందుకు దాఖలు చేయలేదని, అసహజ మరణం కేసు ఎందుకు నమోదు చేశారని హైకోర్టు ప్రశ్నించింది. హత్యపై వెంటనే ఫిర్యాదు ఏదీ రానందున అసహజ మరణం కేసు నమోదు చేసినట్లు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ న్యాయవాది చెప్పినప్పుడు ప్రధాన న్యాయమూర్తి టిఎస్ శివజ్ఞానం ఆయనకు ఆ ప్రశ్న వేశారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనీ మృతదేశం రోడ్డు పక్కన దొరకలేదని ప్రధాన న్యాయమూర్తి సారథ్యంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఆసుపత్రి సూపరింటెండెంట్ గాని, ప్రిన్సిపాల్ గాని ఫిర్యాదు దాఖలు చేసి ఉండవలసిందని బెంచ్ అన్నది. న్యాయమూర్తి హిరణ్మయ్ భట్టాచార్య కూడా బెంచ్‌లో ఉన్నారు. ఈ కేసులో కోర్టు పర్యవేక్షిత దర్యాప్తు కోరుతూ పిజి ట్రైనీ తల్లిదండ్రులు హైకోర్టును ఆశ్రయించారు.కేసుపై సిబిఐ దర్యాప్తు కోరుతూ పలు ఇతర పిల్‌లు కూడా దాఖలయ్యాయి. పిటిషన్లను బెంచ్ విచారిస్తూ, దర్యాప్తులో 'ఏదో లోటు ఉన్నట్లు కనిపిస్తోంది' అని వ్యాఖ్యానించింది.

## వక్ఫ్ బిల్లుపై జేపీసీ చైర్మన్‌గా జగదాంబిక పాల్



న్యూఢిల్లీ: పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లు-2024పై అధ్యయనానికి ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ కి బీజేపీ నేత జగదంబికా పాల్ చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ఆగస్టు 8వ తేదీన ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టగా, ప్రతిపాదిత సవరణలపై స్వల్ప చర్చ జరిగింది. అనంతరం బిల్లుపై అధ్యయనానికి 31 మంది సభ్యులతో సంయుక్త పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేశారు. వచ్చే శీతాకాల సమావేశాల తొలివారం చివరి రోజు నివేదిక అందించాలని గడువు విధించారు. కమిటీలో 21 మంది లోక్‌సభ, 10 మంది రాజ్యసభ సభ్యులకు చోటు కల్పించారు. లోక్‌సభ నుంచి ప్యానెల్‌లో 12 మంది సభ్యులు ఎన్డీయేకు చెందిన వారుండగా, వారిలో 8 మంది బీజేపీకి చెందిన వారున్నారు. 9 మంది విపక్ష సభ్యులకు జేపీసీలో చోటు కల్పించారు.

## పది నియోజకవర్గాలకు నీళ్లు తేవడం నా లక్ష్యం : మంత్రి తుమ్మల

ఖమ్మం : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీడియా సమావేశం నిర్వహించారు. తుమ్మల మాట్లాడుతూ 40 ఏళ్ల ఆవేదన చెప్పాలని అనుకుంటున్నా. ఖమ్మం జిల్లా ప్రజల ఆశీర్వాదంతో సేవ చేస్తున్న. అన్ని ప్రభుత్వాల్లో పనిచేసినా. సుదీర్ఘ దూరం ప్రయాణిస్తున్న గోదావరిని ఈ జిల్లా వాడుకోలేక పోతుందని ఆవేదన చెందానని అన్నారు. అన్ని ప్రాంతాలకు నీళ్లుఇవ్వలనేది నా సంకల్పం. ఆయా ముఖ్యమంత్రులను ఒప్పించి నీళ్లు తేవాలని కోరాను. దుమ్ముగూడెం ప్రాజెక్టు చేయలేక పోయి దేవాదుల ప్రాజెక్టును చేయడం జరిగింది. కాటన్ కట్టిన దుమ్ముగూడెం ప్రాజెక్టు నుంచి ఎత్తిపోయిచ్చు అని వైఎస్ఆర్ కు చెప్పాను. ఆయన మరణించడంతో ఆ పనులు ఆగిపోయాయి. నేను అభిమానించే నాయకుడు రాజశేఖర్ రెడ్డి. తరవాత అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ నాయకులకు కూడా గోదావరి నీళ్ళే అడిగా. రోళ్లపాడు,బయ్యారం ప్లాన్ ను మార్చడం జరిగింది. మూడు పంపు హౌస్ లో పూర్తి అయ్యాయి. ఇంకొకటి కావాలి. మొత్తం 155 రోడ్డు క్రాసింగ్ వద్ద బ్రిడ్జి లు కట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇల్లందు కు వేరే లిఫ్ట్ ద్వారా నీళ్లు ఇవ్వాలని చెప్పడం జరిగింది. త్వరలో ఆ పనులు ప్రారంభమవుతాయి. యాతలకుంట ఐతేనే సత్తుపల్లికి నీళ్లు పోతాయి. సాగర జలాలు రాకపోతే కొద్దీ ఖర్చు తో వైరాకు గోదావరి నీళ్లు వస్తాయి. రైతులకు పైసలు ఇవ్వకపోయినా 150 ఎకరాలు త్యాగం చేశారు. మోటార్లను రన్ చేయకపోతే 8 కోట్ల రూపాయలు వృధా అవుతాయి. పాలేరు కు నీళ్లు వచ్చాకే ఇల్లందు,బయ్యారం కు నీళ్లు ఇవ్వొచ్చు. నా 40 ఏళ్ల రాజకీయ చరిత్రలో చుక్కా నీరు లేని వేంసూర్ మండలానికి నీళ్లు తెప్పించా. రెండు పంటలు పండుతున్నాయి. కరువు వంండ్లపైన తిరువులాయపాలెం మండలానికి నీళ్లు వచ్చేలా చేశా. సాగర్ కాలువ పై 32 గేట్లు పెట్టించి వేంసూరు వరకు నీళ్ళు ఇప్పించాను. పాలేరు రూపురేఖలు మార్చాను.



త్రాగునీరు లేక వలసలు పోయినా పాలేరును సస్యశ్యామలం చేశాను. ప్రజల నుంచి నాకు సంతృప్తి ఉంది. కానీ రాజకీయ నాయకులను చూస్తే బాదేస్తుంది. నేను అభిమానించే నాయకులే ఇలా రాజకీయ ఉనికి కోసం అబద్ధాలు మాట్లాడటం భాదగా ఉంది. నేను బటన్ నొక్కి సంబరాలు కోసం కాదు. నేను ఎక్కడ ప్రచార ఆర్భాటానికి వెళ్ళలేదని అన్నారు. మీరు క్రెడిట్ తీసుకుంటే కూడా భాద లేదు. ప్రజాధనం దుర్వినియోగం కాకూడదనే ఈ ప్రాజెక్టు పనులు చెపిస్తున్నా. నేను సంకుచిత మనిషిని కాదు. కీర్తి,ప్రతిష్టల కోసం వెంపర్లాడం నాకు రాదు. ఫ్లెక్సీల నాయకుడిని కాదు. నేను కట్టిన వంతెనలు,రోడ్లు నాకు పేరు తెస్తాయని అయన కన్నీటి పర్యంతమైయారు. సాగర్ పై నా ముద్ర ఉంది అయినా నేను నీళ్లు చల్లుకోలేదు. బటన్ నొక్కలేదు. మేము చేస్తే మీరు బటన్ నొక్కడం ఉండదు. ప్రజల పన్నులు తోనే మనం నిర్మిస్తున్నాం. నీ సొంతం కాదు,నా సొంతం కాదు. 10నియోజకవర్గాలకు నీళ్లు తేవడం నా లక్ష్యం. నా జిల్లా,నా రాష్ట్రం,నా దేశం ముఖ్యం. గుండాలకు రోడ్డు,తులారం,తాలిపేరు ప్రాజెక్టు కట్టాల్సిన అవసరం నాకు లేదు. మీ మెప్పుకోసం పనిచేసే తుమ్మల కాదని అన్నారు.

## కొరియన్ కంపెనీతో రేవంత్ చర్చలు

హైదరాబాద్, ఆగస్టు 13 : వరంగల్ లోని కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ లో ఇన్వెస్ట్ మెంట్ చేసేందుకు కొరియన్ కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి పిలుపుతో కొరియా టెక్స్ టైల్ ఫెడరేషన్ సానుకూలంగా స్పందించింది. దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా పలు గ్లోబల్ కంపెనీల అధినేతలు, బిజినెస్ గ్రూపులతో సీఎం రేవంత్ ప్రత్యేక సమావేశాలు, చర్చలు జరిపారు. టెక్స్ టైల్ రంగ విస్తృతికి తెలంగాణ సర్కార్ తీసుకున్న ప్రత్యేక కార్యాచరణను సీఎం రేవంత్ వారికి వివరించారు. వరంగల్ మెగా టెక్స్ టైల్ పార్క్ లో పెట్టుబడులకు సంబంధించిన అవకాశాలను కంపెనీలకు సీఎం రేవంత్ వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ పిలుపుతో పలు సంస్థలు వరంగల్ టెక్స్ టైల్ పార్క్ లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయి.సీఎం రేవంత్ టీమ్ సౌత్ కొరియా పర్యటన కొనసాగుతోంది. యుయు ఫార్మా ప్రతినిధులతో సీఎం బృందం భేటీ అయ్యింది. కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్ టైల్స్ ఇండస్ట్రీస్ ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఇక రేపు సాయంత్రం రేవంత్ టీమ్ దక్షిణ కొరియా నుంచి సింగపూర్ కి వెళ్లనుంది. ఎల్లుండి హైదరాబాద్ కు తిరిగి రానుంది రేవంత్ టీమ్. అమెరికాలో 8 రోజుల పాటు పర్యటించిన సీఎం రేవంత్ టీమ్.. దాదాపు 50 వాణిజ్య సంస్థలతో సంప్రదింపులు జరిపింది. న్యూయార్క్, న్యూజెర్సీ, కాలిఫోర్నియా, డల్లాస్, వేగాస్, టెక్సాస్, వాషింగ్టన్ రాష్ట్రాల్లోని కంపెనీల ప్రతినిధులో భేటీ అయ్యారు. తెలంగాణ బ్రాండ్ వివరిస్తూ తమ ప్రభుత్వ ఫ్యూచర్ ప్రాజెక్టులపై ప్రజంటేషన్ ఇచ్చారు. అమెరికాలో దాదాపు 31వేల 532 కోట్ల రూపాయల పెట్టుబడులు సాధించింది. గూగుల్, అమెజాన్ సహా పలు కంపెనీలతో కీలక ఒప్పందాలు చేసుకున్నారు. ఈ ఒప్పందాల ద్వారా రాష్ట్రంలో సుమారు 30వేల 750 కొత్త ఉద్యోగాలు రానున్నాయి.

## సెబీ చీఫ్‌ను తొలగించాలంటూ 22న కాంగ్రెస్ దేశవ్యాప్త నిరసనలు



న్యూఢిల్లీ: అదానీ-హిండెన్‌బర్గ్ వివాదం వేడెక్కుతోంది. హిండెన్‌బర్గ్ ఆరోపణల నేపథ్యంలో సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ అండియా చీఫ్ మాధబి పూరి బచ్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 22న దేశవ్యాప్త నిరసనలకు కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా ఆయా రాష్ట్రాల్లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయాల వద్ద నిరసలకు దిగాలని నిర్ణయించింది. అదానీ గ్రూప్ కంపెనీలపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. మంగళవారంనాడిక్కడ జరిగిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ విషయాన్ని వెల్లడించారు. "కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నాయకత్వంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు, ఇన్‌చార్జులు, పీసీసీ అధ్యక్షులతో ఇవాళ సమావేశం జరిగింది. అదానీ-సెబీకి సంబంధం ఉన్న హిండెన్‌బర్గ్ వ్యవహారం దేశంలోనే అతిపెద్ద కుంభకోణంగా నిలవడంపై ప్రధానంగా చర్చించాం" అని కేసీ వేణుగోపాల్ తెలిపారు. ఈ కుంభకోణంలో మోదీ ప్రమేయంపై ఆరోపణలు గుప్పిస్తూ, ప్రధానంగా తాము రెండు అంశాలపై దేశవ్యాప్త ఆందోళనలకు నిర్ణయించామని చెప్పారు. ప్రధాన మంత్రి పూర్తి ప్రమేయం ఉన్న అదానీ మెగా స్కామ్‌పై జేపీసీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఫైనాన్షియల్ మార్కెట్ రెగ్యులేషన్ విషయంలో పూర్తిగా మోదీ రాజీపడ్డారని ఆరోపించారు. సెబీ బాస్ రాజీనామా చేయాలనేది కూడా తమ మరో డిమాండ్ అని చెప్పారు.

## డైట్ చార్జీలపై అధికార కమిటీ వేస్తాం: ఉప ముఖ్యమంత్రి భట్టి

మెట్ పల్లి : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మెట్ పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలను సందర్శించారు. తరువాత ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. విద్యా వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి ఈ వార్షిక సంవత్సరం బడ్జెట్లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించాం. రాష్ట్రవ్యాప్తంగా పక్కా భవనాలు లేని గురుకులాలకు భవన నిర్మాణం కోసం కావలసిన నిధులు స్థల సేకరణ కు కావలసిన నిధులకు సంబంధించి ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ల కాన్ఫరెన్స్లో స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని అన్నారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పాలకులు గురుకుల భవనాల నిర్మాణాలకు నిధులను కేటాయించి విషయంలో నిర్లక్ష్యం వహించారు. ఈ వార్షిక సంవత్సరం గురుకుల పాఠశాలల భవన నిర్మాణాలకు బడ్జెట్లో రూ. 5 వేల కోట్లు కేటాయించాం. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరల కరంగా డైట్ చార్జీలు పెంచడానికి అధికారులతో కమిటీ వేస్తం కమిటీ నివేదిక ఇచ్చిన తర్వాత డైట్ చార్జీలను పెంచుతామని అన్నారు. పెద్దాపూర్ లో విద్యార్థుల మృతి చెందడం దురదృష్టకరం చాలా బాధాకరం రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రగ్భ్రాంతికి కలిగించింది. మృతి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వం అండగా ఉంటుంది. బాధిత కుటుంబాలకు ఎక్స్గ్రేషియా తో పాటు గురుకుల సొసైటీలో వారి విద్యా హోరతుకు అనుగుణంగా ఔట్సోర్సింగ్ విధానంలో ఉద్యోగం ఇస్తాం. బాధిత కుటుంబాలకు ఇల్లు లేకుంటే ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించాను.

## తెలంగాణ డెయిరీని బొంద పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర




హైదరాబాద్ : తెలంగాణ డెయిరీని బొంద పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత శ్రీనివాస్ గౌడ్ ధ్వజమెత్తారు. రైతులు పాడి పరిశ్రమ నుంచి వైదొలిగి, వలస కూలీలుగా వెళ్లే పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టిస్తోంది అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి 15 రోజులకు ఒకసారి పాడి రైతులకు డబ్బులు చెల్లించేవాళ్లం. కాంగ్రెస్ హయాంలో నాలుగు నెలలకు ఒకసారి ఇస్తున్నారు. మరో నాలుగు నెలలు గడిచినా డబ్బులు ఇవ్వట్లేదు. డబ్బులు ఇవ్వకపోతే పాడి రైతు ఎలా బతుకుతాడు..? దాణా ఎక్కడ్నుంచి తెస్తాడు..? పాల ఉత్పత్తి ఎలా సాధ్యమవుతుంది.? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని శ్రీనివాస్ గౌడ్ నిలదీశారు. రాష్టంలో పాలకు బాగా డిమాండ్ ఉంది. ఒక్క హైదరాబాద్‌లోనే 30 లక్షల లీటర్లు అవసరం. 5 లక్షల లీటర్లు కూడా సేకరించలేకపోతున్నారు. ఈ 5 లక్షల లీటర్లలో 50 శాతం కేవలం మహబూబ్‌నగర్ జిల్లా నుంచే వస్తున్నాయి. మిగతా 25 లక్షల లీటర్ల పాలు ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ డైయిరీని మూసేయాలని కుట్ర జరుగుతోంది. ఏపీ డెయిరీని ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తుంది. గుంటూరు, విజయవాడ నుంచి పాలు వస్తున్నాయి. అవి కల్తీవో.. మంచివో తెలియని పరిస్థితి ఉంది. యూరియాతో పాలు తయారు చేస్తున్నట్లు గతంలో వార్తలు వచ్చాయని శ్రీనివాస్ గౌడ్ గుర్తు చేశారు.

తెలంగాణ నుండి ఫోకస్
తెలుగు దినపత్రిక
బుధవారం, ఆగష్టు 14, 2024

# విశ్వ క్రీడల్లో వివాదాలు

పారిస్ ఒలింపిక్స్‌ను కొన్ని వివాదాలు చుట్టుముట్టాయి. లింగ అర్హత, డ్రగ్స్, యాంటీ సెక్స్ బెడ్‌లు, బాక్సింగ్ పాయింట్లు ఇలా ఎన్నో వివాదాలు విశ్వ క్రీడల్లో జరిగాయి. డ్రగ్స్ కొనేందుకు యత్నించిన ఆస్ట్రేలియ హాకీ జట్టు ఆటగాడు టామ్ క్రెయిగ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. క్రెయిగ్‌ను విచారణ కోసం యాంటీ డ్రగ్ విభాగానికి అప్పగించినట్లు పారిస్ ప్రాసిక్యూటర్ కార్యాలయం వెల్లడించింది. ఈ ఘటనపై క్రెయిగ్ క్షమాపణలు చెప్పాడు. తాను ఘోరమైన తప్పు చేశానని... తన చర్యకు పూర్తి బాధ్యత వహిస్తానని తెలిపాడు. లైంగిక వేధింపుల ఆరోపణలపై ఈజిప్టుకు చెందిన 26 ఏళ్ల ఒలింపిక్ రెజ్లర్ మొహమ్మద్ ఇబ్రహీంను అరెస్టు చేసినట్లు ఫ్రెంచ్ ప్రాసిక్యూటర్లు తెలిపారు. మొహమ్మ్మద్ టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్యం గెలుచుకున్నాడు. పారిస్ కేఫ్ వెలుపల వెనుక నుంచి ఒక మహిళను పట్టుకున్నందుకు ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు పారిస్ ప్రాసిక్యూటర్లు తెలిపారు. స్వదేశానికి వెళ్లే కొద్ది గంటల ముందు మొహమ్మ్మద్ ఈ పని చేశాడుఒలింపిక్ విలేజ్ నుంచి అందంగా ఉందన్న కారణంతో పరాగ్వే స్విమ్మర్ లువానా అలోన్సోను పంపించేయడం కూడా వివాదం రేపింది. ఆమె అందం కారణంగానే బయటకు పంపిచారనే ప్రచారం జరిగింది. ఆమె అందంతో జట్టులోని ఇతర ఆటగాళ్లను తప్పుదోవ పట్టిస్తోందన్న కారణంతో అలోన్సోను స్వదేశానికి పంపించేశారు. ఆమె పరాగ్వే జట్టులో అనుచితమైన వాతావరణాన్ని సృష్టించిందని పరాగ్వే ఒలింపిక్ కమిటీ వెల్లడించింది. పారిస్ ఒలింపిక్స్‌లో ఓ అథ్లెట్‌కు ఊహించని విధంగా ఓటమి ఎదురైంది. పురుషుల పోల్ వాల్ట్ ఈవెంట్లో పురుషాంగం తగిలి... ఫ్రెంచ్ అథ్లెట్ ఆంథోనీ అమ్మిరాటికి పతకం చేజారింది. జంప్ చేస్తున్నప్పుడు జననాంగం పోల్‌కు తగిలడంతో అతను నాలుగో స్తానంలో నిలిచాడు. అయితే ఇదే ఇప్పుడు అంథోనీకి పోర్న్ సినిమాల్లో బోలెడు ఆఫర్లను తెచ్చిపెట్టింది. పోర్న్ సినిమాల్లో నటిస్తే 2, 50,000 డాలర్లు ఇస్తామని కూడా అంథోనీకి ఆఫర్ లెటర్ వచ్చింది. అయితే అతడు దానికి పెద్దగా ఇంట్రెస్ట్ చూపలేదు. ఈ ఒలింపిక్స్‌లో లింగ అర్హత వివాదం తీవ్ర కలకలం రేపింది. సాక్షాత్తూ ఇటలీ ప్రధాని మెలోని కూడా దీనిపై స్పందించాల్సి వచ్చింది. మహిళల కుస్తీల్లోకి ఎక్స్, వై క్రోమోజోమ్‌లు ఉన్న అథ్లెట్లను ఎలా అనుమదిస్తారని చాలామంది ప్రశ్నించారు. టోక్యో ఒలింపిక్స్‌లో భారత్ మొత్తం 7 పతకాలు సాధించే అవకాశం ఉన్నా.. కేవలం 6 పతకాలు మాత్రమే గెలుచుకోగలిగింది. అయితే ఈ ఒలింపిక్స్‌లో భారత్ మరో 7 పతకాలు సాధించి ఉండేది. కానీ, ఈ పతకాలు తృటిలో మిస్ అయ్యాయి. గల్లంతైన ఆ 7 పతకాల వివరాలు ఎలా ఉన్నాయో ఓసారి చూద్దాం. ఈ ఒలింపిక్స్‌లో మను భాకర్ అద్భుత ప్రదర్శన చేసి 2 కాంస్య పతకాలు సాధించింది. అయితే, మను భాకర్ పతకం సాధించే అవకాశం ఉంది. ఆమె 25 మీటర్ల ఎయిర్ రైఫిల్ షూటింగ్ పోటీలో పతకం సాధించలేదు. కానీ, తృటిలో పతకం సాధించే అవకాశాన్ని కోల్పోయింది. బ్యాడ్మింటన్ క్రీడల్లో భారత స్టార్ షట్లర్ లక్ష్యసేన్ సెమీఫైనల్‌కు చేరాడు. సెమీ ఫైనల్ మ్యాచ్‌లో ఓడిపోవాల్సి వచ్చింది. ఆ తర్వాత కాంస్య పతక మ్యాచ్‌లో ప్రారంభంలోనే ఆధిక్యం సాధించాడు. ఆపై తన లయను కోల్పోయాడు. 13-21, 21-16, 21-11 తేడాతో మలేషియాకు చెందిన లీ జి జియా చేతిలో ఓడిపోయాడుమహేశ్వరి చౌహాన్, అనంత్‌లకు షూటింగ్ పోటీల్లో భారత్ తరపున పతకం సాధించే అవకాశం లభించింది. కాంస్య పతక పోరులో రెండు జోడీలు చైనాకు చెందిన జియాంగ్ యుటింగ్, లియు జియాలిన్‌లతో తలపడ్డాయి. కానీ కేవలం 1 పాయింట్ తేడాతో భారత్ పతకాల ఆశలు అడియాశలయ్యాయి. చివరికి ఈ జంట నాలుగో స్థానంలో నిలిచింది. మహేశ్వరి చౌహాన్, అనంత్‌లకు షూటింగ్ పోటీల్లో భారత్ తరపున పతకం సాధించే అవకాశం లభించింది. కాంస్య పతక పోరులో రెండు జోడీలు చైనాకు చెందిన జియాంగ్ యుటింగ్, లియు జియాలిన్‌లతో తలపడ్డాయి. కానీ కేవలం 1 పాయింట్ తేడాతో భారత్ పతకాల ఆశలు అడియాశలయ్యాయి. చివరికి ఈ జంట నాలుగో స్థానంలో నిలిచిందిమిక్స్‌డ్ ఆర్చరీ టీమ్‌లో ధీరజ్ బొమ్మదేవర, అంకిత భకత్ భారత్‌కు ప్రాతినిధ్యం వహించారు. కాంస్య పతక పోరులోనూ ఈ జోడీ ఆడింది. ఈ మీట్‌లో భారత్‌కు మరో పతకం వస్తుందని అంతా భావించారు. కానీ, అమెరికాకు చెందిన కేసీ కౌఫోల్డ్, బ్రాడీ ఎలిసన్ 2-6తో ధీరజ్ బొమ్మదేవర, అంకితా భకత్ జోడీని ఓడించి పతకం సాధించాలనే భారత్ కలను నీరుగార్చారు. ఇక్కడ కూడా ఈ భారత జోడీ నాలుగో స్థానం దక్కించుకుంది. భారత షూటర్ అర్జున్ బాబుటాకు కూడా పతకం సాధించే అవకాశం వచ్చింది. అతను 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ షూటింగ్‌లో కాంస్య పతక మ్యాచ్ ఆడాడు. అయితే, క్రొయేషియా ఆటగాడు మారిసిక్ మిరాన్ చేతిలో అర్జున్ ఓడిపోయాడు. దీంతో భారత్ మరో పతకం సాధించాలన్న కల చెదిరిపోయింది. భారత స్టార్ మహిళా అథ్లెట్ మీరాబాయి చాను నుంచి దేశంలోని కోట్లాది మంది క్రీడాభిమానులు పతకం ఆశించారు. టోక్యో ఒలింపిక్స్‌లో మీరాబాయి చాను రజత పతకం సాధించింది. ఆమె నుంచి ఈసారి బంగారు పతకం ఆశించారు. అయితే, కేవలం 1 కేజీతో నాలుగో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చిందిమహిళల రెజ్లింగ్ 50 కేజీల విభాగంలో వినేశ్ ఫోగట్ ఫైనల్ చేరింది. అయితే, ఫైనల్స్‌కు ముందు బరువు పెరగడంతో ఆమె అనర్హురాలైంది. ఈ ఘటన జరిగి ఉండకపోతే భారత్‌కు బంగారు పతకం లేదా రజత పతకం వచ్చి ఉండేదిఇమానే ఖలీఫ్ ఉదంతం అయితే కొన్నిరోజులపాటు క్రీడా ప్రపంచాన్ని ఊపేసింది. ఒలింపిక్ ఆరంభ వేడుకల్లో లాస్ట్ సప్పర్ పేరడిపైనా వివాదం చెలరేగింది. ట్రంప్ కూడా దీనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఒలింపిక్ నిర్వహణ కమిటీ క్షమాపణలు కూడా చెప్పింది

# అవస్థల్లో హాస్టళ్లు

## అద్దె భవనాల్లోనే నిర్వహణ

## మెష్ డోర్లు లేక దోమల విజృంభణ

## ఇరుకు గదుల్లోనే డార్మెంటరీలు



సిద్దిపేట టౌన్, ఆగస్టు 11: ప్రభుత్వాలు మారుతున్నా.. విద్యార్థులు చదువుకునే రెసిడెన్షియల్ పాఠశాలల్లో మార్పు రావడం లేదు. నిరుపేద విద్యార్థులు చదువుకునేందుకు వీలుగా ఏర్పాటు చేసిన రెసిడెన్షియల్ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కరువవ్వడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇరుకు గదులు, డోర్లు లేని బాత్‌రూంలు, అపరిశుభ్ర పరిసరాలు, నాణ్యత లేని ఆహారం ఇలా...అనేక సమస్యలతో విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించలేకపోతున్నారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, ట్రైబల్, మైనారిటీ విద్యార్థుల కోసం 35 రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేశారు. వీటిల్లో దాదాపు 8 వేలకు పైగా విద్యార్థులున్నారు. కొన్నింటికి మాత్రమే సొంత భవనాలుండగా, చాలా మేరకు అద్దె భవనాల్లోనే హాస్టళ్లు కొనసాగుతున్నాయి. తలుపులులేని బాత్‌రూంలు, డార్మెంటరీ గదులు ఇరుగా ఉండడంతో విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. సంక్షేమ హస్లళు కాస్త అవస్థల హస్టళ్లుగా మారిపోతున్నా పట్టించుకునేవారే కరువయ్యారు. దాదాపుగా అద్దె భవనాల్లోనే రెసిడెన్షియల్ పాఠశాలలు కొనసాగుతుండడంతో పలు సమస్యలు తిష్టవేశాయి. దుబ్బాకలో క్రీడా స్టేడియంలోనే జ్యోతిరావుపూలే గురుకులాన్ని నిర్వహిస్తున్నారు. క్రీడా ప్రాంగణంలోని ఓ షట్టర్‌ను స్టోర్ రూంగా వాడుతున్నారు. ఆ గదిలోని బండలు పగలడంతో బియ్యం, సామగ్రి చెడిపోతున్నాయి. విద్యార్థులకు కనీసం డైనింగ్ హాల్ కూడా ఏర్పాటుచేయలేదు. కొండపాక మండలం దుద్దెడలో అద్దె భవనంలో బాలుర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల కొనసాగుతున్నది. పడుకునే గదిలోనే పాఠశాల తరగతులు నిర్వహిస్తున్నారు. ఇక్కడ డైనింగ్ హాల్ ఇరుకుగా ఉండటం వల్ల కొద్దిమంది ఒకసారి, మరికొద్ది మంది మరొకసారి భోజనం చేస్తున్నారు. చేర్యాలలోని గురుకుల పాఠశాల, కళాశాలలో మరుగుదొడ్లు, మూత్రశాలలకు ఇనుపడోర్లు పాడైపోవడంతో మరమ్మతులు చేపట్టడంతో జాప్యం జరుగుతున్నది. విద్యార్థులే ఆయాలుగా మారి డార్మెంటరీ గదులను శుభ్రం చేసుకుంటున్నారు. డైనింగ్ హాల్ లేకపోవడంతో చెట్లనీడ కింద విద్యార్థులు భోజనాలు చేస్తున్నారు. జిల్లాలోని పలు రెసిడెన్షియల్ పాఠశాలలు అద్దె భవనంలో ఉండటంతో వాటికి ప్రహరీ, గేటు లేక రాత్రుళ్లు అడవి జంతువులు సంచరిస్తున్నాయి. దీంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. కొన్ని పాఠశాలలో ప్రధానంగా కిటికీలు ధ్వంసం కావడం, కిటికీలున్న చోట దోమతెరలు లేకపోవడంతో దోమలు విజృంభిస్తున్నాయి. మరుగుదొడ్లకు తలుపులు(డోర్లు) లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. సిద్దిపేటలో బాలుర మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాలలో ప్రతిరోజూ మెనూ ప్రకారం ఆహారం అందించడంలేదని విద్యార్థులు తెలిపారు.


# గ్రేటర్‌లో కొనసాగుతున్న ఆపరేషన్ 'హైడ్రా'



హైదరాబాద్, ఆగస్టు 13: గ్రేటర్‌లో ఆపరేషన్ హైడ్రా కొనసాగుతోంది. మంగళవారం నాడు జీహెచ్ఎంసీలో చెరువులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉప్పల్ నల్లచెరువులో కబ్జాలకు పాల్పడితే సహించేది లేదని హైడ్రా కమిషనర్ హెచ్చరించారు. చెరువు పర్యవేక్షణకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించనున్నట్లు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సోమవారం కమిషనర్ రంగనాథ్‌ను కలసి ఉప్పల్ నల్ల చెరువులో జరుగుతున్న కబ్జాల గురించి వివరించిన విషయం తెలిసిందే. దీంతో రంగనాథ్ మంగళవారం ఉప్పల్లోని ఎమ్మెల్సీ తీన్ మార్ మల్లన్న, పరమేశ్వర్ రెడ్డి వజ్రేష్ యాదవ్, ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డితో కలిసి నల్లచెరువును పరిశీలించారు. నల్ల చెరువులో కబ్జాలను, ఆక్రమణలు పూర్తిగా తొలగించడంతో పాటు చెరువు పరిరక్షణ కోసం హైడ్రా పనిచేస్తుందని తెలిపారు. చెరువులను, నాలాలను, ఇతర ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి కబ్జాలకు పాల్పడితే చర్యలు కఠినంగా ఉంటాయని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. మరోవైపు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నందగిరి హిల్స్ హుడా లేఔట్ ఘటన నేపథ్యంలో మంగళవారం నాడు ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... రంగనాథ్‌కు కొత్తగా వచ్చిన పదవి ఇష్టం లేనట్టుందన్నారు. అందుకే తనపై కేసు పెట్టారని దానం తీవ్ర స్వరంతో వ్యాఖ్యానించారు. అధికారులు వస్తుంటారు పోతుంటారు.. కానీ తాను మాత్రం లోకల్ అని పేర్కొన్నారు. నందగిరి హిల్స్ హుడా లేఔట్ విషయంలో అధికారులు అతిగా ప్రవర్తిస్తున్నారని ఫైర్ అయ్యారు. ఈ వ్యవహారంలో అధికారులకు ప్రివిలేజ్ నోటీసులు ఇస్తానని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని వార్నింగ్ ఇచ్చారు. అంతేకాదు.. సీఎం రేవంత్ రెడ్డికి కూడా ఫిర్యాదు చేస్తామన్నారు. హైడ్రా అధికారులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వర్గీకరణ తీర్పు: భయాలు, నిజాలు!

షెడ్యూల్డు కులాల రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పుతో తలెత్తిన కొన్ని భయాలు, సంకోచాలను తొలగించడానికి బదులుగా అప్రధాన అంశాలపై చర్చలు జరుగుతున్నాయి. సామాజిక న్యాయ సిద్ధాంతాన్ని సమర్థించే పలువురు సైతం సుప్రీంకోర్టు తీర్పు ప్రస్తుతం అమలులో ఉన్న రిజర్వేషన్ల విధానాన్ని నీరుగార్చేట్టు ఉందని భావిస్తున్నారు. ఇది పూర్తిగా తప్పు. భారత ప్రధాన న్యాయమూర్తి డి.వై. చంద్రచూడ్ స్వయంగా రాసిన మెజారిటీ తీర్పు, జస్టిస్ గవాయ్ రాసిన తీర్పును స్థూలంగా పరిశీలించినా అవి సామాజిక న్యాయంపై ప్రగతిశీల న్యాయశాస్త్ర ఆలోచనల స్ఫూర్తితో ఉండి, కుల అంతరాలను అంతమొందించాలనే లక్ష్య నిర్దేశిత 'అఫర్‌మేటివ్ యాక్షన్'ను సమర్థిస్తున్నాయి. నిచ్చెన మెట్ల కుల వ్యవస్థలో అట్టడుగున ఉన్న సామాజిక సమూహాల ఆందోళనలకు ప్రాధాన్యమిస్తూ సామాజిక న్యాయ అన్వేషణను సుప్రీంకోర్టు తీర్పు మరింత ప్రగాఢంచేసింది. సిజెఐ చంద్రచూడ్ 'సమగ్ర న్యాయం' సూత్రాన్ని విపులీకరిస్తూ ఎన్ఎమ్ థామస్ తీర్పు వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లారు. భవిష్యత్తులో 'ప్రతిభ' (మెరిట్) పేరిట 'అఫర్‌మేటివ్ యాక్షన్'ను కూల్చివేసేందుకు జరిగే ఎటువంటి ప్రయత్నాన్ని అయినా అడ్డకునే ఒక రక్షణ కుడ్యంగా సుప్రీంకోర్టు తీర్పు ఉపయోగపడుతుంది. సుప్రీంకోర్టు తీర్పుపై వెల్లువెత్తిన పలు అనుచిత విమర్శల్లో కొన్నిటిని నిశితంగా చూద్దాం. మొదటిది న్యాయ-రాజ్యాంగపరమైన అభ్యంతరం. సుప్రీంకోర్టు తీర్పు పార్లమెంటు అధికార పరిధిని ఆక్రమించిందని పలువురు విమర్శించారు. ఇ.వి. చిన్నయ్య కేసు తీర్పులోని న్యాయ పరాయణత్వాన్ని ఈ విమర్శ పునరుద్ఘాటించింది. సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్లను ఉపవర్గీకరించడం లేదా అందుకు ఆదేశించడం గాని చేయలేదు. ఉప వర్గీకరణను ఎలా చేయాలి అన్న విషయంపై నిర్ణయాన్ని చట్ట సభలకు వదిలివేసింది. చట్ట సభల నిర్ణయాలను అమలుపరిచే బాధ్యతను ప్రభుత్వాలపై పెట్టింది. రిజర్వేషన్ల వర్గీకరణను రాజ్యాంగ అధికరణ 341 అనుమతిస్తుంది అన్న న్యాయపరమైన స్పష్టీకరణ మాత్రమే చేసింది. ప్రామాణికమైన ఆధారాలు లేకుండా సుప్రీంకోర్టు ఉపకోటా ఆదేశాన్ని జారీ చేయడం సరికాదనేది రెండో విమర్శ. జనాభాగణన ప్రక్రియ ప్రతి రాష్ట్రంలోను షెడ్యూల్డు కులాల, తెగల వ్యక్తులను లెక్కించడమే కాకుండా వారి వృత్తి వివరాలు, కుటుంబ అస్తుల వివరాలు, విద్యార్హతలను కూడా నమోదు చేస్తుంది. ప్రతి ఎస్సీకులంలోను ప్రతి 10,000 మందిలో గ్రాడ్యుయేట్లు, అంతకు మించిన విద్యార్హతలు ఉన్నవారు ఎంతమంది ఉన్నారో 2011 జనగణన సమాచారం అందుబాటులో ఉన్నది. వాస్తవాలు స్పష్టంగానే ఉన్నాయి. విద్యార్హతల పరంగా చూస్తే దళిత కులాలు ఒకే సమూహం (హొమోజీనస్)గా లేరు. ప్రస్తుత తీర్పుకు దారితీసిన వ్యాజ్యానికి కారణమైన పంజాబ్‌లో మఝాబి సిక్కులలో గ్రాడ్యుయేట్ల సంఖ్య హిందూ వాల్మీకి కులస్తుల కంటే తక్కువ. వాల్మీకి కులస్తులలో గ్రాడ్యుయేట్ల సంఖ్య రవిదాసీలో కంటే తక్కువ. బిహార్‌లోని భూయియా, ముసాహర్ కులాలలో పట్టభద్రులు సింగిల్ డిజిట్‌లో ఉన్నారు. తమిళనాడు మాదరి కులస్తులలో ఆ సంఖ్య 137, చక్కిలం కులస్తులలో 137, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జంగం సామాజికులలో 106, యూపీలోని వాల్మీకి కులస్తులలో 115, పాసీలలో 145 మాత్రమే. కర్ణాటకలో 209 మంది మాదిగ, మహారాష్ట్రలో 217 మంది మాంగ్ గ్రాడ్యుయేట్లు మాత్రమే ఉన్నారు. ఈ అంకెలను సదరు రాష్ట్రాలలోని ఇతర ఎస్సీ కులాలలోని ఉన్నత విద్యావంతుల సంఖ్యతో పోల్చితే ఈ అట్టడుగు స్థాయికులాల వారు తమకంటే పైస్థాయిలో ఉన్న తోటి కులస్తులతో ఎందుకు పోటీ పడలేరో మీకు అర్థమవుతుంది. ఆ అన్యాయాలను రూపుమాపవలసిన అవసరమున్నది. ఉపవర్గీకరణ దళితులలో విభేదాలు, చీలికలకు దారితీస్తుందనేది మరో విమర్శ. నిజం చెప్పాలంటే విభిన్న ఎస్సీ కులాల సాంఘిక జీవితం, రాజకీయ ప్రాధాన్యాలలో ఇప్పటికే ఏకత్వమనేది లేనేలేదు. వారిలో సంఘీభావం ఎప్పుడో సమసిపోయింది.. వారి ప్రస్థానాలు విడివిడిగా సాగుతున్నాయి. వృత్తి సంబంధిత కార్యకలాపాల స్థాయిలో సర్దుబాట్లు, కలివిడి సంబంధాలను సృష్టించడమే వారిలో అంతర్గత ఐక్యత, సుహృద్భావం పునరుద్ధరణకు మార్గం. ఇదెలా రూపుదాల్చుతుంది? దళితులలో సాపేక్షంగా తక్కువ ప్రతికూలతల నెదుర్కొంటున్న కులాలు ఎక్కువ ప్రతికూలతలతో కునారిల్లుతున్న కులాల అభ్యున్నతికి ఉద్దేశించిన న్యాయ విహిత చర్యలను అంగీకరించడం ద్వారా సాధ్యమవుతుంది. దురదృష్టవశాత్తు ఉప కోటాపై పరోక్ష విమర్శలు ఆ సామరస్య సాధనను మృగ్యం చేసేవిగా ఉన్నాయి. అంతేకాదు, ఆ డొంకతిరుగుడు నిందలు మండల్ ఉద్యమ సందర్భంలో అగ్రకులాల వారి రిజర్వేషన్ వ్యతిరేక వాదనలను ప్రతిధ్వనిస్తున్నాయి. ఈ అపార్థాలు, తప్పుడు అభిప్రాయాలను పక్కనపెడితేనే ఉపకోటా విషయమై తలెత్తిన కొన్ని భయాలు, ప్రతిబంధకాలను సవ్యంగా ఎదుర్కోగలుగుతాం. ఎస్సీ రిజర్వేషన్ల ఉపవర్గీకరణకు సుప్రీంకోర్టు ఇచ్చిన అనుమతిని అధికారపక్షం రాజకీయ లబ్ధికి ఉపయోగించుకునే అవకాశం ఉంది. ఓబీసీ రిజర్వేషన్ల వర్గీకరణను బీజేపీ ఇప్పటికే కొన్ని రాష్ట్రాలలో ఇలా దుర్వినియోగ పరిచింది. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విషయంలో అటువంటి సంభవనీయతను నివారించేందుకు సుప్రీంకోర్టు కొన్ని రక్షణలను కల్పించింది. వాస్తవమైన, లెక్కించదగిన సమాచారం ఆధారంగా మాత్రమే ఉప వర్గీకరణ జరగాలన్న కోర్టు నిర్దేశమే ఒక ప్రధాన రక్షణ. ఆ వాస్తవిక నిదర్శనాలు ఎలా ఉండాలో కూడా నిర్దుష్టంగా నిర్ణయించవలసిన అవసరమున్నది. జనగణన, ఆర్థికగణన సమాచారం ఇప్పటికే అందుబాటులో ఉన్నది. దేశవ్యాప్తంగా సంఘటిత రంగంలోని ఉద్యోగాలు, ఉన్నత విద్యా రంగ సంస్థలలో వివిధ సామాజిక వర్గాల వారు ముఖ్యంగా ఎస్సీల గణన కూడా చేపట్టవలసివున్నది. ఈ ఉపవర్గీకరణను ఉన్నతోద్యోగాలకు అర్హులయిన అభ్యర్థుల సంఖ్యను తగ్గించేందుకు ఒక కారణంగా ఉపయోగించుకునే అవకాశం ఎంతైనా ఉన్నది. సరైన అభ్యర్థి లభించలేదన్న మిషతో తొలుత సదరు ఉద్యోగాల భర్తీని నిలిపివేసి, ఆ తరువాత వాటిని 'అన్ రిజర్వ్‌డ్'కు బదలాయించేందుకు ఆస్కారమున్నది. ఈ బదలాయింపును నివారించాలంటే, ఎస్సీ/ఎస్టీ ఉపశ్రేణుల కోటాలో భర్తీ చేయని ఉద్యోగాలను 'అన్ రిజర్వ్‌డ్' శ్రేణికి కాకుండా ఎస్సీ లేదా ఎస్టీలలోని మరో ఉపశ్రేణికి బదలాయించాలన్న నిబంధనను విధించాలి. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లకు హఠాత్తుగా 'క్రీమీలేయర్' (సంపన్న శ్రేణి) నిబంధన వర్తింపచేయడం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయి. దళితులలో సంపన్న శ్రేణిగా పరిగణింపదగిన వ్యక్తులు, కుటుంబాలు చాలా చాలా అరుదు. ఎస్సీ సమూహాలలో ఇప్పటికే 'క్రీమీలేయర్' ఏర్పడినట్టు నిర్ధారించేందుకు సామాజిక నిదర్శనాలు ఏవీ లేవు. ఒక తరం అనుభవించిన ప్రత్యేక హక్కులు, సదుపాయాలు, రక్షణలు, మరీ ముఖ్యంగా సామాజిక హోదా అనేవి తరువాయి తరానికి సంక్రమించాయా లేదా అన్న ప్రాతిపదికన క్రీమీలేయర్‌ను ధ్రువీకరించవలసివున్నది. 'సంపన్నశ్రేణి'ని దూరంపెట్టడం వల్ల అర్హులైన అభ్యర్థుల సంఖ్య బాగా తగ్గిపోయి,




సంబంధిత ఉద్యోగ ఖాళీలను అన్‌రిజర్వ్‌డ్‌కి బదలాయించేందుకు దారి సుగమమవుతుంది. ఏడుగురు సభ్యుల ధర్మాసనం తీర్పులో ఆచరణాత్మకమైన అంశంగా, ఆదేశంగా 'క్రీమీలేయర్' అమలు లేదు. అయితే 'క్రీమీలేయర్' ప్రమాణాన్ని ఉపేక్షించిన సబ్ కోటా విధానాన్ని సవాల్ చేసేందుకు నలుగురు న్యాయమూర్తుల వ్యాఖ్యలను ఉపయోగించుకునే అవకాశం భవిష్యత్తులో ఎంతైనా ఉన్నది. అందువల్ల, సదరు నిబంధనపై అయోమయాన్ని తొలగించేందుకు పార్లమెంటు జోక్యం చేసుకోవల్సి రావడం అనివార్యం. షెడ్యూలు కులాల రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు తీర్పు షెడ్యూల్డు తరగతుల రిజర్వేషన్‌లపై చూపే ప్రభావాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవల్సి ఉంది. ఆ ప్రభావం ఒక విధంగా అనివార్యం. అధికరణలు 341, 342లపై భిన్న భాష్యాలు సరికాదు. అయితే ఎస్టీల విషయంలో అంతర్గత వ్యత్యాసాలు, రిజర్వేషన్ల తర్కం ఎస్సీల వ్యవహారాలలో కంటే గణనీయంగా భిన్నమైనవి. ఎస్సీ రిజర్వేషన్ల విషయంలో వెలువరించిన తీర్పును ఎస్టీ రిజర్వేషన్లకు వర్తింపచేయకుండా ఉండడమే ఉత్తమం. ఎస్టీ రిజర్వేషన్ల విషయంలో నిర్దిష్ట అంశాలపై దేశ సర్వోన్నత న్యాయస్థానం విచారణ జరిపే అవసరం, అవకాశం వచ్చేంతవరకు ఈ తీర్పును ఎస్టీ రిజర్వేషన్లకు వర్తింపచేయకుండా నిలిపివేయడమే వివేకవంతమవుతుంది. ఉపకోటా భావనను వ్యతిరేకించడం కాకుండా సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యుల ధర్మాసనం తీర్పులోని దీర్ఘకాలిక అంశాలకు సామాజిక న్యాయరాజకీయాలు, విధానాలు ప్రాధాన్యమివ్వాలి: దళితుల, గిరిజనుల ప్రస్తుత జనాభాకు అనుగుణంగా ఎస్సీ/ ఎస్టీ రిజర్వేషన్లను అధికం చేయాలిబీ రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తివేయాలిబీ సామాజిక న్యాయ సాధన మార్గాలను ప్రభుత్వ రంగం ఆవల కూడా వృద్ధిచేసి విస్తృతపరచాలి.

# నిద్ర మత్తులో బెజవాడ పోలీసులు

## -శివారు ప్రాంతాల్లో యథేచ్ఛగా వలసలు, అక్రమ నిర్మాణాలు




**విజయవాడ :** బెజవాడలో పోలీసుల నిఘా నిద్రపోతోంది. స్పెషల్ బ్రాంచ్, ఇంటెలిజెన్స్ వైఫల్యాలు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయి. శివారు ప్రాంతాల్లో యథేచ్ఛగా వలసలు, అక్రమ నిర్మాణాలు సాగుతున్నా మొద్దు నిద్ర నటిస్తున్నారు. గత కొన్నేళ్లుగా సాగుతున్న దందా క్రమంగా అంతర్గత భద్రతకు ముప్పుగా పరిణమిస్తోంది. ఉపాధి కోసం పొరుగుజిల్లాలు, రాష్ట్రాల నుంచి పట్టణ ప్రాంతాలకు వలసలు జరగడం సాధారణమే అయినా విజయవాడలో మాత్రం అసహజమైన స్థాయిలో వలసలు కొన్నేళ్లుగా పెరిగాయి. వీటిని నియంత్రించడం, వలసదారులపై నిఘా పెట్టడంలో పోలీసుల వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. అక్రమ వలసదారులకు షెల్టర్‌జోన్లుగా విజయవాడ పాతబస్తీ పరిసర ప్రాంతాలతో పాటు ఆటోనగర్, సనత్‌నగర్, కృష్ణలంక ప్రాంతాలు ఉన్నాయి. విజయవాడ పాతబస్తీలో?న వించిపేట, రాజరాజేశ్వరిపేట, పంజాసెంటర్, మహంతిపురం, ఆటోనగర్, కృష్ణలంక, రాణిగారి తోట ప్రాంతాల్లో పెద్ద ఎత్తున వలసదారులు మకాం వేశారు. యూపీ, బీహార్, బెంగాల్, ఝార్ఖండ్ రా?ష్ట్రాల నుంచి వేల సంఖ్యలో వలస దారులు విజయవాడలో స్థిరపడ్డారు. స్థానికేతరులపై నిఘా ఉండని ప్రాంతాలనే లక్ష్యంగా చేసుకుని వలసలు పెరిగాయి. విజయవాడ పశ్చిమ నియోజక వర్గంలో గత పదేళ్లలో మొత్తం ఓటర్లలో రెండు శాతం స్థానికేతరులు జత చేరారు. ఓ పద్ధతి ప్రకారం వలసల్ని స్థానిక నాయకులు ప్రోత్సహించారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తోపుడు బళ్లపై వ్యాపారాలు, కాన్పూర్ దుప్పట్లు, చెప్పులు, పానీపూరీ బళ్లు, పింగణి వస్తువులు, నిర్మాణ కూలీలు, బ్యాగుల తయారీదారులు, పిఓపి సీలింగ్ వర్కర్లుగా గత కొన్నేళ్లుగా ఇతర రాష్ట్రాల నుంచి నగరానికి భారీగా వలసలు పెరిగాయి. స్థానికుల కంటే ఎక్కువ అద్దె చెల్లించడానికి సిద్ధపడటంతో వారికి ఎలాంటి ధృవీకరణలు లేకుండా ఇళ్లు అద్దెకు ఇవ్వడం గత పదేళ్లలో బాగా పెరిగింది. ఉపాధి కోసం వచ్చిన వారిలో చాలామంది క్రమంగా ఇక్కడే ఇళ్లను కొనుగోలు చేసి స్థిరపడటం పెరిగిపోయింది. విజయవాడ పాతబస్తీ ప్రాంతంలో ఈ తరహా విక్రయాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇక ఇళ్లను కొనుగోలు చేయలేని స్థితిలో ఉన్న వారికి అక్రమ నిర్మాణాలకు స్థానిక నాయకులు సహకరిస్తున్నారు. ప్రభుత్వ స్థలాలు, రైల్వే స్థలాల్లో అక్రమ నిర్మాణాలను ద్వితీయ శ్రేణి నాయకత్వం సహకరిస్తోంది. గత ఐదేళ్లలో ఇలా వేలాదిమందితో అక్రమ నిర్మణాలను ఓ పార్టీ నాయకులు ప్రోత్సహించారు. స్థానిక రాజకీయ నాయకుల ప్రమేయంతోనే ఇలా వలసలు బాగా పెరిగాయి. యూపీ, బీహార్ వంటి రాష్ట్రాల్లో ఉన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో విజయవాడ వంటి నగరాలపై ఈ వలసలు పెరిగాయి. స్థానికంగా ఉన్న ప్రశాంత వాతావరణం వారికి అనువుగా చేసుకుంటున్నారు. పొరుగున ఉన్న బంగ్లాదేశ్‌లో నెలకొన్న అస్థిర వాతావరణం నేపథ్యంలో సురక్షిత ప్రాంతాల్లో స్థిరపడేందుకు అక్రమ వలసలు పెరిగే అవకాశాలు ఉన్నాయి. బ్యాగుల తయారీ, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ పనులు, పానీపూరీ బళ్లు, ఐస్ క్రీమ్‌ల తయారీ, చిన్నా చితక వ్యాపారాలతో నగరంలో తిష్ట వేస్తున్నారు. ఇలా వచ్చే వారిలో బెంగాల్ మీదుగా బంగ్లాదేశ్ నుంచి వచ్చే వారు కూడా పెద్ద సంఖ్యలోనే ఉంటున్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కొందరు నేతలు ఈ తరహా వలసల్ని ప్రోత్సహించారు. తమ వర్గం ఓట్లను పెంచుకోడానికి ఇలాంటి అక్రమాలకు అండగా నిలిచారు. గత ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికయ్యేందుకు కొందరు నేతలు ఇలాంటి అనైతిక పద్ధతులకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయిఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారిపై కనీస నిఘా లేకుండానే ఇళ్లను అద్దెకివ్వడంతోనే ఈ సమస్య మొదలవుతోంది. స్థానికంగా ఉండే గల్లీ స్థాయి నాయకులకు ఎంతో కొంత ముట్ట చెబితే బెజవాడలో అద్దె ఇళ్లు లభించడం పెద్ద సమస్య కాదని, ఇక్కడ చేరిన వారు అయా ప్రాంతాలకు సమాచారం ఇస్తున్నారు. ఇలా వచ్చే వారికి కనీస వివరాలు సేకరించకుండానే యజమానులు ఇళ్లను అద్దెకిస్తున్నారు. ఇలా వచ్చిన వారికి అనతి కాలంలోనే స్థానికంగా ఓటరు కార్డులు, వాటి ఆధారంగా గుర్తింపు కార్డులు, ఆధార్ కార్డుల్ని పొందుతున్నారు. గత ఐదేళ్లలో ఇలాంటి అక్రమాలకు వాలంటీర్లు పూర్తి సహకరించారనే ఆరోపణలు ఉన్నాయి. వలస వచ్చిన వారిని ఓటర్ల జాబితాల్లో చేర్పించడంలో వారు కీలక పాత్ర పోషించారు. అక్రమ వలసదారులపై కార్డన్ సెర్చ్‌లు, వారిని గుర్తించే యంత్రాంగం లేనేలేదు. స్థానికులు ఎవరు, స్థానికేతరులు ఎవరనే దానిపై ఎలాంటి గణాంకాలు ప్రభుత్వ యంత్రాంగం వద్ద లేవు. దేశంలోని ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చే వారితో పాటు బంగ్లాదేశ్ నుంచి సరిహద్దులు దాటి వచ్చే వారు కూడా వలసదారుల్లో ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# గ్యారంటీలపై నోరు మెదపరేం



**నెల్లూరు :** జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎన్నికలకు ముందు ఎంత దూకుడుగా ఉండేవారో ఇప్పుడు సాధుజీవిగా మారారు. అసలు మాట్లాడటమే మానేశారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై ఆయన ప్రశ్నించలేకపోతున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఎవరికైనా బయట ఉండి చూస్తే అంతా బాగానే కనిపిస్తుంది. అలాగే లోపలికి వచ్చి చూస్తే కాని అసలు విషయం తెలియదంటారు. అదే పవన్ కల్యాణ్ విషయంలో నిజమయిందంటున్నారు. అధికారంలో లేనపుడు పదే పదే ప్రశ్నించిన పవన్ కల్యాణ్.. అధికారంలోకి రాగానే ఇప్పుడు అసలు విషయం అర్థమయినట్లుంది. అసలు పాలన ఎంత కష్టమో ఆయనకు బోధపడినట్లుంది. విడిపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలంటే తమ కూటమి వల్లే సాధ్యమవుతుందని ఎన్నికలకు ముందు పదే పదే పవన్ కల్యాణ్ చెప్పారు. తమ కూటమి ఇచ్చిన హామీలకు తాను భరోసా ఇస్తున్నానని, తాను దగ్గరుండి వాటిని అమలు చేయిస్తానని పదే పదే బహిరంగ సభల్లో చెప్పుకొచ్చారు జనసేనాని. సూపర్ సిక్స్ గాని, ఎన్నికలకు ముందు విడుదల చేసిన టీడీపీ, జనసేన మ్యానిఫేస్టోలో అంశాల విషయంలో కానీ ఆయన తనది గ్యారంటీ అని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసిన తర్వాతనే తన పని తాను చూసుకుంటానని, తనను నమ్మాలంటూ ఆయన ప్రజలను పలు బహిరంగ సభల్లో కోరడం కూడా వినిపించింది. కనిపించింది. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత తత్వం బోధపడినట్లుంది. అధికారంలో ఉండి మనమేం చేయలేమన్న భావనకు పవన్ కల్యాణ్ వచ్చినట్లు కనపడుతుంది. ఆయన డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, తాగునీటి సరఫరా, పర్యావరణం, అడవులు, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల బాధ్యతలను పవన్ కల్యాణ్ చేపట్టారు. ఆయన ఆ శాఖలను అధ్యయనం చేస్తున్నారు. లోతుగా అన్ని విషయాలను పరిశీలిస్తున్నారు. అంత వరకూ ఓకే. ఆయన శాఖకు సంబంధించి కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుని ప్రజల నుంచి ప్రశంసలు కూడా పొందారు. ప్రధానంగా పంచాయతీలకు నిధులు కేటాయించి ఆయన సర్పంచ్ ల నుంచి మంచి మార్కులు కొట్టేశారు. ంశ్రీకానీ పవన్ కల్యాణ్ ను నమ్మి యువత, కాపు సామాజికవర్గంతో పాటు ఆయన అభిమానులందరూ కూటమికి ఓటు వేశారు. ముఖ్యంగా మహిళలు కూడా పవన్ కల్యాణ్ వైపు మొన్నటి ఎన్నికల్లో మొగ్గు చూపారు. అయితే వీళ్లందరికీ ఇచ్చిన హామీల అమలుకు మాత్రం పవన్ కల్యాణ్ ఏమాత్రం దృష్టిపెట్టడం లేదు. కనీసం ప్రశ్నించడం లేదు. అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రిని ప్రశ్నించలేక పోవచ్చు. కనీసం పవన్ కల్యాణ్ జోక్యం చేసుకుని ఇచ్చిన హామీల అమలు ఏ తేదీ నుంచి చేస్తారో అని చెప్పగలిగితే పవన్ కల్యాణ్ పై నమ్మకం ఉంటుంది. ఇంకా గౌరవం పెరుగుతుంది. కానీ పవన్ కల్యాణ్ అది వదిలేసి ఇప్పటికీ టీడీపీ నిర్ణయాలను ప్రశంసిస్తూ, ఓటమి పాలయిన వైసీపీని విమర్శిస్తుంటే ఆయన కూడా రాజకీయ నాయకుడు కాక.. నయా లీడర్ ఎలా అవుతాడని సోషల్ మీడియాలో పోస్టింగ్ లు కనపడుతున్నాయి. మరి దీనికి పవన్ ఒక్కరే సమాధానం చెప్పాల్సి ఉంటుంది.

# వైసీపికి కాపు నేతలు బై..బై



**కాకినాడ :** సీపీ పై కాపుల్లో వ్యతిరేకతను గమనించి నేతలు ముందుగానే తప్పుకుంటున్నారు. ఇప్పటికే పార్టీని వీడిన నేతలందరూ దాదాపుగా అందరూ కాపులే కావడంతో పార్టీలో ఈ రకమైన చర్చ జరుగుతుంది. తమ రాజకీయ భవిష్యత్ కోసం మాత్రమే కాకుండా సొంత సామాజికవర్గంలో పట్టును, పరువును నిలుపుకునేందుకు కాపు సామాజికవర్గం లీడర్లు జగన్ కు చేయి ఇస్తున్నారు. రానున్న కాలంలో కాపు సామాజికవర్గం వైసీపీ వైపు ఉండే అవకాశం లేదని భావించి అందుకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటున్నారు. ప్రధానంగా ఉభయ గోదావరి జిల్లాలతో పాటు కోస్తాంధ్రలో ఉన్న వైసీపీ కాపు సమాజికవర్గం నేతలు జగన్ పార్టీకి గుడ్ బై చెబుతున్నారు. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు కాపు సామాజికవర్గం నేత. అయితే ఆయన వైఎస్ రాజశేఖర్ రెడ్డికి వీరాభిమాని. అయితే ఆయన రాజకీయ ప్రయాణం బీజేపీతో ప్రారంభమయింది. అయినా పెండెం దొరబాబు 2004 ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేశారు. గెలుపొందారు. వై?ఎస్ పైఅభిమానంతో కాంగ్రెస్ లో చేరారు. వైఎస్ మరణం తర్వాత ఆయన వైసీపీలో చేరారు. దీంతో పెండెం దొరబాబుకు వైఎస్ జగన్ 2019 ఎన్నికల్లో పిఠాపురం టిక్కెట్ ను ఇచ్చారు. దీంతో వైసీపీ నుంచి ఆయన విజయం సాధించారు. 2024 ఎన్నికల్లో మాత్రం ఆయనకు టిక్కెట్ వైసీపీ నుంచి లభించలేదు. దీంతో ఆయన వైసీపీ అభ్యర్థి వంగా గీతకు అసంతృప్తితోనే సపోర్టు చేశారు. వైసీపీ ఓటమి తర్వాత ఆయన జనసేనలోకి చేరేందుకు సిద్ధమవుతున్నారు ఇక పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ఆళ్ల నాని కూడా కాపు నేతే. ఆయన వైఎస్ జగన్ కు నమ్మిన బంటు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పుడు మంత్రి పదవిని చేట్టారు. ఆయన ఏలూరు నుంచి ఓటమి పాలయినా వైసీపీ తరుపు ఎమ్మెల్సీగా జగన్ చేశారు. అయితే ఆయన ఏపార్టీలో చేరకుండా రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. గుంటూరు జిల్లాకు చెంది. కిలారి రోశయ్య కూడా పార్టని వదిలి పెట్టారు. ఆయన కూడా కాపు సామాజికవర్గం నేతే. ఆయన 2019 ఎన్నికల్లో పొన్నూరు నుంచి వైసీపీ ఎమ్మెల్యేగా గెలిచారు. 2024 ఎన్నికల్లో గుంటూరు పార్లమెంటుకు పోటీ చేసి ఓటమి పాలయ్యారు. కిలారు రోశయ్య వైసీపీలో ఉన్న అన్ని పదవులకు రాజీనామా చేశారు. ఆయన కూడా త్వరలోనే జనసేనలో చేరుతున్నారన్న ప్రచారం జరుగుతుంది. కాపు సామాజికవర్గం నేతలే కావడంతో మిగిలిన కాపులు కూడా వైసీపీ నుంచి వెళ్లిపోతారన్న ప్రచారం జరుగుతుంది. పవన్ కల్యాణ్ కాపులకు బ్రాండ్ అంబాసిడర్ గా మారడంతో ఇక వైసీపీలో ఉండి చేసేదేమీ లేదని నేతలు డిసైడ్ అయినట్లున్నారు. జనసేనలో ఉండి తమకు ఫ్యూచర్ ఉంటుందని వారు నమ్ముతున్నారు. ముద్రగడ పద్మనాభం వంటి వారి మాట కూడా చెల్లుబాటు కాకపోవడం, ఇక పవన్ కల్యాణ్ కాపులకు నేతగా ఉండే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో వీరు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. వీరి బాటలోనే మరికొందరు కాపు సామాజికవర్గం నేతలు కూడా వైసీపీని వీడి జనసేనలో చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరి వీరందరినీ జనసేన నేత పవన్ కల్యాణ్ పార్టీలో చేర్చుకుంటారా? లేదా? అన్నది మాత్రం తేలలేదు.

# ఇక అమరావతి పరుగులే



**విజయవాడ :** అమరావతి రాజధాని నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత.. అమరావతి పై ప్రత్యేకంగా దృష్టి పెట్టిన సంగతి తెలిసిందే. ఫలితాలు వచ్చిన మరుక్షణం నుంచి అమరావతిలో జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభమయ్యాయి. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం, మంత్రులు ప్రమాణ స్వీకారం చేసిన నాటికి అమరావతికి కొత్త కళ వచ్చింది. ప్రాథమికంగా జంగిల్ క్లియరెన్స్ పనులు పూర్తయ్యాయి. ప్రధాన రహదారులలో విద్యుత్ లైట్లు వెలిగి కొత్త కళ సంతరించుకుంది. అదే సమయంలో సీఎం చంద్రబాబు విన్నపం మేరకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో 15 వేల కోట్ల రూపాయలు కేటాయించింది. అయితే ఇది రుణమా? గ్రాంటా? అన్న విషయంలో కొంత వివాదం నెలకొంది. అయితే ప్రపంచ బ్యాంకు నిధులను తామే సర్దుబాటు చేసినట్లు కేంద్రం ప్రకటించింది. దీనికి తామే గ్యారెంటీ అని కూడా స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో చంద్రబాబు పావులు కాదపడం ప్రారంభించారు. ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందాన్ని అమరావతికి రప్పించారు. వారి ముందు కీలక ప్రతిపాదనలు పెట్టారు. సిఆర్డిఏ బృందం రూపొందించిన ఒక ప్రత్యేక ప్రణాళికను, వ్యూహాన్ని ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల ఎదుట పెట్టినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రపంచ బ్యాంకు బృందం అమరావతిలో విస్తృతంగా పర్యటిస్తోంది. రాజధాని పరిధిలో కట్టడాలు, ఇతర నిర్మాణాలు, ప్రస్తుత స్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తోంది. ఈ సందర్భంగా అమరావతికి కావాల్సిన రుణంపై కూడా చర్చలు కొనసాగించినట్లు తెలుస్తోందిఅమరావతిలో నవ నగరాలు నిర్మించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. దాదాపు 33 వేల ఎకరాలను రైతుల నుంచి సమీకరించగా.. మరో 21 వేల ఎకరాలు ప్రభుత్వ భూమిని కలుపుకొని.. 54 వేల ఎకరాల్లో అమరావతిని ప్రపంచానికే తలమానికంగా కట్టాలన్నది ప్లాన్. అయితే గత ఐదేళ్ల వైసిపి పాలనలో అమరావతి రాజధాని నిర్వీర్యం అయ్యింది. దానిని యధాస్థితికి తెచ్చి పనులు ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోందిబెంగళూరు తో పాటు హైదరాబాద్ ఐఐటి నిపుణులు ఇటీవల అమరావతి నిర్మాణాలను పరిశీలించారు. ప్రభుత్వానికి నివేదిక అందించారు. ఇంకోవైపు అమరావతిలోని 54 వేల ఎకరాల్లో జంగిల్ క్లియరెన్స్ పనులకు గాను 36 వేల కోట్లతో టెండర్లు పూర్తయ్యాయి. పనులు కూడా ప్రారంభమయ్యాయి. 45 రోజుల్లో అమరావతిని యధాస్థానానికి తీసుకొచ్చేందుకు లక్ష్యంగా ఈ పనులు జరుగుతున్నాయి. ఇంతలో ప్రపంచ బ్యాంకు నుంచి కేంద్రం సర్దుబాటు చేసిన 15 వేల కోట్లతో పాటు కొంత మొత్తం రుణం పొందాలని చంద్రబాబు సర్కార్ భావిస్తోంది. 2050 నాటికి అమరావతి రాజధాని రూపును అంచనా వేసుకుని.. అవసరాలకు తగ్గట్టు నిర్మాణాలు చేపట్టాలని సిఆర్డిఏ భావిస్తోంది. అందుకు అవసరమైన కీలక ప్రాజెక్టులను ప్రపంచ బ్యాంకు ఎదుట పెట్టింది. వాటికి సాయం చేయాలని అడిగింది. ముఖ్యంగా రోడ్లు, యుటిలిటీ కారిడార్లు, సీనరేజ్, విలేజ్ రోడ్లు, కనెక్టివిటీ, ట్రంక్‌న్ఫ్రాస్ట్రక్చర్, వరద ముంపు నివారణ కాలువల మెరుగుదల.. వంటి వాటికి నిధులు ఇవ్వాలని ప్రపంచ బ్యాంకు ప్రతినిధులను కోరారు. కనీసం 40 వేలకోట్ల అవసరం ఉందని అంచనా వేస్తూ ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల ఎదుట ప్రతిపాదనలు ఉంచారు సిఆర్డిఏ అధికారులు. దీనికి ప్రపంచ బ్యాంకు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

# కొత్త మద్యం పాలసీ



**విజయవాడ :** ఏపీలో ప్రభుత్వ మద్యం దుకాణాలకు మంగళం పాడాలనే నిర్ణయానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చినట్టు కనిపిస్తోంది. ప్రైవేట్ దుకాణాలనను అక్టోబర్ నుంచి వచ్చే కొత్త మద్యం పాలసీలో ప్రవేశపెట్టేందుకు సిద్ధం అవుతోంది. ఏపీలో గత ఐదేళ్లుగా రకరకాల బ్రాండ్లను ప్రభుత్వ మద్యం దుకాణాల్లో విక్రయించినా జనం మరో దారి లేక వాటినే కొనుగోలు చేశారు. 2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు రెట్లు ధరలు పెంచిన ప్రభుత్వం మద్యం తయారీదారుల్ని తన దారిలోకి తెచ్చుకోడానికి రకరకాల అస్త్రాలు ప్రయోగించింది. ఈ క్రమంలో మద్యం మీద కళ్లు చెదిరే ఆదాయం కూడా ప్రభుత్వానికి వచ్చింది. మద్యం డిస్టిలరీలు, అమ్మకాలు, నగదు చెల్లింపులు మాత్రమే చేసినా ప్రభుత్వానికి ఏటా రూ. 36వేల కోట్ల ఆదాయం వచ్చింది. 2018-19 నాటికి ఈ ఆదాయం రూ. 18వేల కోట్లు మాత్రమే ఉండేది. కేవలం ధరల ఆధారంగానే మద్యం అమ్మకాలు జరిగినా జనం జేబులు ఖాళీ చేసుకుంటూ నాసిరకం మద్యాన్ని విధిలేని పరిస్థితుల్లో కొనుగోలు చేసేవారు. 2019 నాటికి రూ. 100లోపు ధర ఉన్న ఐఎంఎఫ్ఎల్ మద్యం ధర దాదాపు రెట్టింపు అయ్యింది. పాపులర్ బ్రాండ్లు మొత్తం కనుమరుగైపోయాయి. ఈ క్రమంలో కొత్త ప్రభుత్వం మద్యం ధరల్ని గాడిన పెడుతుందని భావిస్తే మళ్లీ ప్రైవేట్ దుకాణాలను తెచ్చేందుకు ఉత్సాహం చూపడం పలు అనుమానాలకు తావిస్తోంది. మద్యం ధరల్ని గణనీయంగా తగ్గిస్తామనే ప్రకటన ప్రజలకు ఊరటనిచ్చినా ప్రైవేట్ దుకాణాలతో లాభం ఎవరికనే సందేహాలు లేకపోలేదుమద్యం తయారీ మొదలు విక్రయాల వరకు ప్రతి పైసాకు నాలుగైదు రెట్లు లాభాలు ఉండటాయి. దీంతో కొత్త మద్యం పాలసీపై లిక్కర్ సిండికేట్లు కన్నేశాయి. ఐదేళ్లుగా మద్యం విక్రయాల ద్వారా వచ్చిన ఆదాయం చాలా వరకు ప్రభుత్వ ఖజానాకు చేరింది. ప్రభుత్వం విక్రయించిన మద్యం నాణ్యత, ధరలపై ఎన్ని విమర్శలు ఉన్నా మద్యం ద్వారా లభించిన ఆదాయం మాత్రం గణనీయంగా పెరిగింది. ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్త లిక్కర్ పాలసీ ప్రవేశ పెడుతుందనే వార్తల నేపథ్యంలో లిక్కర్ సిండికేట్లు జోరుగా ప్రయత్నాలు మొదలు పెట్టాయి. ఇప్పటికే ప్రైవేట్ దుకాణాల ఏర్పాటులో అవి సక్సెస్ అయ్యాయి. వీలైనన్ని మద్యం దుకాణాలను దక్కించుకోడానికి సిండికేట్లు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఐదేళ్లుగా ప్రభుత్వమే నేరుగా మద్యాన్ని విక్రయించడంతో ఆదాయాన్ని కోల్పోయిన వ్యాపారులు, రాజకీయ నాయకులు, డిస్టిలరీలు కుమ్మక్కై కొత్త పాలసీని ప్రభావితం చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. ఏపీలో మద్యం విక్రయాలను మించిన ఆదాయ మార్గం ప్రభుత్వానికి మరొకటి లేదు. ఏటా రూ. 36వేల కోట్ల రుపాయల ఆదాయం ఖజానాకు లభిస్తోంది. ఇందులో నాలుగో వంతు ఉత్పాదక వ్యయంగా పోయినా దాదాపు రూ. 27వేల కోట్ల రుపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయంగా లభించేది. 2019కు ముందు మద్యం ద్వారా ప్రభుత్వానికి సమకూరిన ఆదాయంలో మద్యం దుకాణాలు కూడా భారీగానే లాభపడ్డాయి. ఐదేళ్ల క్రితం వైసీపీ సంపూర్ణ మద్య నిషేధం హామీతో అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే మద్యం ధరల్ని గణనీయంగా పెంచేసింది. 2019 ధరలకు రెండు రెట్లు ధరలు పెంచడంతో వినియోగదారులు ఇతర మార్గాలను అన్వేషించారు. పొరుగు రాష్ట్రాల నుంచి భారీగా అక్రమ మద్యం రవాణా అయ్యేది. అక్రమ రవాణా నిరోధంతో పాటు నాటుసారా తయారీని అరికట్టడానికి సెబ్ పేరిట ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇవేమి ప్రభుత్వం ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. ఫలితంగా మద్యం ధరల్ని కొంత తగ్గించారు. అయితే నాణ్యత విషయంలో తీవ్ర విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. 2019కు ముందు మద్యం విక్రయాల ద్వారా వచ్చే ఆదాయంలో చాలా భాగం రాజకీయ నాయకుల జేబుల్లోకి వెళ్లిపోయేది.

# వినూత్న వేదికతో పరిటాల



**అనంతపురం :** మాజీ మంత్రి పరిటాల సునీత ప్రజాసమస్యల పరిష్కారం కోసం వినూత్నంగా ముందుకెళ్తున్నారు. ప్రతి రోజు సమస్యలు చెప్పుకునేందుకు వివిధ గ్రామాల నుంచి ప్రజలు వెంకటాపురం లేదా అనంతపురం తరలివస్తున్నారు. ఇది ప్రజలకు ఒకింత భారంగా మారింది. అందుకే ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకోవాలని పరిటాల సునీత భావించారు. ఇందులో భాగంగా తొలిరోజు చెన్నేకొత్తపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చి తమ సమస్యల్ని ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకొచ్చారు. ప్రతి ఒక్కరితో నేరుగా సునీత మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఓపికగా వారి సమస్యలు విన్నారు. ఇందులో ప్రధానంగా గత ప్రభుత్వ హయాంలో తమ భూములను వైసీపీ నాయకులు దౌర్జన్యంతో ఆక్రమించారని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఎన్నో ఏళ్ల నుంచి తాము సాగులో ఉన్నప్పటికీ.. ఆన్ లైన్ లో నుంచి తొలగించి వైసీపీ నాయకులు తమ పేర్లు నమోదు చేసుకున్నారని ఎమ్మెల్యే ముందు వాపోయారు. తమ భూములు తమకు దక్కేలా చూడాలని విన్నవించారు. పింఛన్లు పొందేందుకు అర్హత ఉన్నప్పటికీ తమకు ఇవ్వడంలేదని కొందరు.. గతంలో వచ్చే పింఛన్లను తొలగించారని మరికొందరు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రేషన్ కార్డుల విషయంలో కూడా ఇలాంటి ఫిర్యాదులే వచ్చాయి. వీటిపై కనీసం ఇప్పుడైనా తమకు న్యాయం చేయాలని పలువురు వినతులు అందజేశారు. చెన్నేకొత్తపల్లి గ్రామంలో పశువుల సంత ఏర్పాటు చేయాలని.. బీసీ కాలనీలో ఆలయ నిర్మాణం, స్థానిక ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు చేపట్టాలని, వైద్యులను నియమించాలని ప్రజలు ఎమ్మెల్యేకు వినతి పత్రాలు సమర్పించారు. తాగునీటి సమస్య, నూతన గృహాలు మంజూరు తదితర సమస్యలు ఎక్కువగా కనిపించాయి. వీటిలో కొన్నింటినీ తక్షణమే పరిష్కరించాలని అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలిచ్చారు. మరికొన్నింటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. బడ్జెట్ కు సంబంధించిన అంశాలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పనులు చేపడుతామని సునీత అన్నారు. ఇక నుంచి ప్రతి మండలంలోనూ గ్రీవెన్స్ నిర్వహిస్తామని.. ప్రజలు వారి మండలానికి వచ్చినప్పుడు సమస్యలు చెప్పుకోవచ్చున్నారు. కనగానపల్లిలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించనున్నారు.

## ఆలయంలో నంది విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులు



**రాయదుర్గం :** రాయదుర్గం మండల పరిధిలోని చదవడం గొల్లల దొడ్డి గ్రామంలోని, లింగాల బండపై వెలసిన పశుపతి నాథ ఆలయంలో సోమావారం అర్ధరాత్రి దుండగులు బీభత్సం సృష్టించారు. గ్యాస్ వెల్డింగ్ కట్టర్ తో ఇనుప డోర్లను కట్ చేసి ఆలయంలోకి చొరబడి నాలుగు దిక్కుల్లో ఉన్న నంది ముఖాలకు నల్ల బట్టను కట్టి పూజలు నిర్వహించి, పడమర ఉన్న నంది ముఖంను ధ్వంసం చేశారు. ఉదయం పూజలు చేయడం కోసం ఆలయానికి విచ్చేసిన పురోహితులు జడప్ప దొంగతనం జరిగిందని గమనించి పోలీసులకు సమాచారం అందజేశారు. దీంతో రంగంలో దిగిన పోలీసులు అర్బన్ సిఐ శ్రీనివాసులు ఘటనా స్థలానికి చేరుకొని జరిగిన ఘటనపై పూజారితో ఆరా తీశారు. తరువాత క్లూస్ టీమ్ ను రప్పించి విచారణ చేపట్టి దుండగులు త్వరలో పట్టుకుంటామని తెలిపారు. దేశంలో నేపాల్ తర్వాత చెప్పుకోదగ్గ పశుపతినాథ ఆలయంలో ఈ ఘటన జరగడం పట్ల భక్తులు ఆందోళనలు వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం ప్రతిష్టమైన బద్రత ఏర్పాటు చేసి ఇలాంటి ఘటనలు పునరావడం కాకుండా చూడాలని కోరారు

## ఏసీబీ వలలో అడిషినల్ కలెక్టర్



**రంగారెడ్డి :** రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ భూపాల్ రెడ్డిని ఎసిబి ట్రాప్ చేసి పట్టుకుంది. ధరణిలో ఒక పని చేసేందుకు ఎనిమిది లక్షలు అడిషనల్ కలెక్టర్ డిమాండ్ చేసాడు.బాధితుడు జక్కిడి ముత్యంరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు తో జాయింట్ కలెక్టర్ ను ఏసీబీ ట్రాప్ చేసింది. ధరణి వెబ్సైట్లో ప్రొహిబిటెడ్ లిస్ట్ నుండి 14 గుంటల భూమిని తొలగించాలని బాధితుడు కోరాడు. ఈ పని చేసేందుకు ఎనిమిది లక్షలు సీనియర్ అసిస్టెంట్ మధుమోహన్ రెడ్డి డిమాండ్ చేసాడు. బాధితుడి పిర్యాదు మేరకు ఏసీబీ రంగంలోకి దిగింది. బాధితుడు కారులో డబ్బులు ఇస్తున్నప్పుడు ఏసీబీ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంది. జాయింట్ కలెక్టర్ భూపాల్ రెడ్డి చెబితేనే తాను డబ్బులు తీసుకున్నట్లు సీనియర్ అసిస్టెంట్ ఏసీబీకి చెప్పాడు. ఏసీబీ అధికారుల ముందే జాయింట్ కలెక్టర్కు ఫోన్ చేసాడు. పెద్ద అంబర్పేట్ ఔటర్ రింగ్ రోడ్డు వద్దకు డబ్బులు తీసుకురావాలని అడిషినల్ కలెక్టర్ ఫోన్లో మాట్లాడాడు. పెద్ద అంబర్పేట్ వద్ద భూపాల్ రెడ్డి కి సీనియర్ అసిస్టెంట్ మధుమోహన్ డబ్బులు ఇస్తుండఏసీబీ గా పట్టుకుంది.

## పని సర్దుబాటులోని లోపాలు సవరించండి - యుటిఎఫ్



**బద్వేలు :** పని సర్దుబాటు పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న సర్దుబాటు ప్రక్రియలో అనేక లోపాలు ఉన్నాయని వాటిని వెంటనే సవరించాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు కోరారు. కడప డిఈఓ కార్యాలయంలోని పరిపాలనాధికారి మునీర్ ఖాన్ ను కలిసి అందుకు సంబంధించిన వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ పని సర్దుబాటు పేరుతో ఉపాధ్యాయులను మనోవేదనకు గురి చేసే విధంగా ప్రక్రియ కొనసాగుతున్నదని, జీవో నెంబర్ 117 కానీ జీవో నెంబర్ 53 లను కానీ అనుసరించకుండా జీవోలతో సంబంధం లేకుండా ఇష్టానుసారంగా సర్దుబాటు ప్రక్రియ చేపట్టడం తగదని తెలిపారు.ఉర్దూ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయులందరినీ మిగులు ఉపాధ్యాయులుగా చూపడం సబబు కాదన్నారు. ఒకటి నుండి రెండవ తరగతి వరకు 20 మంది పైబడి విద్యార్థులు ఉన్నప్పటికీ అక్కడ ఒక ఉపాధ్యాయుని మాత్రమే కొనసాగించి మిగిలిన వారిని మిగులు ఉపాధ్యాయులుగా చూపారని, ఏడాది లోపు పదవీ విరమణ పొందుతున్న వారిని కూడా మిగులు ఉపాధ్యాయులుగా చూపారని ప్రత్యేక అవసరాలు మరియు ప్రభుత్వం తెలియ పరిచిన మినహాయింపులు ఉన్నవారిని సైతం సర్దుబాటు ప్రక్రియలో మిగులు ఉపాధ్యాయులుగా చూపారని వీటన్నింటిని సవరించిన తర్వాతే సర్దుబాటు ప్రక్రియ కొనసాగించాలని కోరారు. మిగులుగా ఉన్న జూనియర్ ఉపాధ్యాయుల స్థానంలో ఆసక్తి కలిగిన సీనియర్ ఉపాధ్యాయులను పని సర్దుబాటులో ప్రాధాన్యత పొందుపరచాలని కోరారు.

# స్ట్రాంగ్ టీమ్ ఏర్పాటులో రేవంత్



**హైదరాబాద్ :** రాజకీయాల్లో అనుభవం ముఖ్యం కాదు. అప్పటికప్పుడు అనువైన నిర్ణయాలు తీసుకోవడమే రాజకీయాల్లో రాణిస్తారు. గతంలో మంత్రి పదవి కూడా దక్కని రేవంత్ రెడ్డి ఏకంగా ముఖ్యమంత్రి పదవి దక్కించుకున్నారు. ఇది ఆయన వద్దకు చేరిన పదవి కాదు. శ్రమించి.. చెమటోడ్చి తన వద్దకే పదవిని రప్పించుకున్నారు. ఉద్దండులను, సీనియర్ నేతలను తోసిరాజని ఆయన పదవి తెచ్చుకోవడం ఆషామాషీ కాదు. ఎందుకంటే అది కాంగ్రెస్ పార్టీ. ఒకరు ముందుకు నెడితే.... నలుగురు వెనక్కు లాగుతారు. అలాంటి కాంగ్రెస్ ను తన నాయకత్వంలో అధికారంలోకి తేవడం నిజంగా రేవంత్ రెడ్డి లక్కు అనే చెప్పాలి. పదేళ్లు ఎవరికీ సాధ్యం కానిది తాను చేసి చూపించారన్న పేరును హైకమాండ్ వద్ద తెచ్చుకోగలిగారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా అనేక అనుమానాలు బయలుదేరాయి. బీఆర్ఎస్ నేతలే ఈ ప్రభుత్వాన్ని కూల్చి వేస్తామని బహిరంగ హెచ్చరికలు జారీ చేశారు. కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అవుతారని నేతలు చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. అయితే పార్లమెంటు ఎన్నికల్లో రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ను సోదిలో లేకుండా చేయగలిగారు. ఒక్క సీటు రాకుండా చేయడంలో రేవంత్ రెడ్డి సక్సెస్ అయ్యారు. ఎందుకంటే రైతు రుణమాఫీతో పాటు కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీల అమలుకు తేదీలు చెప్పి మరీ ప్రజలను మరలా కాంగ్రెస్ వైపు సమర్థవంతంగా తిప్పగలిగారు. వచ్చింది ఎనిమిది స్థానాలయినా తక్కువమీ కాదు. ఎందుకంటే బీజేపీని తట్టుకుని మరీ కాంగ్రెస్ పార్టీ ఎనిమిది పార్లమెంటు స్థానాలను దక్కించుకోగలిగింది.ఇక కాంగ్రెస్ లోనూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఎన్నాళ్లు ఉంటారన్న అనుమానం అందరిలోనూ కలిగింది. ఈ నేపథ్యంలో తన చుట్టూ ఉన్న టీంను ఆయన గట్టిగా చేసుకున్నారు. ముఖ్యంగా దళిత సామాజికవర్గానికి చెందిన మల్లు భట్టి విక్రమార్క లేకుండా రేవంత్ రెడ్డి అడుగు కూడా బయటపెట్టరు. ప్రతి కార్యక్రమంలో ఆయన తన వెంట ఉండేలా చూసుకుంటున్నారు. ఢిల్లీ వెళ్లినా.. మరో చోటకు వెళ్లినా భట్టికి ఇచ్చే గౌరవం మరొక నేతకు ఆయన ఇవ్వడం లేదు. అలాగే ఎన్నికలకు ముందు వరకూ తనపై ఒంటి కాలుపై లేచే కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వంటి నేతలను కూడా ఆయన దారికి తెచ్చుకోగలిగారు. ఎంతగా అంటే మరోసారి సీఎం రేవంత్ అనే అన్నంత తరహాలో వారు చేస్తున్న వ్యాఖ్యలు రేవంత్ వారిని ఏ రకంగా సెట్ చేయగలిగారో చెప్పకనే చెప్పాలి. ఇక బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను తన వైపునకు రప్పించడంలో కూడా రేవంత్ సక్సెస్ అయ్యారనే చెప్పాలి. మైండ్ గేమ్ ఆడి కొందరు నేతలను నేరుగా బీఆర్ఎస్ నుంచి పార్టీలోకి తెచ్చుకోగలిగారు. స్థానికంగా కాంగ్రెస్ నాయకత్వం నుంచి కొంత ఇబ్బందులు ఎదురయినప్పటికీ రేవంత్ రెడ్డి వారిని బుజ్జగించి మరీ పార్టీలో చేర్చుకున్నారు. జగిత్యాల వంటి చోట సీనియర్ నేత జీవన్ రెడ్డి అలక బూనినా అక్కడి నుంచి సంజయ్ కుమార్ కు పార్టీ కండువా కప్పడంలో సక్సెస్ అయ్యారు. ఇలా ఒక్కొక్కటి అధిగమిస్తూ అసెంబ్లీలో, మండలిలో కాంగ్రెస్ బలాన్ని పెంచుకుంటూ పోతున్నారు. నిత్యం ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను వెంటనే పరిష్కారానికి చూపుతూ కేసీఆర్ కు, తనకు మధ్య తేడాను చూపిస్తున్నారు. అందుకే రేవంత్ రెడ్డి రోజు రోజుకూ స్ట్రాంగ్ అవుతున్నారు. ఇక అమెరికా పర్యటనతో పెట్టుబడులు తేవడంలో సక్సెస్ అయి బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఏమాత్రం తీసిపోమని నిరూపించుకోగలిగారు.

# భారీగా పెరగనున్న భూముల విలువ



**హైదరాబాద్ :** తెలంగాణలో భూముల విలువ పెంపుపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రక్రియపై ప్రభుత్వం ఇప్పటికే కసరత్తు పూర్తి చేసింది. భూముల విలువ పెంపుపై ఈ నెలఖారులో ప్రజల నుంచి అభ్యంతరాలు, అభిప్రాయాలు స్వీకరించనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 17లోగా దీనిపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. సెప్టెంబర్ లేదా అక్టోబర్ లో భూముల విలువ పెంపు అమల్లోకి తేనున్నట్లు తెలుస్తోంది. వ్యవసాయ భూముల ధరలు 50 నుంచి 100 శాతం, వ్యవసాయేతర భూముల విలువ 15 శాతం పెరగనున్నట్లు సమాచారం.ఏ భూముల విలువ ఎక్కడ, ఎంతమేర పెంచాలనే దానిపై ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. వీటిపై ఈ నెలాఖరులో అభ్యంతరాలు, అభిప్రాయాలు స్వీకరించనుందని సమాచారం. ఆ తర్వాత భూముల విలువ పెంపుపై ప్రభుత్వంతుది నిర్ణయం తీసుకోనుందని తెలుస్తోంది. అలాగే పెంచిన భూముల విలువ అమలుపై ఈ నెల17లోగా ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకోనుందని సమాచారం. గతంలో నిర్ణయించిన మేర ఈ నెల 1వ తేదీ నుంచి పెంచిన భూముల ధరలు అమల్లోకి రావాల్సి ఉంది. కానీ ఇటీవల రిజిస్ట్రార్లు, సబ్ రిజిస్ట్రార్లు బదిలీ చేయడంతో ఈ ప్రక్రియ వాయిదా పడింది. అలాగే బహిరంగ మార్కెట్ లో భూముల ధరలపై మరింతగా అధ్యయనం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వం భూముల విలువ పెంచనున్నట్టు ప్రకటించడంతో రాష్ట్రంలో రిజిస్ట్రేషన్లు జోరందుకున్నాయిరాష్ట్రంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో సాగునీటి వసతులు ఉన్న భూముల ధరలు ఎకరం రూ.30-రూ.40 లక్షల వరకు పలుకుతున్నాయి. సాగునీటి సదుపాయం లేని చోట్ల భూముల ధరలు ఎకరం రూ.15 -రూ.20 లక్షల వరకు ఉన్నాయి. అయితే ప్రభుత్వం లెక్కల ప్రకారం... వీటి విలువ మాత్రం రూ.16 వేల నుంచి రూ.2 లక్షల వరకు మాత్రమే ఉన్నాయి. దీంతో ప్రభుత్వ ధరలు, బహిరంగ మార్కెట్ ధరల్లో భారీగా వ్యత్యాసం ఉంటుంది. ఈ వ్యత్యాసాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం భూముల విలువను పెంచేందుకు నిర్ణయించింది. హైవేలు, రోడ్ల పక్కన ఉన్న వ్యవసాయ భూములు పలు చోట్ల ఎకరం రూ.కోటి వరకు పలుకుతుంది. దీంతో వ్యవసాయ భూముల విలువ భారీగా పెంచాలని ప్రభుత్వం భావిస్తుంది. అలాగే ప్లాట్ల విలువను 15 శాతం వరకు పెంచనున్నట్టు తెలుస్తోందిబీఆర్ఎస్ సర్కార్ 2021, 2022లో వ్యవసాయ, వ్యవసాయేతర భూముల విలువను వరుసగా పెంచింది. గతంలో బహిరంగ మార్కెట్ లో ధరలను బట్టి 30 నుంచి 50 శాతం పెంచారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం భూముల వాస్తవ, మార్కెట్ విలువల మధ్య భారీ తేడాలు లేకుండా చూడాలని, ఈ మేరకు భూముల విలువ పెంచాలని అధికారులను ఆదేశించింది. ప్రభుత్వ నిర్ణయంపై ఇప్పటికే కలెక్టర్ల కమిటీ మార్కెట్ విలువలను అధ్యయనం చేసి, భూముల విలువ ప్రతిపాదనలు రూపొందించింది. భూముల విలువ పెంపుపై స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ సైతం క్షేత్రస్థాయి అధ్యయనం చేసి నివేదిక రూపొందించింది. రాష్ట్రంలోని సరాసరిగా 30 నుంచి 40 శాతం మేర భూముల విలువ పెరిగే అవకాశం ఉందని సమాచారం.

# హైదరాబాద్ లో హైడ్రా... పిడుగులు



**హైదరాబాద్ :** హైదరాబాద్లో వారం రోజులుగా అక్రమ నిర్మాణాలను విస్తృతంగా కూల్చివేస్తున్నారు. చెరువుల బఫర్ జోన్లలో నిర్మిస్తున్న వాటిని..నాలాలుకబ్జా చేసిన వాటిని కూల్చివేస్తున్నారు. గతంలో గ్రేటర్ హైదరాబాద్ అధికారులే ఆ పని చేసేవారు. ఇటీవలి అసెంబ్లీ సమావేశాల్లో హైడ్రా పేరుతో ప్రత్యేక వ్యవస్థను తీసుకు వచ్చారు. హైడ్రా అంటే హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ . హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వ ఆస్తులు కబ్జా చేసి నిర్మాణాలను కూల్చి వేయడం.. ప్రభుత్వ ఆస్తుల సంరక్షణకు దీన్ని ఏర్పాటు చేశారు. గత కొద్ది రోజులుగా ఆక్రమణలపై హైడ్రా అధికారులు విరుచుకుపడుతున్నారు. రాజేంద్రనగర్ పరిధి శివరాంపల్లిలో చెరువును ఆక్రమించిన ప్లాట్లు వేసి నిర్మాణాలు చేపట్టారు. వాటిని కూల్చి వేస్తున్నారు. గాజుల రామారం చింతలచెరువు బఫర్ జోన్లో 52అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. జూబ్లీహిల్స్ నందగిరిహిల్స్ లేఅవుట్లోని పార్కు స్థలంలో అక్రమ నిర్మాణాలను సైతం హైడ్రా సిబ్బంది తొలగించారు. పార్కు స్థలంలో పాన్, కిరాణ దుకాణాలు, మరుగుదొడ్లు నిర్వహిస్తున్నారు. తాజాగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శివరాంపల్లి లో 18 ఎకరాల చెరువు లో కబ్జా కు గురైన 5 ఎకరాలలో నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చేశారు. మజ్లిస్ ఎమ్మెల్యే అడ్డుకున్నా వదిలి పెట్టలేదు. జీహెచ్ఎంసీ పరిధిలో చెరువులు, కుంటలు అన్నీ కలిపి 400కుపైగా ఉన్నాయి. నగరంలోని చెరువుల సంరక్షణను హైడ్రా ప్రధానంగా తీసుకుంటోంది. చాలా చెరువులు 60 శాతం, కొన్ని 80 శాతం ఆక్రమణలకు గురయ్యాయి. జీహెచ్ఎంసీ, దాని చుట్టూ ఉన్న 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, 33 గ్రామ పంచాయతీల వరకు హైడ్రా పవర్ ఫుల్గా ఉంటుంది. భారీ హోర్డింగులు, ఫ్లెక్సీల నియంత్రణ, తాగు నీటి పైపులైన్లు, విద్యుత్తు సరఫరా లైన్లు, డ్రైనేజీలు, వరద నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణలోనూ ఈ విభాగం సేవలందిస్తుంది. బఫర్ జోన్, ఎఫ్టీఎల్ పరిధిలో నిర్మాణాలు కట్టాలంటే భయపడే స్థితికి తీసుకొస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇప్పటికే హెచ్చరించారు.హైడ్రాకు ప్రభుత్వం పెద్దఎత్తున సిబ్బందిని సమకూర్చనుంది. ప్రత్యేక పోలీస్ స్టేషన్ కూడా ఉంటుంది. మొదటి దశలో ఆక్రమణలను అడ్డుకోవడం హైడ్రా చేసే అని వివరించారు. రెండో దశలో ఆక్రమించి నిర్మించిన భవనాలపై చర్యలు, అనుమతుల నిరాకరణ ఉంటుందని హైడ్రా కమిషనర్ ప్రకటించారు. ప్రభుత్వం స్థలాలు కబ్జాకు గురైనట్లు ఎవరి దృష్టికి వచ్చినా వెంటనే 18005990099, 040?29560509, 040?29560596, 040?29565758, 040?29560593నంబర్లకు కాల్ చేయవచ్చని హైడ్రా ప్రకటించింది. తనను వ్యక్తిగతంగా కూడా కలవవొచ్చని.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ప్రకటించారు.

## కష్టపడ్డది కేసీఆర్.. క్రెడిట్ కాంగ్రెస్ ది : హరీష్ రావు




**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్పై సెటైరికల్ కామెంట్స్ చేశారు మాజీ మంత్రి హరీష్ రావు. సీతారామ ప్రాజెక్టును కేసీఆర్ నిర్మిస్తూ.కాంగ్రెస్ క్రెడిట్ కొట్టేయాలని చూస్తోందన్నారు. రిబ్బన్ కటింగ్ అవకాశం వచ్చిందని ప్రాజెక్టును తామే కట్టినట్లు కలరింగ్ ఇస్తున్నారని ఎద్దేవా చేశారు.కాగా, హరీష్ రావు తాజాగా మీడియాతో మాట్లాడుతూ. ఖమ్మంలోని సీతారామ ప్రాజెక్టు ప్రారంభం కోసం కాంగ్రెస్ నేతలు తెగ హడావుడి చేస్తున్నారు. రోజుకో మంత్రి వెళ్లి ప్రాజెక్టు సందర్శనలు చేస్తున్నారన్నారు.అసలు ఆ ప్రాజెక్ట్ను నిర్మించింది కేసీఆర్. ఆయన నిర్మించిన ప్రాజెక్ట్కు కాంగ్రెస్ క్రెడిట్ కొట్టేయాలని చూస్తోంది. ప్రాజెక్ట్ను కాంగ్రెస్ పార్టీనే నిర్మించినట్టు ఫుల్ కలరింగ్ ఇస్తున్నారు. బీఆర్ఎస్ పాలనలో మేము చేసిన అభివృద్ధిని తాము చేసినట్టు చూపించుకునే ప్రయత్నం చేస్తున్నారు.రాష్ట్రంలో ప్రభుత్వం మారింది కాబట్టి..బీఆర్ఎస్ నిర్మించిన ప్రాజెక్ట్ను రేవంత్ రెడ్డి ప్రారంభించబోతున్నారు. ఆనాడు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు బీఆర్ఎస్లో ఉన్నప్పుడు ప్రాజెక్ట్ను కట్టింది కేసీఆర్ అని చెప్పారు. ఇప్పుడు మాత్రం కాంగ్రెస్ కట్టిందని చెబుతున్నారు.పబ్లిసిటీ కోసం మాత్రమే ఈ ప్రభుత్వం చేస్తుందని మండిపడ్డారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చండి అంటూ హితవు పలికారు.

## తెలంగాణ రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్ల లో అధికారుల సోదాలు



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లోని ప్రభుత్వ హాస్టళ్లలోఈరోజు ఏసీబీ దాడులు నిర్వహిస్తున్నారు.హైదరాబాద్లోని బీసీ, ఎస్సీ, మైనార్టీ సంక్షేమ వసతి గృహాల్లో మంగళ వారం తెల్లవారుజాము నుంచి అధికారులు తనిఖీలు చేస్తున్నారు.హాస్టళ్లలో ఆహారం సహా సౌకర్యాలు తదితర విష యాలపై ఆకస్మిక సోదాలు చేస్తున్నారు.ఇక నిజామా బాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహంలో మంగళవారం తెల్లవారు జాము నుంచి ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు.వసతి గృహంలో విద్యా ర్థులకు అందుతున్న ప్రభుత్వ ప్రయోజనాల తీరును పరిశీలిస్తున్నారు. కొంత కాలంగా ప్రభుత్వ వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం పెట్టడం లేదన్న ఫిర్యాదుల మీద దాడులు చేస్తున్నట్లు సమాచారం.రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టళ్లలో కుళ్లిన పదార్థా లతో ఆహారం వండుతున్నా రని ఆరోపణలు వస్తున్నా యి. అదేవిధంగా గతకొన్ని రోజులుగా వసతి గృహాల్లోని విద్యార్థులు తరచూ అనారో గ్యానికి గురవుతున్నారు.జగిత్యాల జిల్లా మెట్పల్లి లోని బాలుర గురుకుల పాఠశాలలో ఓ విద్యార్థి తీవ్ర కడుపునొప్పితో చనిపోయి న విషయం కూడా తెలి సిందే. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు ప్రభుత్వ హాస్టళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు.

## మృతురాలి కుటుంబానికి సహాయం



**కమాన్ పూర్ :** మృతురాలి కుటుంబాన్ని ముత్తారం మాజీ జడ్పిటిసి మైదం భారతి వరప్రసాద్ పరామర్శించి అ కుటుంబానికి బియ్యంతో పాటు నగదును అందజేశారు. రామగిరి మండలం ఆదివారం పేట గ్రామం లో ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన మారం రాజమ్మ కుటుంబాన్ని పరామర్శించి మైదనీ భారతి వరప్రసాద్ వారి కుటుంబ సభ్యులకు.2000 రూపాయలు ల బియ్యం బ్యాగ్ అందజేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు మైదనీ బుచ్చయ్య రామగిరి మండలం యూత్ ఉపాధ్యక్షులు గోడిశేల సంతోష్ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు కన్నూరి శ్రీకాంత్ సీనియర్ నాయకులు కుర్రే కొమురయ్య మెండే ఓదెలు కొమ్ము బీరయ్య జక్కుల దనేష్ చిప్ప కుర్తి స్వామి దాసి పెళ్ళి రాజిరెడ్డి పాల్గొన్నారు..

# మీకు డయాబెటిస్ ఉంటే , మీరు ఎలాంటి డ్రింక్స్ తాగవచ్చు?




మధుమేహం ఉంది అంటే మీరు తినే లేదా త్రాగే ప్రతిదాని గురించి మీరు తెలుసుకోవాలి. మీరు తీసుకునే కార్బోహైడ్రేట్ల సంఖ్య మరియు అవి మీ రక్తంలో చక్కెరను ఎలా ప్రభావితం చేస్తాయో తెలుసుకోవడం చాలా ముఖ్యం.అమెరికన్ డయాబెటిస్ అసోసియేషన్ (ంఊం) సున్నా కేలరీలు లేదా తక్కువ కేలరీల పానీయాలను సిఫార్సు చేస్తుంది. ప్రధాన కారణం రక్తంలో చక్కెర పెరగకుండా నిరోధించడం.అందుకు సరైన పానీయాలను ఎంచుకోవడం మీకు సహాయపడుతుంది:రక్తంలో చక్కెర పెరుగుదల వంటి అనవ్యాకరవైన దుష్ప్రభావాలను నివారించండిమీ లక్షణాలను నిర్వహించండిఆరోగ్యకరమైన బరువును కాపాడుకోండిమెరుగైన పానీయాల ఎంపికలు:

మీ దాహాన్ని తీర్చడానికి ఏదైనా ఎంచుకునేటప్పుడు సున్నా లేదా తక్కువ కేలరీల పానీయాలు ఎంచుకోవడం ఉత్తమం. రిఫ్రెష్, తక్కువ కేలరీల కిక్ కోసం మీ పానీయంలో కొన్ని తాజా నిమ్మ లేదా నిమ్మ రసం పిండి వేయండి.కూరగాయల రసం వంటి తక్కువ చక్కెర ఎంపికలను కూడా మితంగా తినాలని గుర్తుంచుకోండి.డైరీ ప్రొడక్ట్ లో సహజంగా లభించే పాలలో చక్కెర, లాక్టోస్ ఉంటుంది, కాబట్టి ఈ పానీయాన్ని మీ మొత్తం కార్బోహైడ్రేట్ అలవెన్స్‌లో తప్పనిసరిగా పరిగణించాలి.పాల ఎంపికలు కూడా తక్కువ చక్కెర కలిగిన పానీయంగా పరిగణించబడవు.మీరు ఇంట్లో ఉన్నా లేదా రెస్టారెంట్‌లో ఉన్నా, ఇక్కడ డయాబెటిస్‌కు అనుకూలమైన పానీయాల ఎంపికలు ఉన్నాయి.1. నీరుహైడ్రేషన్ విషయానికి వస్తే, డయాబెటిస్ ఉన్నవారికి నీరు ఉత్తమ ఎంపిక. ఎందుకంటే ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచదు. రక్తంలో అధిక చక్కెర స్థాయిలు నిర్జలీకరణానికి కారణమవుతాయి.తగినంత నీరు త్రాగడం వల్ల మీ శరీరం మూత్రం ద్వారా అదనపు గ్లూకోజ్‌ని తొలగిస్తుంది. వయోజన పురుషులు రోజుకు 13 కప్పులు (3.08 లీటర్లు) మరియు మహిళలు 9 కప్పులు (2.13 లీటర్లు) తాగాలని ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడిసిన్ సిఫార్సు చేసింది.సాదా నీరు మీకు నచ్చకపోతే, దీని ద్వారా కొంత రకాన్ని సృష్టించండి:సాధారణ నీటికి నిమ్మ, సున్నం లేదా నారింజ ముక్కలను జోడించడం.పుదీనా, తులసి లేదా నిమ్మ ఔషధతైలం వంటి రుచికరమైన మూలికల కొమ్మలను జోడించడంమీ పానీయంలో కొన్ని తాజా లేదా ఘనీభవించిన కోరిందకాయలను చూర్ణం చేయడం.9 నకిలీ టీకాలను ఎలా గుర్తించాలి? ఆరోగ్య శాఖ ఏం చెబుతోంది... ఊఎఆ-19 నకిలీ టీకాలను ఎలా గుర్తించాలి? ఆరోగ్య శాఖ ఏం చెబుతోంది...2. సెల్టం నీరు సోడా వంటి ఇతర కార్బోనేటేడ్ పానీయాలకు చక్కని ఉదాహరణ, చక్కెర లేని ప్రత్యామ్నాయం.సాధారణ నీటిలాగే, సెల్టర్ నీరు కేలరీలు, పిండి పదార్థాలు మరియు చక్కెర లేకుండా ఉంటుంది. కార్బొనేటెడ్ వాటర్ హైడ్రేటెడ్ గా ఉండటానికి మరియు రక్తంలో చక్కెర స్థాయిలను ఆరోగ్యంగా ఉంచడానికి ఒక గొప్ప మార్గం.ఎంచుకోవడానికి అనేక రకాల రుచులు మరియు రకాలు ఉన్నాయి, లేదా మీరు మీ పానీయం ఒక రుచికరమైన ట్విస్ట్ ఇవ్వడానికి కొన్ని తాజా పండ్లు మరియు మూలికలను జోడించడానికి ప్రయత్నించవచ్చు.3. టీగ్రీన్ టీ మీ సాధారణ ఆరోగ్యంపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందని రీసెర్చ్ ట్రస్టెడ్ సోర్స్ చూపించింది.అర మిలియన్ కంటే ఎక్కువ మంది వ్యక్తుల పెద్ద 2021 సమన్వయ అధ్యయనం విశ్వసనీయ మూలాన్ని సూచిస్తుంది, గ్రీన్ టీ రోజువారీ వినియోగం మీ టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అయితే, మరింత పరిశోధన అవసరం.మీరు ఆకుపచ్చ, నలుపు, తెలుపు లేదా ఊలాంగ్ టీని ఎంచుకున్నా, అదనపు చక్కెర ఉన్న వాటిని నివారించండి. రిఫ్రెష్ రుచి కోసం, మీరే ఐస్డ్ టీ తయారు చేసుకోండి మరియు కొన్ని నిమ్మకాయ ముక్కలను జోడించండి.యువ భారతీయుల్లో గుండెపోటు సమస్యలు రావడానికి కారణాలేంటో తెలుసా... యువ భారతీయుల్లో గుండెపోటు సమస్యలు రావడానికి కారణాలేంటో తెలుసా...4. మూలికా టీ చమోమిలే, మందార, అల్లం మరియు పిప్పరమింట్ టీ వంటి మూలికా టీ రకాలు మధుమేహం ఉన్నవారికి అద్భుతమైన ఎంపికలు.కార్బొహైడ్రేట్లు, కేలరీలు మరియు చక్కెర లేని హెర్బల్ టీ మాత్రమే కాకుండా, కెరోటినాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్ మరియు ఫినోలిక్ యాసిడ్‌లతో సహా వ్యాధి నిరోధక యాంటీఆక్సిడెంట్ సమ్మేళనాలు కూడా ఇందులో పుష్కలంగా ఉన్నాయి.

# నిఫా వైరస్ కు అడ్డుకట్ట వేయడమెలాగో తెలుసా...

కరోనా కలవరం నుండి తప్పించుకోక ముందే నిఫా వైరస్ అందరినీ వణికిస్తోంది. తాజాగా కేరళ రాష్ట్రంలో 12 ఏళ్ల బాలుడు ఈ మహమ్మారి వల్ల ప్రాణాలు కోల్పోయాడు. బెస్ట్ ఎస్‌యూవీని సొంతం చేసుకునేందుకు ఇక్కడఇది ఎక్కడ నుండి వచ్చింది? దీని మూలాలేంటి? ఈ మహమ్మారి ఎవరి నుండి ఎక్కువగా సోకుతుంది.. చిమనుషుల నుండి మనుషులకు మాత్రమేనా? లేక జంతువుల నుండి కూడా మనకు సోకే ప్రమాదం ఉందా? దీని బారిన పడితే ప్రాణాలు కోల్పోవాల్సిందేనా? ఇది సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? ఒకవేళ ఈ వైరస్ బారిన పడితే తీసుకోవాల్సిన చికిత్స విధానాలేంటి అనే వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం... నిఫా వైరస్ లక్షణాలేంటి? ఇది రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి?ఔతిజూజీష్ట్ర నిఫా వైరస్ లక్షణాలేంటి? ఇది రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? నిఫా వైరస్ అంటే ఏమిటి? నిఫా వైరస్ అంటే ఏమిటి? ప్రపంచ ఆరోగ్య సంస్థ(చిఊూ) ప్రకారం నిఫా వైరస్ (ఔఎం) అనేది ఒక వైరల్ సంక్రమణగా చెప్పబడుతోంది. ఇది జూనోసిస్ వర్గం క్రింద చేర్చబడింది. జూనోసిస్ అంటే, ఈ వైరస్ మనుషులను మాత్రమే కాకుండా, ఇతర రకాల జంతువులను కూడా ప్రభావితం చేయగలదు. ఈ వైరస్ ప్రభావానికి గురైన జంతువుల నుంచి మనుషులకు నిఫా వైరస్ సంక్రమిస్తుంది. ఇది సంక్రమించే మానవుల నుండి ప్రత్యక్ష, పరోక్ష కారణాల ద్వారా ఇతరులకూ ఈ వ్యాధి సంక్రమించవచ్చు. ఎక్కడి నుండి వచ్చింది.. ఎక్కడి నుండి వచ్చింది.. నిఫా వైరస్ మహమ్మారిని తొలిసారిగా 1998 సంవత్సరంలో పందుల పెంపకం వ్యక్తుల దగ్గర కనుగొన్నారు. ఈ నిఫా వైరస్ గబ్బిలాలు, పందుల నుండి వేగంగా వ్యాపిస్తోందని నిపుణులు గుర్తించారు. ఈ వైరస్ సోకిన గబ్బిలాలు, పందులు ఏవైనా పదార్థాలను తిని వదిలేస్తే.. వాటిని తిన్న జంతువులకు కూడా ఈ వ్యాధి సోకే ప్రమాదం ఉంది. ఇది ఎలా సోకుతుందంటే.. ఇది ఎలా సోకుతుందంటే.. వైరస్ సోకిన గబ్బిలం లేదా పంది (గబ్బిలాలు ప్రాథమిక కారణంగా పరిగణించడం జరిగినప్పటికీ) ద్వారా మానవులకు వ్యాప్తి చెందుతాయి. అదేవిధంగా ఇతర నిఫా వైరస్ సోకిన వ్యక్తుల నుండి కూడా వ్యాపించవచ్చు. వ్యాధిసోకిన గబ్బిలాల లాలాజలం లేదా మూత్రంతో కలుషితమైన పండ్లు లేదా పండ్ల ఉత్పత్తులను తీసుకోవడం అనేది ఈ వ్యాధి యొక్క ప్రాథమిక వనరుగా భావించబడుతుంది. మొదట్లో వచ్చిన కేసుల్లో, జంతువులతో సన్నిహితంగా ఉన్న మనుషుల నుంచి మనుషులకు సోకే అంటువ్యాధిగా పరిగణించినప్పటికీ, ఆ తర్వాతి కాలంలో గబ్బిలాలు, మరియు పందులు కూడా వాహకాలుగా ఉన్నాయని నిర్ధారణకు రావడం జరిగింది. ఈ వైరస్ సోకిన గబ్బిలాలు తిన్న పండ్లను స్వీకరించడమనేది ఇన్ఫెక్షన్ విస్తృతంగా వ్యాపించడానికి గల ప్రధాన కారణంగా ఉంది. నిఫా వైరస్ లక్షణాలు నిఫా వైరస్ లక్షణాలు జ్వరం తలనొప్పి కండరాల నొప్పి గొంతునొప్పి వాంతులు కళ్లు తిరగడం మెమొరీ పవర్ తగ్గడం తీవ్రమైన శ్వాసకోశ సమస్యలు. అధ్యయనంలో ఏం తేలిందంటే.. అధ్యయనంలో ఏం తేలిందంటే.. ఈ సంక్రమణలు, తీవ్రమైన శ్వాసకోశ సంబంధిత సమస్యల నుండి, ప్రాణాంతకమైన ఎన్సెఫలిటిస్ మరియు అసివ్మ్టోమాటిక్ సంక్రామ్యతల వరకు వ్యాప్తి చెందుతాయి. నిఫా వైరస్ సోకిన పక్షంలో, మెదడువాపు లేదా మెదడులో విపరీతమైన మంటను అనుభవించవచ్చు. నిఫా వైరస్ లక్షణాలు ఐదు రోజుల నుండి రెండు వారాలలోపు బయటపడతాయట. ఈ వ్యాధి సోకిన వ్యక్తులు కోమాలోకి పోయే అవకాశం కూడా ఉందట. 75 శాతం కేసులు.. 75 శాతం కేసులు.. నిఫా వైరస్ సోకిన రోగుల యొక్క కుటుంబం మరియు సంరక్షకులలో అనేకమందికి, హ్యూమన్-టు-హ్యూమన్ సంక్రమణ (ట్రాన్స్మిషన్స్) జరిగినట్లు నివేదించబడింది కూడా. క్రమంగా, 2001 సమయంలో నమోదుకాబడిన సుమారు 75 శాతం కేసుల్లో ప్రధానంగా ఆసుపత్రి సిబ్బంది, హెల్త్ కేర్ ప్రొవైడర్స్, మరియు సందర్శకులు ఉన్నారని అధ్యయనాలు తేల్చాయి. అంతేకాకుండా, కొంత మంది తీవ్రమైన న్యుమోనియా, లేదా తీవ్రమైన శ్వాసకోశ సమస్యలకు కూడా గురికావొచ్చు. పరిస్థితిన్ చేయిదాటిన పక్షంలో ఎన్సెఫలైటిస్ మరియు మూర్ఛలు వంటి సమస్యలను కూడా ఎదుర్కొనవలసి ఉంటుంది. నివేదికల ప్రకారం.. నివేదికల ప్రకారం.. క్రమంగా రోగిని సుమారు 45 రోజులపాటు ఇన్క్యుబేషన్ పీరియడ్లో ఉంచవలసి ఉంటుంది. అఆఅ ప్రకారం, ఈ వైరస్ బారినపడి, బతికి బయటపడ్డ వారిలో దీర్ఘకాలిక దుష్ప్రభావాలు వ్యక్తిత్వపరమైన మార్పులు మూర్ఛ వంటి సమస్యలు కొనసాగే అవకాశాలు ఉండొచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (చిఊూ)యొక్క నివేదికల ప్రకారం ఈ వ్యాధిబారిన పడిన, సుమారు 20 శాతం మంది రోగులు ఇంకనూ శ్వాస సంబంధిత రుగ్మతలు, ఇతరత్రా నరాల బలహీనతలతో కూడిన పరిస్థితులను అనుభవిస్తూ జీవిస్తున్నారు. ఎలా నిర్ధారిస్తారు.. ఎలా నిర్ధారిస్తారు.. రోగుల నుండి ప్రయోగశాలకు రక్త మరియు మూత్ర నమూనాలను బదిలీ చేయడం, ప్రయోగాలు చేయడానికి తీసుకునే సమయం, అవసరమైన నమూనాల పరిమాణం, నాణ్యత, ల్యాబ్ లో టెస్టులు ఫలితాల మొదలైన అంశాల పరంగా వ్యాధినిర్ధారణ ఖచ్చితత్వం ఆధారపడి ఉంటుంది. వ్యాధి యొక్క తీవ్రమైన దశలో, రోగి వ్యక్తిగత క్లినికల్ హిస్టరీని కలిపి ఇన్ఫెక్షన్ గుర్తించడానికి ఆస్కారం ఉంది. రోగ నిర్ధారణ పరీక్షలలో శరీర ద్రవాలలో, రియల్-టైం పాలిమరేజ్ చైన్ రియాక్షన్స్ అదేవిధంగా ఎలిసా(ఇఒమాం) ద్వారా యాంటీబాడీ డిటెక్షన్ ప్రధానంగా ఉన్నాయి. పాలీమరేజ్ చైన్ రియాక్షన్ (ఖఅఖీ) ఎస్సే, ఎంజైమ్లతో సంబంధం ఉండే ఇమ్యూనోసోర్బెంట్ ఎస్సే (ఇఒమాం) మరియు సెల్ కల్చర్ ద్వారా వైరస్ ఐసోలేషన్ వంటి ఇతర పరీక్షలు కూడా వైరస్ నిర్ధారణలో సహాయం చేస్తాయి. ఎలా బయటపడాలంటే.. ఎలా బయటపడాలంటే.. నిఫా వైరస్ సోకిందా లేదా అనేది తొలి దశలో కచ్చితంగా నిర్ధారించలేం. దాని లక్షణాలు వ్యాధిపం౦మైన ఖచ్చితత్వాన్ని ఇవ్వలేవు. ఈ వ్యాధి సంక్రమణ ప్రారం భ సమయంలో అనుమానించదగినదిగా కూడా ఉండదు. క్రమ ంగా ఖచ్చితమైన రోగనిర్ధారణ, మరియు ముందస్తు ఫలితాల విషయ౦ంలో సవాళ్లను సృష్టించవచ్చు. సమర్థవంతమైన నియంత్రణా చర్యలను తీసుకోవడం ద్వారా, త్వరితగతిన ఈ వైరస్ నుండి బయటపడే అవకాశాలు మెండుగా ఉంటాయి.




# ఈ సంప్రదాయ నివారణలు పొడి చర్మాన్ని తక్షణమే తొలగిస్తాయి



పొడి చర్మం మూల కారణాన్ని అర్థం చేసుకోవడం తరచుగా సులభం కాదు. వాతావరణ మార్పు, చర్మ వృద్ధాప్యం, పొడి వాతావరణం మరియు కఠినమైన రసాయన చర్మ ఉత్పత్తులు అన్నీ పొడి చర్మాన్ని కలిగిస్తాయి. కానీ ఒక విషయం ఖచ్చితంగా ఉంది, పొడి చర్మం వల్ల కలిగే దురదను ఎవరూ ఇష్టపడరు. ప్రజలు వీలైనంత త్వరగా వాటిని వదిలించుకోవాలని కోరుకుంటున్నారు. బెస్ట్ ఎస్‌యూవీని సొంతం చేసుకునేందుకు ఇ పొడి చర్మం ఎల్లప్పుడూ తీవ్రమైన సమస్య కాదు. దీనిని సహజంగా చికిత్స చేయవచ్చు. పొడి చర్మాన్ని ఎదుర్కోవడానికి మీరు కొన్ని హోం రెమెడీస్ సహాయాన్ని పొందవచ్చు. ఈ వ్యాసంలో మీరు వాటిలో కొన్నింటి గురించి తెలుసుకోండి. ఓట్స్ ఓట్స్ మీ స్నానపు నీటికి కొద్దిగా ఓట్ మీల్ జోడించండి. లేదా పొడి మరియు దురద చర్మాన్ని వదిలించుకోవడానికి మీరు ఓట్ మీల్ క్రీములను ప్రయత్నించవచ్చు. ఒక అధ్యయనం ప్రకారం, ఓట్స్‌లో యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఉన్నాయి మరియు పొడి చర్మానికి సమర్థవంతమైన నివారణ. మీ రెగ్యులర్ షేవింగ్ క్రీమ్ తో అలసిపోయారా?ఇక్కడ ఈ 7 సూపర్ షేవింగ్ క్రీములు ఉన్నాయిమీ రెగ్యులర్ షేవింగ్ క్రీమ్ తో అలసిపోయారా?ఇక్కడ ఈ 7 సూపర్ షేవింగ్ క్రీములు ఉన్నాయి పొద్దుతిరుగుడు నూనె పొద్దుతిరుగుడు నూనె పొద్దుతిరుగుడు నూనె చర్మంలో తేమను నిలుపుకోవడంలో సహాయపడే మరొక సహజ నూనె. విటమిన్ ఇ అధికంగా ఉండే ఈ నూనె తేమను బంధిస్తుంది మరియు చర్మ కణాలలో తేమను నిలుపుకుంటుంది. పొద్దుతిరుగుడు నూనె ఆస్తమా మరియు ఆర్థరైటిస్ వంటి అనేక వ్యాధులను నివారిస్తుంది మరియు కణాలను పునరుద్ధరించడానికి కూడా సహాయపడుతుంది. గైస్! మీ కఠినమైన చర్మాన్ని మృదువుగా చేయాలనుకుంటున్నారా? ఇక్కడ కొన్ని చిట్కాలు ఉన్నాయిగైస్! మీ కఠినమైన చర్మాన్ని మృదువుగా చేయాలనుకుంటున్నారా? ఇక్కడ కొన్ని చిట్కాలు ఉన్నాయి తేనె తేనె పొడి చర్మానికి చికిత్స చేయడానికి తేనె ఒక అద్భుతమైన నివారణ. వాటిలో విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి మరియు యాంటీమైక్రోబయల్ మరియు యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటాయి మరియు నేరుగా చర్మానికి అప్లై చేయవచ్చు. మీరు తేనెను ఫేస్ మాస్క్ లాగా అప్లై చేసి గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవచ్చు. పొడి చర్మాన్ని నివారించడానికి తేనెను ఓట్స్‌తో కూడా కలపవచ్చు. ముఖంపై ఉన్న నల్లటి వలయాలను తొలగించి 10 నిమిషాల్లో తెల్లగా మారాలా? అప్పుడు ఇలా చేయండి ...ముఖంపై ఉన్న నల్లటి వలయాలను తొలగించి 10 నిమిషాల్లో తెల్లగా మారాలా? అప్పుడు ఇలా చేయండి ... కలబంద కలబంద అలోవెరా జెల్ పొడి చర్మాన్ని వదిలించుకోవడానికి సహాయపడుతుంది. చేతులు లేదా కాళ్లపై చర్మం పొడిగా ఉంటే, మీరు అలోవెరా జెల్‌ను అప్లై చేయవచ్చు. జెల్ పడుకునే ముందు అప్లై చేయవచ్చు. అవోకాడో అవోకాడో అవోకాడో మాస్క్‌లు చర్మాన్ని పోషించడానికి మరియు చైతన్యం నింపడానికి చాలా బాగుంటాయి. అవోకాడో గుజ్జును ఒక గిన్నెలో తీసుకొని అందులో ఒక టీస్పూన్ ఆలివ్ ఆయిల్ మరియు తేనె కలపండి. ఈ మిశ్రమాన్ని మీ ముఖానికి అప్లై చేసి 15 నుండి 20 నిమిషాల పాటు అలాగే ఉంచి తర్వాత కడిగేయండి. పొడి ముఖానికి ఇది ఒక ఔషధం. ఆలివ్ నూనె మరియు చక్కెర ఆలివ్ నూనె మరియు చక్కెర చనిపోయిన చర్మ కణాలను తొలగించడానికి ఆలివ్ ఆయిల్ మరియు షుగర్ స్క్రబ్‌తో చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తుంది. అర టీస్పూన్ చక్కెర మరియు 2 టీస్పూన్ల ఆలివ్ నూనె కలపండి. దీన్ని చర్మంపై మెత్తగా రుద్ది, కడిగేయండి. ఈ స్క్రబ్ పొడి చర్మాన్ని తొలగిస్తుంది మరియు సూర్యరశ్మి నుండి చర్మాన్ని రక్షిస్తుంది. కొబ్బరి నూనే కొబ్బరి నూనే కొబ్బరి నూనెలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. మెత్తగా ఉండే గుణాలు కలిగిన కొబ్బరి నూనె పొడి చర్మం కోసం కూడా బాగా పనిచేస్తుంది. ఎమోలియంట్లు చర్మ కణాల మధ్య అంతరాలను పూరిస్తాయి మరియు చర్మాన్ని హైడ్రేట్ మరియు మృదువుగా ఉంచుతాయి. మీరు రాత్రి పడుకునే ముందు పొడిబారిన చర్మంపై కొన్ని చుక్కల కొబ్బరి నూనెను అప్లై చేయవచ్చు. పెట్రోలియం జెల్లీ: పెట్రోలియం జెల్లీ: ఖనిజ నూనె అని కూడా పిలువబడే పెట్రోలియం జెల్లీని చర్మ సంరక్షణ కోసం సంవత్సరాలుగా ఉపయోగిస్తున్నారు. ఇది చర్మంపై రక్షణ పొరను సృష్టిస్తుంది మరియు చర్మం కింద తేమను బంధిస్తుంది. పెట్రోలియం జెల్లీ పొడి చర్మాన్ని నయం చేయడంలో చాలా సహాయపడుతుంది.

# వేగవంతమైన జుట్టు పెరుగుదలకు మందారం పువ్వు మరియు ఆకులను ఇలా అప్లై చేయండి

మందారం అనేది సహజమైన సమ్మేళనం, ఇది జుట్టు సమస్యలకు చికిత్స చేయడానికి చాలాకాలంగా ఇళ్లలో ఉపయోగించబడుతుంది. ఇది జుట్టు రాలడాన్ని వదిలించుకోవడానికి అద్భుతంగా పనిచేస్తుంది. విటమిన్ సి, ఫాస్పరస్, రిబోఫ్లేవిన్ మరియు కాల్షియం కలిగి ఉన్న రాగి మీ జుట్టు రాలడాన్ని నియంత్రించడంలో మరియు మీకు అందమైన జుట్టును అందించడంలో సహాయపడుతుంది.బెస్ట్ ఎస్‌యూవీని సొంతం చేసుకునేందుకు ఇక్కడ క్లిక్ చేయండిమందారం ఏ ఇంటిలోనైనా సులభంగా లభిస్తుంది. మీరు దానిని తలకు పూయడానికి దాని పువ్వు మరియు ఆకులను ఉపయోగించవచ్చు. మీరు మందపాటి మరియు ఆరోగ్యకరమైన జుట్టును లక్ష్యంగా పెట్టుకుంటే, మందారం మీకు సరైన తోడుగా ఉంటుంది. జుట్టు రాలడాన్ని నివారించడానికి, జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి మరియు అకాల బూడిదను నివారించడానికి ఆయుర్వేద నివారణలలో మందారం ఒకటి. జుట్టు సమస్యలను తొలగించడానికి మరియు జుట్టు తిరిగి పెరిగేలా చేయడానికి మందారంని ఉపయోగించే వివిధ మార్గాలను తెలుసుకోవడానికి చదవండి.జుట్టు పెరుగుదల కోసందీనికి మందారం ఆకులు మరియు పువ్వులు అవసరం. ఈ హెయిర్ ప్యాక్ చేయడానికి, కొద్దిగా మందారం ఆకులు చూర్ణం చేసి రసం పిండి వేయండి. బంగాళాదుంపలను తొక్కండి మరియు రసం పిండి వేయండి. ఈ రెండు రసాలు మిక్స్ చేసి దీన్ని జుట్టు మరియు జుట్టు మూలాలకు అప్లై చేయండి. మీరు ఈ మాస్క్‌ను క్రమం తప్పకుండా అప్లై చేస్తే, మీ జుట్టు ఖచ్చితంగా తిరిగి పెరుగుతుంది.జుట్టు బలంగా పెరగడానికి ఈ పోషకాలు అవసరంజుట్టు బలంగా పెరగడానికి ఈ పోషకాలు అవసరంజుట్టు రాలడాన్ని నివారించడానికిదీనికి కావాల్సింది మందారం పువ్వు, రోజ్‌మేరీ ఆయిల్ మరియు పెరుగు. కొన్ని పూలను తీసుకొని వాటిని 2 రోజులు ఎండలో ఆరబెట్టండి. తేమ ప్రవేశించడానికి అనుమతించవద్దు. బాగా ఎండిన తర్వాత, ఈ పువ్వును మెత్తగా రుబ్బుకోవాలి. ముసుగు సిద్ధం చేయడానికి, ఒక గిన్నె తీసుకొని మూడు టేబుల్ స్పూన్ల పెరుగు జోడించండి. దానికి 1 టేబుల్ స్పూన్ మందారం పొడిని జోడించండి. ఇప్పుడు మిశ్రమం గులాబీ రంగులోకి మారడాన్ని మీరు చూడవచ్చు. కొన్ని రోజ్‌మేరీ ఆయిల్ జోడించండి. గులాబీ రంగులోకి మారిన తర్వాత, దానిని తలకు అప్లై చేయండి.మీ జుట్టు మృదువుగా, ప్రకాశవంతంగా చేసే పెరుగు హెయిర్ ప్యాక్మీ జుట్టు మృదువుగా, ప్రకాశవంతంగా చేసే పెరుగు హెయిర్ ప్యాక్ చుండ్రుని తొలగించడానికి ఈ హెయిర్ మాస్క్ మీ తలలో దురద మరియు చుండ్రును తొలగిస్తుంది. మీకు కొన్ని మందారం ఆకులు, మెంతి మరియు రసం అవసరం. మెంతులను రాత్రిపూట నానబెట్టండి. ఉదయాన్నే దీనిని తీసుకోండి, వీటితో పాటు మందారం ఆకులను వేసి పేస్ట్‌గా రుబ్బుకోవాలి. మజ్జిగ వేసి ఆ పేస్ట్‌ని జుట్టుకు అప్లై చేయండి. ఒక గంట తరువాత, మీ జుట్టును తేలికపాటి షాంపూతో కడగాలి. మీ చుండ్రుని తొలగించడానికి వారానికి ఒకసారి దీన్ని అప్లై చేయండి.కోవిడ్ వచ్చిన తర్వాత జుట్టు రాలడానికి ప్రధాన కారణం ఇదే..కోవిడ్ వచ్చిన తర్వాత జుట్టు రాలడానికి ప్రధాన కారణం ఇదే..జుట్టులోని మురికిని తొలగించడానికిజుట్టు నుండి మురికిని తొలగించడానికి మందారం షాంపూ ఉపయోగపడుతుంది. ఇది మీ తలలలో మురికి నుండి ఉపశమనం చేస్తుంది మరియు మీ తలను చల్లబరుస్తుంది. ఇది జుట్టు యొక్క సహజ తేమను కూడా నిలుపుకుంటుంది. మందారం ఆకులు మరియు పువ్వులను ఒక గిన్నె నీటిలో ఉడకబెట్టండి. చల్లగా ఉన్నప్పుడు, రెండు టేబుల్ స్పూన్ల సముద్రపు పాచి పిండిని జోడించండి. హెర్బల్ షాంపూ మీ జుట్టు మీద అప్లై చేయడానికి సిద్ధంగా ఉంది. ఈ సహజ షాంపూతో మీ జుట్టును బాగా కడగండి.మృదువైన జుట్టు కోసం మందారంలో ఉండే అమైనో ఆమ్లాలు (కెరాటిన్) అద్భుతమైన కండీషనర్. మందారం జుట్టు కుదుళ్లను పోషిస్తుంది మరియు జుట్టును మృదువుగా చేస్తుంది. ఎనిమిది మందారం పువ్వులు లేదా మందారం పొడిని కలిపి పేస్ట్ లా తయారు చేసుకోండి. ఈ పేస్ట్‌ని తలకు మరియు జుట్టుకు అప్లై చేయండి. ఒక గంట ఆరనివ్వండి, తర్వాత గోరువెచ్చని నీటితో మీ జుట్టును మెత్తగా కడగండి.ఆరోగ్యకరమైన జుట్టు కోసంగూస్‌బెర్రీలో విటమిన్ సి, ఖనిజాలు మరియు పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది జుట్టు కుదుళ్లను చిక్కగా చేస్తుంది మరియు జుట్టు యొక్క మందం మరియు బలాన్ని పెంచుతుంది. మీరు అల్లంతో గూస్‌బెర్రీ పొడిని కలిపి హెయిర్ మాస్క్ లా అప్లై చేయవచ్చు. అల్లం పొడి మరియు గూస్‌బెర్రీ పొడిని సమాన మొత్తంలో తీసుకోండి. పొడిని నీటితో కలపండి మరియు మందపాటి పేస్ట్ లా చేయండి. ఈ పేస్ట్‌ని జుట్టు మరియు తలకు అప్లై చేయండి. 30-40 నిమిషాల తర్వాత, హెర్బల్ క్లెన్సర్‌తో జుట్టును శుభ్రం చేసుకోండి.జుట్టు చిట్లడాన్ని నివారించడానికిపొడి మరియు సరికాని కండిషనింగ్ వల్ల జుట్టు చివరలు చిట్లుతాయి. పొడి జుట్టును నివారించడానికి కొబ్బరి పాలు ఒక గొప్ప మార్గం. మందారంతో కలిపి, ఇది జుట్టును రిపేర్ చేయడానికి మరియు జుట్టు చిట్లిపోకుండా నిరోధించడానికి సహాయపడుతుంది. కుంకుమ రేకులు లేదా కుంకుమ పొడిని కొబ్బరి పాలలో చూర్ణం చేయండి. అలోవెరా జెల్, తేనె మరియు పెరుగు కలిపి చిక్కటి పేస్ట్ లా చేయండి. ఈ పేస్ట్‌ని జుట్టుకు అప్లై చేసి 25-30 నిమిషాలు అలాగే ఉంచండి. తర్వాత మీ జుట్టును తేలికపాటి క్లెన్సర్‌తో కడగాలి.



# ఆ నయా సిట్రియోన్ కారుకు ఆ రెండు కార్ల నుంచి గట్టి పోటీ.. ది బెస్ట్ కారు ఏదంటే..?




భారతదేశం ఆటోమొబైల్ మార్కెట్‌లో ఇటీవల కాలంలో బడ్జెట్ ఎన్‌యుూవీలు హాల్‌చల్ చేస్తున్నాయి. ముఖ్యంగా పది లక్షలలోపు ఎస్‌యూవీలను ప్రజలు అధికంగా ఇష్టపడడంతో చాలా కంపెనీలు తక్కువ ధరలోనే ఎస్‌యూవీలను లాంచ్ చేస్తున్నాయి. అయితే ఈ ఎస్‌యూవీల్లో మోడల్ నుంచి మోడల్‌కు అనుగుణంగా ఫీచర్లు మారుతూ ఉంటాయి. తాజాగా ఇటీవల విడుదలైన సిట్రోయోన్ బసాల్ట్‌కు ప్రధానంగా రెండు కార్లు గట్టి పోటీనిస్తున్నాయి. సిట్రోయెన్ బసాల్ట్ ఇటీవల ధర రూ. 7.99 లక్షలు ఎక్స్-షోరూమ్. బుక్ చేసుకోవడానికి అందుబాటులోకి వచ్చింది. కేవలం రూ. 11,001 కట్టి ఈ కారును బుక్ చేసుకోవచ్చు. అక్టోబరు 31 మధ్య బుకింగ్స్ చేసే కస్టమర్లకు ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుంది. ఈ నేపథ్యంలో మార్కెట్‌లో సిట్రోయోన్ బసాల్ట్ గట్టి పోటినిచ్చే కార్ల గురించి ఓ సారి తెలుసుకుందాం.

సిట్రోయెన్ బసాల్ట్

సిట్రోయెన్ బసాల్ట్ ఎస్‌యూవీ 1.2-లీటర్ పెట్రోల్ యూనిట్‌తో 80 బీహెచ్‌పీ శక్తిని, 115 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 1.2-లీటర్ టర్బో-పెట్రోల్ ఇంజన్ 109 బీహెచ్‌పీ శక్తిని, 190ఎన్ఎం మాన్యువల్, ఆటోమేటిక్ కోసం 205ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ కారు 18 కిలో మీటర్ల నుంచి నుండి 19.5 కిలో మీటర్ల మైలేజ్ ఇస్తుంది. ఈ కారు ఎల్ఈడీ ప్రొజెక్టర్ హెడ్‌ల్యాంప్‌లు, 16 అంగుళాల డైమండ్-కట్ అల్లాయ్ వీల్స్‌తో వస్తుంది. 10.5 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ వైర్‌లెస్ యాపిల్ కార్ ప్లే, ఆండ్రాయిడ్ ఆటోతో ఆకట్టుకుంటుంది. ఈ కారు ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, ఈఎస్‌సీ, పార్కింగ్ సెన్సార్‌లతో కూడిన రియర్ విజన్ కెమెరా, టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్‌తో వినియోగదారుల భద్రతకు అధిక ప్రాధాన్యతను ఇస్తుంది.

హ్యుందాయ్ క్రెటా

హ్యుందాయ్ క్రెటా కారు సిట్రోయెన్ బసాల్ట్‌కు గట్టి పోటీస్తుంది. ఈ కారు 1.5-లీటర్ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ద్వారా 144 ఎన్ఎం టార్క్‌ను 113.42 బీహెచ్‌పీ శక్తిని విడుదల చేస్తుంది, 1.5-లీటర్ టర్బో పెట్రోల్ 157.57 బీహెచ్‌పీ శక్తిని, 253 ఎన్ఎం టార్క్‌ను విడుదల చేస్తుంది. 1.5-లీటర్ డీజిల్, 2.5-లీటర్ డీజిల్ మోటారు 144 ఎన్ఎం టార్క్‌ను విడుదల చేస్తుంది. ఈ కారు పెట్రోల్ వెర్షన్ 17 కిమీ డీజిల్ వెర్షన్ 21 కిమీ మైలేజ్ ఇస్తుంది. ఆల్-బ్లాక్ థీమ్ నుంచి హై-క్వాలిటీ మెటీరియల్స్, లెథెరెట్ అప్హోల్స్టరీ ఆకట్టుకుంటుంది. లైవ్ లొకేషన్ షేరింగ్, వైర్‌లెస్ ఛార్జర్, వాయిస్-ఎనేబుల్ స్మార్ట్ పనోరమిక్ సన్‌రూఫ్‌తో పాటు ప్రీ-లోడెడ్ మ్యాప్‌లతో కూడిన 10.25-అంగుళాల టచ్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ ఈ కారుకు ప్రధాన ఆకర్షణగా ఉంటుంది.

కియా సెల్టోస్

కియా సెల్టోస్ కారు 1.5 లీటర్ పెట్రోల్, 1.5-లీటర్ డీజిల్, 1.4-లీటర్ టర్బో-పెట్రోల్ వేరియంట్ ఇంజిన్లతో అందుబాటులో ఉంటుంది. వేరియంట్‌ను బట్టి సెల్టోస్‌లో 17 కిలో మీటర్ల నుంచి 20.3 కిలోమీటర్ల మైలేజ్‌ను అందిస్తుంది. సెల్టోస్ టాప్-ఎండ్ వేరియంట్‌ల కోసం 8-స్పీకర్ బోస్ సౌండ్ సిస్టమ్‌తో పాటు 10.25-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ వంటి రిచ్ ఇన్ఫోటైన్‌మెంట్ ఫీచర్లతో కూడిన ప్రీమియం క్యాబిన్ ఆకర్షిస్తుంది. ఈ కారు క్యాబిన్‌లో 7.0-అంగుళాల ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు కూడా ఉన్నాయి. ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, ఈబీడీతో కూడిన ఏబీఎస్, 360-డిగ్రీ కెమెరా, అన్ని ఆటోమేటిక్ వేరియంట్‌లలో స్విచ్ చేసేలా డ్రైవ్ మోడ్‌లు ఆకట్టుకుంటున్నాయి.

# స్వతంత్ర భారతదేశంలో దేశ ఆర్థిక వ్యవస్థను మార్చిన మోడీ 10 కీలక నిర్ణయాలు!



2024 లోక్‌సభ ఎన్నికల్లో స్వచ్ఛమైన ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చినప్పటికీ, నరేంద్ర మోడీ వరుసగా మూడోసారి ప్రధానమంత్రి అయ్యారు. స్వతంత్ర భారతదేశంలో గత 10 సంవత్సరాల మోడీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థను పూర్తిగా మార్చే అనేక ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. నేడు దేశం ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. రానున్న కొద్ది సంవత్సరాల్లో దేశ జీడీపీ 5 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుంది. ప్రస్తుత ప్రభుత్వం 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకోలేదు. ప్రపంచ బ్యాంకు నుండి ఐఎంఎఫ్, దేశ సెంట్రల్ బ్యాంక్ వరకు, దేశం వృద్ధి 7 శాతం, అంతకంటే ఎక్కువ అంచనా వేయబడింది. అది కూడా ప్రపంచంలో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తత గరిష్ట స్థాయిలో ఉన్నప్పుడు అటువంటి వాతావరణంలో అమెరికాలో మాంద్యం ఏర్పడే అవకాశం ఉంది. అలాగే, అనేక యూరోపియన్ దేశాల వృద్ధి గణనీయంగా మందగించింది. రానున్న కొద్ది రోజుల్లో దేశ ప్రధాని మరోసారి ఎర్రకోటపై నుంచి ప్రసంగించి దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త చిత్రాన్ని అందించనున్నారు. గత 10 సంవత్సరాలలో తీసుకున్న ఆ నిర్ణయాలను ఒకసారి పరిశీలిద్దాం.

స్వతంత్ర భారతదేశంలో మోడీ తీసుకున్న 10 ముఖ్యమైన ఆర్థిక నిర్ణయాలు:

జన్ ధన్ యోజన: దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్ ధన్ యోజనను ప్రారంభించారు. దీని కింద దేశంలోని ప్రజలందరి ఖాతాలు తెరిచారు. ప్రస్తుతం కోట్లాది జన్ ధన్ ఖాతాలు తెరిచారు. ఆగస్టు 05న విడుదల చేసిన డేటా ప్రకారం, జూలై 19, 2024 వరకు దేశంలో 52.81 కోట్ల జన్ ధన్ ఖాతాలు నమోదయ్యాయి. ఇందులో బ్యాలెన్స్ రూ.2.30 లక్షల కోట్ల కంటే ఎక్కువ. విశేషమేమిటంటే వీటిలో 29 కోట్లకు పైగా ఖాతాలు మహిళలకు సంబంధించినవే కావడం గమనార్హం. గ్రామీణ ప్రాంతాలు, సెమీ అర్బన్ ప్రాంతాలలో 35 కోట్లకు పైగా ఖాతాలు తెరిచారు.

దివాలా, దివాలా కోడ్: ఈ బిల్లు 2015 సంవత్సరంలో పార్లమెంటులో ప్రవేశపెట్టబడింది. అప్పటి నుండి, దివాలా పరిష్కార కేసులలో స్థిరమైన పెరుగుదల ఉంది. వీలైనంత త్వరగా ఈ కేసులను పరిష్కరించేందుకు శాఖ కూడా ప్రయత్నించింది. ప్రభుత్వ డేటా ప్రకారం.. 2027 ఆర్థిక సంవత్సరంలో ఇటువంటి కేసులు 37 ఉన్నాయి. వాటిలో 36 మూసివేయబడ్డాయి. 2024 ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ వరకు 7058 కేసులు నమోదయ్యాయి. ఇందులో 5057 కేసులు మూసివేశారు. దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతికి ఈ చట్టం ఎంతగానో దోహదపడింది.

డీమోనిటైజేషన్: నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించేందుకు, షాడో ఎకానమీని అరికట్టేందుకు 2016 నవంబర్ 8న రూ.500, రూ.1000 నోట్లను రద్దు చేస్తున్నట్లు ప్రధాని ప్రకటించారు. అప్పటి నుండి యూపీఐ లావాదేవీలలో నిరంతర పెరుగుదల ఉంది. %చీూజ×% డేటా ప్రకారం.. యూపీఐ చెల్లింపులలో 45 శాతం పెరుగుదల ఉంది. లావాదేవీ విలువలో 35 శాతం పెరుగుదల ఉంది. ఇది మొత్తం రూ. 20.64 లక్షల కోట్లుగా మారింది. మొత్తం లావాదేవీలు రూ. 20 లక్షల కోట్లు దాటడం ఇది వరుసగా మూడో నెల. జూన్ 2024లో మొత్తం యూపీఐ లావాదేవీ విలువ రూ. 20.07 లక్షల కోట్లు. అలాగే మేలో రూ. 20.44 లక్షల కోట్లు.

జీఎస్టీ: జీఎస్టీ అనేది దేశ ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడంలో గణనీయమైన కృషి చేసిన సంస్కరణ. అదే నెలలో జీఎస్టీ ద్వారా వచ్చే ఆదాయంలో నిరంతర పెరుగుదల ఉంది. తాజా సమాచారం ప్రకారం జూలై నెల జీఎస్టీ వసూళ్లు రూ.1.82 లక్షల కోట్లు. కాగా ఏప్రిల్ నెలలో రూ.2 లక్షల కోట్లకు పైగా వసూళ్లు కనిపించాయి.

ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన: ఇది ప్రభుత్వం ప్రారంభించిన ఆరోగ్య బీమా పథకం. ప్రస్తుతం దేశంలో ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల ఆరోగ్య బీమా పథకం చాలా ముఖ్యమైనది. 2023 ఆర్థిక సంవత్సరంలో ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకున్న వారి సంఖ్య 16.7 మిలియన్లు. నవంబర్ 2024 వరకు ఉన్న డేటా ప్రకారం, 9.7 మిలియన్ల మంది ప్రయోజనం పొందారు.

పీఎం కిసాన్ పథకం: రైతులను ఆదుకునేందుకు భారత ప్రభుత్వం పీఎం కిసాన్ పథకాన్ని ప్రారంభించింది. ఆ తర్వాత డీబీటీ ద్వారా ప్రతి ఏటా రూ.2,000 చొప్పున రైతులకు 3 సమాన వాయిదాల్లో బదిలీ చేస్తారు. ఇప్పటి వరకు 17 విడతలుగా రైతులకు లక్షల కోట్ల రూపాయలను ప్రభుత్వం పంపిణీ చేసింది. జూన్‌లో 9 కోట్ల మందికి పైగా రైతులకు ప్రభుత్వం రూ.20 వేల కోట్లు విడుదల చేసింది. ఈ పథకాన్ని ప్రారంభించినప్పటి నుంచి ప్రభుత్వం రైతుల ఖాతాల్లోకి రూ.3.24 లక్షల కోట్ల వరకు విడుదల చేసింది.

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన: ప్రధానమంత్రి ఆవాస్ యోజనతో దేశంలో సరసమైన గృహాల నిర్మాణం ప్రారంభమైంది. తద్వారా దేశంలోని ప్రతి ఒక్కరికీ ఇల్లు లభిస్తుంది. ఇటీవల 2029 నాటికి 3 కోట్ల ఇళ్లు నిర్మించేందుకు బడ్జెట్‌లో ఆమోదం తెలిపిన ప్రభుత్వం.. ఇందులో గ్రామీణ ప్రాంతాల్లో 2 కోట్లు, పట్టణ ప్రాంతాల్లో కోటి ఇళ్లు నిర్మించనున్నారు. ఇందుకోసం వచ్చే ఐదేళ్లలో ప్రభుత్వం రూ.3 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేయనుంది.

పథకం: దేశంలో దేశీయ ఉత్పత్తిని పెంచడానికి, ప్రభుత్వం %ూూ×% పథకాన్ని ప్రారంభించింది. ప్రారంభంలో 14 రంగాలకు ఈ పథకాన్ని ప్రారంభించి రూ.1.97 లక్షల కోట్లు ప్రకటించారు. ఈ పథకం సెప్టెంబర్ 2023 నాటికి రూ.95,000 కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడిని సాధించింది. వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రకారం, నవంబర్ 2023 వరకు ఈ పథకాల కింద 746 దరఖాస్తులు ఆమోదం పొందాయి.

ప్రధానమంత్రి గతి శక్తి పథకం: దేశ ఆర్థిక వ్యవస్థను పెంచేందుకు ప్రభుత్వం గతి శక్తి పథకంపై కూడా కృషి చేస్తోంది. ఇది 15 ఆగస్టు 2021న ప్రారంభించబడింది. దేశంలోని మౌలిక సదుపాయాలపై పనిచేయడమే వీరి లక్ష్యం. ఈ పథకం కింద 16 మంత్రిత్వ శాఖలు కలిసి పనిచేస్తున్నాయి. దీని వల్ల దేశంలోని లక్షలాది మంది యువత ఉపాధి పొందుతున్నారు. ఈ మొత్తం పథకానికి రూ.100 లక్షల కోట్లతో మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేశారు.

అభివృద్ధి చెందిన భారతదేశం: దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని ప్రధాని లక్ష్యంగా పెట్టుకున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో దేశ జిడిపి 3.7 ట్రిలియన్ డాలర్లు, తలసరి ఆదాయం 2,578 డాలర్లు. 2027 నాటికి %+ఖూ% 5 ట్రిలియన్ డాలర్లతో, తలసరి ఆదాయం 3,365.4 డాలర్లుగా అంచనా వేయబడింది. 2047 నాటికి, దేశం జీడీపీ %వి%30 ట్రిలియన్లు, తలసరి ఆదాయం %వి%18,079.7గా ఉంటుందని అంచనా.

# హిండెన్‌బర్గ్-2 దెబ్బ.. మూకుమ్మడిగా కుప్పకూలిన అదానీ గ్రూప్ షేర్లు



న్యూఢిల్లీ, ఆగస్టు 13 : దేశీయ స్టాక్ మార్కెట్లలో అదానీ గ్రూప్ షేర్లు మరోమారు మూకుమ్మడిగా కుప్పకూలాయి. శనివారం మార్కెట్ రెగ్యులేటర్ సెబీ చైర్‌పర్సన్ మాధవి పురి బచ్ దంపతులపై అమెరికా షార్ట్-సెల్లర్ హిండెన్‌బర్గ్ రిసెర్చ్ చేసిన ఆరోపణల నేపథ్యంలో సోమవారం ఈక్విటీ మార్కెట్లు షేక్ అయ్యాయి. ఈ క్రమంలోనే ఆరంభంలో భారీ నష్టాల దిశగా సూచీలు పయనించాయి. అదానీ గ్రూప్‌నకు చెందిన 10 సంస్థల షేర్లు పెద్ద ఎత్తున క్షీణించాయి. ఫలితంగా అదానీ గ్రూప్ మార్కెట్ విలువ ఒక్కసారిగా దాదాపు రూ.1.13 లక్షల కోట్లు (13.4 బిలియన్ డాలర్లు) హరించుకుపోయింది. అయితే సమయం గడుస్తున్నకొద్దీ అటు సూచీలు, ఇటు షేర్లు తిరిగి కోలుకున్నాయి. అయినప్పటికీ మెజారిటీ షేర్లు నష్టాలకే పరిమితం కావడం గమనార్హం. అంబుజా సిమెంట్స్, అదానీ గ్రీన్ ఎనర్జీ స్వల్పంగా లాభపడ్డాయి. మిగతా 8 షేర్లు 4.14 శాతం నుంచి 0.65 శాతం మేర దిగజారాయి. దీంతో ఆయా సంస్థల్లో పెట్టుబడులు పెట్టిన మదుపరులకు రూ.22,064 కోట్ల నష్టం వాటిల్లింది. ఇక మొత్తంగా చూసినట్టైతే బీఎస్ఈలోని 11 అదానీ గ్రూప్ కంపెనీల మార్కెట్ విలువ రూ.17 లక్షల కోట్లపైనే. కాగా, సెబీ చీఫ్ మాధవి పురి, ఆమె భర్త ధవల్ బచ్.. బెర్ముడా, మారిషస్‌ల్లోని ఫండ్లలో పెట్టుబడులు పెట్టారని, అవి అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ సోదరుడు వినోద్ అదానీ కనుసన్నల్లో నడుస్తున్నవంటూ హిండెన్‌బర్గ్ ఓ 'విజిల్‌బ్లోయర్' డాక్యుమెంట్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే అదానీ గ్రూప్ అక్రమాలపై సెబీ విచారణ తూతూ మంత్రంగా సాగిందని ఆరోపించిన సంగతీ విదితమే. అయితే వీటిని ఆదివారం బచ్ దంపతులు కొట్టిపారేశారు. అదానీ గ్రూప్ సైతం వీరితో తమకెలాంటి వాణిజ్య సంబంధాల్లేవని స్పష్టం చేసింది. గత ఏడాది జనవరిలో అదానీ గ్రూప్ అక్రమాలకు పాల్పడిందంటూ హిండెన్‌బర్గ్ విడుదల చేసిన నివేదిక.. భారతీయ స్టాక్ మార్కెట్లలో అల్లకల్లోలం సృష్టించినది తెలిసిందే. అదానీ కంపెనీల మార్కెట్ విలువ 150 బిలియన్ డాలర్లకుపైగా పడిపోయింది.

భారతీయ సంస్థలపైనే గురి?

ఏడాదిన్నర క్రితం అదానీ గ్రూప్ ప్రధాన లక్ష్యంగా తొలి రిపోర్టును విడుదల చేసిన హిండెన్‌బర్గ్.. ఇప్పుడు దానికి కొనసాగింపుగా రెండో నివేదికను తెచ్చింది. ఈ నేపథ్యంలో ఈ తరహా రిపోర్టులు మరిన్ని భారతీయ సంస్థలపై రావచ్చన్న అంచనాలు ఇప్పుడు గట్టిగా వినిపిస్తున్నాయి. హిండెన్‌బర్గ్ వంటి ఇంకొందరు అమెరికా షార్ట్-సెల్లర్లు ఈ దిశగా రిసెర్చ్ చేస్తున్నారన్న అభిప్రాయాలను వారు వెల్లడిస్తుండటం సర్వత్రా ప్రాధాన్యతను సంతరించుకుంటున్నది. మొత్తానికి భారతీయ సంస్థలపైనే షార్ట్-సెల్లర్ల గురి ఉందన్నది స్పష్టంగా తెలుస్తున్నది. దీంతో బడా కార్పొరేట్ కంపెనీల్లో ప్రకంపనలు మొదలవుతున్నాయి. మార్కెట్ అక్రమాలు, డొల్ల కంపెనీలు, నిధుల గోల్‌మాల్, కేంద్ర ప్రభుత్వ పెద్దలు-ఉన్నతాధికారుల హస్తం అన్నింటిపైనా షార్ట్-సెల్లర్లు ఆరా తీస్తున్నట్టు సమాచారం.

స్వల్ప నష్టాల్లో స్టాక్ మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం స్వల్ప నష్టాల్లో ముగిశాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 56.99 పాయింట్లు పడిపోయి 79,648.92 వద్ద నిలిచింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 20.50 పాయింట్లు కోల్పోయి 24,347 వద్ద స్థిరపడింది. అయితే ఒకానొక దశలో సెన్సెక్స్ 479.78 పాయింట్లు, నిఫ్టీ 155.40 పాయింట్లు దిగజారాయి. సెన్సెక్స్ షేర్లలో అదానీ పోర్ట్స్, ఎన్టీపీసీ, పవర్ గ్రిడ్, ఎస్బీఐ, నెస్లే షేర్లు భారీ నష్టాలను చవిచూశాయి. రంగాలవారీగా యుటిలిటీస్, ఎఫ్ఎంసీజీ నిరాశపర్చాయి. ఆసియా మార్కెట్లలో కొరియా, హాంకాంగ్ లాభాల్లో, చైనా నష్టాల్లో ముగిశాయి. హిండెన్‌బర్గ్ తాజా ఆరోపణల నేపథ్యంలో అదానీ గ్రూప్ సంస్థల షేర్లలో వివిధ మ్యూచువల్ ఫండ్స్ పెట్టిన పెట్టుబడులు ప్రమాదంలో పడ్డాయన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయిప్పుడు. ముఖ్యంగా రిటైల్ మదుపరుల్లో టెన్షన్ మొదలైంది. దేశీయ స్టాక్ మార్కెట్లలో నమోదైన మొత్తం 11 అదానీ గ్రూప్ సంస్థల్లో ఎన్డీటీవీ మినహా మిగతా 10 కంపెనీల్లో మ్యూచువల్ ఫండ్స్ ద్వారా జరిగిన పెట్టుబడులు వాల్యూ రిసెర్చ్ వివరాల ప్రకారం ఈ ఏడాది జూలై ఆఖరు నాటికి రూ.41,814 కోట్లుగా ఉన్నాయి. అయితే టాప్-5 సంస్థల్లోని పెట్టుబడులే రూ.41వేల కోట్లుగా ఉండటం గమనార్హం. ఇందులో అత్యధికంగా అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ లో రూ.13,024 కోట్ల మేర ఉన్నాయి. అత్యల్పంగా సంఘీ ఇండస్ట్రీస్ రూ.5.95 కోట్లుగా ఉన్నాయి.

# సీఎన్జీ కారు వాడుతున్న వారికి అలర్ట్! ఇన్సూరెన్స్ తీసుకునేటప్పుడు ఈ తప్పులు చేయకండి..



సీఎన్జీ, ఎల్పీజీ కార్ల ఇన్సురెన్స్ విషయంలో కూడా ప్రత్యేకమైన అంశాలు పరిగణనలోకి తీసుకుంటారు. సాధారణ పెట్రోల్, డీజిల్ వాహనాల మాదిరిగా వీటి బీమీ కవరేజ్ ఉండదు. ఈ నేపథ్యంలో సీఎన్జీ లేదా ఎల్పీజీ కారుకు ఇన్సురెన్స్ తీసుకునే ముందు పరిశీలించాల్సి అంశాలు, వాటి ప్రయోజనాల వంటి కీలక అంశాలను మీకు అందిస్తున్నాం. మన దేశంలో పర్యావరణ అనుకూలమైన ఇంధన వనరులకు డిమాండ్ పెరుగుతోంది. పెట్రోల్ డీజిల్ కు బదులుగా, ఎలక్ట్రిక్, సీఎన్జీ వంటి వాహనాలు మార్కెట్లోకి వస్తున్నాయి. ముఖ్యంగా కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్(సీఎన్జీ), లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్(ఎల్పీజీ) కార్లను ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. ఇవి పెట్రోల్, డిజిల్ కు ప్రత్యామ్నాయాన్ని ఇవ్వడంతో పాటు పర్యావరణ అనుకూలమైనవి. అంతేకాక తక్కువ ఖర్చుతో కూడుకున్నవి. మరోవైపు ఈ సీఎన్జీ, ఎల్పీజీ కార్ల ఇన్సురెన్స్ విషయంలో కూడా ప్రత్యేకమైన అంశాలు పరిగణనలోకి తీసుకుంటారు. సాధారణ పెట్రోల్, డీజిల్ వాహనాల మాదిరిగా వీటి బీమీ కవరేజ్ ఉండదు. ఈ నేపథ్యంలో సీఎన్జీ లేదా ఎల్పీజీ కారుకు ఇన్సురెన్స్ తీసుకునే ముందు పరిశీలించాల్సి అంశాలు, వాటి ప్రయోజనాల వంటి కీలక అంశాలను మీకు అందిస్తున్నాం. మన దేశంలో సీఎన్జీ లేదా ఎల్పీజీ కారుకు బీమా చేసేటప్పుడు, అనేక రకాల కవరేజీలు మనకు అందుబాటులో ఉంటాయి. అవి థర్డ్ పార్టీ బీమా, కాంప్రిహెన్సివ్ బీమా, ఓన్ డ్యామేజ్(ఓడీ) బీమా. వీటికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం. భారతదేశంలో మోటారు వాహన చట్టం, 1988 ప్రకారం థర్డ్-పార్టీ లయబిలిటీ బీమా తప్పనిసరి. ఇది ప్రమాదంలో మూడో పక్షాలకు కలిగే నష్టాలు లేదా గాయాలను కవర్ చేస్తుంది. ప్రాథమిక రక్షణ: ఈ బీమా ప్రాథమిక రక్షణను అందిస్తుంది కానీ మీ వాహనానికి లేదా డ్రైవర్కు జరిగిన గాయానికి సంబంధించిన నష్టాలను కవర్ చేయదు. పూర్తి కవరేజ్: ప్రమాదాలు, దొంగతనం, అగ్నిప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా మీ కారుకు థర్డ్-పార్టీ బాధ్యతలు, నష్టాలు రెండింటినీ సమగ్ర బీమా కవర్ చేస్తుంది. సీఎన్జీ, ఎల్పీజీ కిట్ : సీఎన్జీ లేదా ఎల్పీజీ వాహనాల్లో సంబంధిత భాగాల కోసం పాలసీ స్పష్టంగా కవరేజీని కలిగి ఉందని నిర్ధారించుకోండి. దీనికి అదనపు ప్రీమియం అవసరం కావచ్చు. కానీ పూర్తి రక్షణ కోసం ఇది అవసరం. ఓన్ డ్యామేజ్ ఇన్సురెన్స్ అనేది ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు లేదా ప్రకృతి వైపరీత్యాల కారణంగా మీ కారుకు జరిగే నష్టాలను కవర్ చేస్తుంది. కారులో మీ పెట్టుబడిని రక్షించడానికి ఇది చాలా కీలకం. యాడ్-ఆన్ కవరేజ్: మెరుగైన రక్షణ కోసం తరుగుదల కవర్, ఇంజిన్ ప్రొటెక్షన్, రోడ్సైడ్ అసిస్టెన్స్ వంటి యాడ్-ఆన్లను పరిగణించండి.




# ఇంత తక్కువ సమయంలో ఇలాంటి అవకాశం వస్తుందనుకోలేదు!



హిందీలో 'బాలికా వధూ' సీరియల్‌తో పాపులర్ అయింది. 'ఉయ్యాల జంపాల' చిత్రంతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది అవికాగోర్. హిందీ, తెలుగుతోపాటు, విదేశాల్లోనూ ఫేమ్ సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం హీరోయిన్‌గా వరుస సినిమాల్లో నటిస్తున్నారు. ఇటీవల ఆమె ప్రధాని నరేంద్రమోదీ నివాసంలో ఏర్పాటు చేసిన ఓ విందులో పాల్గొన్నారు. వియత్నాం ప్రధాని ఫామ్ మిన్ చిన్ కోసం ప్రధాని మోదీ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఇండియన్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇండస్ట్రీ ప్రాతినిధ్యం వహిస్తూ ఆమె హాజరయ్యారు. ఆగస్టు మొదటి వారంలో జరిగిన ఈ కార్యక్రమం గురించి తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ వేడుకలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అవికా మాట్లాడుతూ "ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తూ మొదట ఫోన్ వచ్చింది. అది ఫేక్ అనుకున్నా. తర్వాత వచ్చిన మెయిల్ చూసి ఆశ్చర్యపోయా. భయం వేసింది. షూటింగ్స్ ఉన్నాయని చెప్పి తప్పించుకుందామనుకున్నా. ఇలాంటి అవకాశం చాలా తక్కువ మందికి వస్తుందని నాన్న చెప్పడంతో ధైర్యంగా అనిపించింది. ఆ కార్యక్రమంలో పాల్గొన్నా. చాలా గర్వంగా ఉంది. నటిగా నేను సరైన దారిలో వెళ్తున్నానని అర్థమైంది. మరెన్నో ప్రాజెక్టుల్లో యాక్ట్ చ్టేసందుకు కావాల్సిన ఆత్మ విశ్వాసాన్ని అందించింది. నా జీవితంలో ఇంత త్వరగా ఇలాంటి ఆహ్వానం అందుకుంటానని ఎప్పుడూ ఊహించలేదు. నా దేశం, ఇక్కడి వినోద రంగం గొప్పతనం గురించి ప్రపంచానికి చాటి చెప్పాలనుకున్నా. ఇంత త్వరగా ఈ రోజు వస్తుందనుకోలేదు. మాది గుజరాత్ కావడంతో ప్రధాని మోదీతో గుజరాతీలో మాట్లాడా. ఆయన హ్యాపీగా ఫీలయ్యారు. తమ దేశంలో నాకెంతో మంది అభిమానులున్నారని.. నన్ను గుర్తుపట్టానని వియాత్నం ప్రధాని చెప్పారు. ఆ మాటలు నాలో సంతోషాన్ని పెంచాయి" అని అవికాగోర్ తెలిపారు. అవికాగోర్ నటిగానే కాకుండా నిర్మాతగానూ వ్యవహరిస్తున్నారు. దర్శకురాలిగా మారేందుకు న్యూయార్క్‌లో మూడు సంవత్సరాలు స్క్రీన్ ప్లే రచనలో శిక్షణ కూడా పొందారు. గతేడాది 'వధువు', 'మ్యాన్షన్ 24' సిరీస్‌లతో అలరించారు. ఆమె నటించిన రీసెంట్ మూవీ 'బ్లడీ ఇష్క్'. విక్రమ్ భట్ దర్శకత్వం వహించారు. ఇటీవల విడుదలైంది.

# "తంగలాన్" అన్ని ఎమోషన్స్ ఉన్న ఒక గుడ్ మూవీ – హీరో చియాన్ విక్రమ్



చియాన్ విక్రమ్ హీరోగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ మూవీ "తంగలాన్". ఈ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందిస్తున్నారు. నీలమ్ ప్రొడక్షన్స్ తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. "తంగలాన్" సినిమాలో పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో యదార్థ ఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందింది. "తంగలాన్" సినిమా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల 15న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. తెలుగులో ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ రిలీజ్ చేస్తోంది. ఈ రోజు విజయవాడలో "తంగలాన్" చిత్ర ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో విక్రమ్ మాట్లాడుతూ – మా "తంగలాన్" మూవీ ప్రమోషన్ కోసం విజయవాడ రావడం హ్యాపీగా ఉంది. బాబాయ్ హోటల్ లో ఫుడ్ చాలా టేస్టీగా ఉంది. వీవీఐటీ కాలేజ్ విజిట్ చేశాం. అక్కడ స్టూడెంట్స్ ఎనర్జీ సర్ ప్రైజ్ చేసింది. తెలుగు ఆడియెన్స్ మంచి సినిమాకు ఎంతగా సపోర్ట్ చేస్తారో నాకు తెలుసు. నా 'అపరిచితుడు' సినిమా దేశంలోనే విజయవాడలో అత్యధిక రోజులు ఆడింది. మీ అందరికీ థ్యాంక్స్ చెబుతున్నా. ఇదొక బ్యూటిఫుల్ అడ్వెంచరస్ మూవీ. డైరెక్టర్ రంజిత్ ఈ సినిమాను అందంగా రూపొందించాడు. తంగలాన్ ఒక మంచి సినిమా. మీరంతా ఎప్పుడెప్పుడు ఈ సినిమాను చూసి మీ రెస్పాన్స్ ఇస్తారా అని వెయిట్ చేస్తున్నాను. నా ఫేవరేట్ డైరెక్టర్ పా రంజిత్ గారితో ఈ మూవీ చేశాను. ప్రేక్షకులందరికీ నచ్చేలా అన్ని ఎమోషన్స్ తో రంజిత్ గారు ఈ సినిమాను తెరకెక్కించారు. ఒక కొత్త వరల్డ్ లోకి మిమ్మల్ని "తంగలాన్" సినిమా తీసుకెళ్తుంది. ఆగస్టు 15న తప్పకుండా థియేటర్స్ లో చూడండి. అన్నారు. హాలీవుడ్ నటుడు డేనియల్ మాట్లాడుతూ – 'తంగలాన్' మూవీలో నేనొక ఇంపార్టెంట్ రోల్ చేస్తున్నాను. గ్రే షేడ్స్ ఉన్న క్యారెక్టర్ నాది. ఈ చిత్రంలో విక్రమ్ తో కలిసి నటించడం హ్యాపీగా ఉంది. పా రంజిత్ అమేజింగ్ డైరెక్టర్. నన్ను ఈ మూవీలోకి తీసుకొచ్చిన నిర్మాత జ్ఞానవేల్ రాజాకు థ్యాంక్స్. థియేటర్స్ లో తప్పకుండా చూడండి. అన్నారు. హీరోయిన్ మాళవిక మోహనన్ మాట్లాడుతూ – 'తంగలాన్' ప్రమోషన్ కోసం విజయవాడ రావడం సంతోషంగా ఉంది. బ్యూటిఫుల్ ప్లేస్ ఇది. ఇక్కడ బాబాయ్ హోటల్ లో ఫుడ్ టేస్ట్ చేశాం. చాలా బాగుంది. మీ అందరు మా మూవీ టీమ్ పై చూపిస్తున్న లవ్ కు థ్యాంక్స్. 'తంగలాన్' లో 'ఆరతి' అనే క్యారెక్టర్ చేశాను. నా కెరీర్ లో చేసిన ది బెస్ట్ రోల్ ఇది. ఈ పాత్రలో నటించేందుకు చాలా కష్టపడ్డాను. ఇలాంటి ఒక గొప్ప మూవీలో నటించడం సంతోషంగా ఉంది. అన్నారు. నిర్మాత ధనుంజయన్ మాట్లాడుతూ 'తంగలాన్' సినిమా నుంచి మీరు ఇప్పటిదాకా చూసిన టీజర్, ట్రైలర్ కొంత మాత్రమే. సినిమాలో చాలా మెస్మరైజింగ్ కంటెంట్ ఉంది. ఛియాన్ విక్రమ్ అద్భుతమైన పర్ ఫార్మెన్స్ మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. ఆయన ఈ క్యారెక్టర్ లో ఎలా నటించారని మీరు ఆశ్చర్యపోతారు. అంత డెడికేషన్‌తో విక్రమ్ నటించారు.'తంగలాన్' సినిమాను మా టీమ్ తో పాటు ప్రేక్షకులకు మెమొరబుల్ మూవీ అవుతుంది. తప్పకుండా థియేటర్‌లో చూసి ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నా' అని అన్నారు. నటీనటులు – చియాన్ విక్రమ్, మాళవిక మోహనన్, పార్వతీ తిరువోతు, పశుపతి, హరికృష్ణన్, అన్బు దురై తదితరులు

# 'ఈగల్' బ్యూటీ గ్లామర్ డోస్ పెంచిందా..!




ఈ మాయ పేరేమిటో సినిమాతో హీరోయిన్ గా తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన ముద్దుగుమ్మ కావ్య థాపర్. మొదటి సినిమా తో పెద్దగా గుర్తింపు రాకున్నా కూడా ప్రయత్నాలు ఆపలేదు. తమిళంలో ఈమె సినిమాలు వరుసగా చేస్తూ వచ్చింది. తెలుగు లో మరోసారి కావ్య థాపర్ కి ఏక్ మినీ కథ సినిమాలో నటించే అవకాశం దక్కింది. ఆ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకోవడం ద్వారా ఇండస్ట్రీ గుర్తింపు దక్కించుకుంది. అయితే ఆ సినిమా ఓటీటీ సినిమా అవ్వడం వల్ల రావాల్సిన ఆఫర్లు ఈ అమ్మడికి రాలేదు అనేది సినీ విశ్లేషకులు మరియు ఆమె సన్నిహితుల మాట. రవితేజ కు జోడీగా ఈగల్ సినిమాలో నటించే అవకాశంను ఈ అమ్మడు దక్కించుకుంది. తక్కువ సమయంలోనే టాలీవుడ్ లో పెద్ద హీరోతో నటించింది అనుకుంటున్న సమయంలోనే ఆ సినిమా ఫ్లాప్ అవ్వడంతో కాస్త నిరుత్సాహం కు గురి అయ్యింది. ఆ సినిమా తర్వాత టాలీవుడ్ లో ఆఫర్లు వస్తాయో లేదో అనుకుంటున్న సమయంలో అనూహ్యంగా డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాధ్ దర్శకత్వంలో డబుల్ ఇస్మార్ట్ సినిమాలో రామ్ కు జోడీగా నటించే అవకాశాన్ని దక్కించుకున్నాడు. త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న డబుల్ ఇస్మార్ట్ సినిమాపై కావ్య థాపర్ ఆశలు పెట్టుకుని ఎదురు చూస్తోంది. మిడిల్ క్లాస్ లవ్ చిత్రంతో హిందీలో అడుగు పెట్టిన ఈ అమ్మడికి ఆశించిన స్థాయిలో విజయం దక్కలేదు. కానీ తమిళంలో మాత్రం ఈ అమ్మడు పిచ్చైక్కారన్ 2 సినిమాతో మంచి విజయాన్ని సొంతం చేసుకుని అక్కడ వరుసగా ఆఫర్లు సొంతం చేసుకుంటుంది. టాలీవుడ్ మరియు కోలీవుడ్ లో సమాంతరంగా సినిమాలు చేస్తున్న కావ్య థాపర్ కి ముందు ముందు భారీ ఆఫర్లు తలుపు తట్టే అవకాశాలు ఉన్నాయని సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఈమె డబుల్ ఇస్మార్ట్ ఫలితం పైనే అంతా ఆధారపడి ఉంటుంది అనే అభిప్రాయం ను నెటిజన్స్ వ్యక్తం చేస్తున్నారు. సినిమాల ఫలితం తో సంబంధం లేకుండా సోషల్ మీడియాలో రెగ్యులర్ గా ఫోటోలను షేర్ చేయడం ద్వారా తన ఫాలోవర్స్ సంఖ్య ను భారీగా పెంచుకుంటూ ఉంటుంది. తాజాగా ఈమె షేర్ చేసిన ఫోటోలను చూస్తే కావ్యా థాపర్ ఈ మధ్య కాలంలో గ్లామర్ డోస్ పెంచిందే అన్నట్లుగా కామెంట్స్ వస్తున్నాయి. వైట్ షర్ట్ ధరించి పై బటన్స్ ను తొలగించి, కవ్వించే చూపులతో నెటిజన్స్ చూపు తిప్పుకోనివ్వని అందం కావ్య థాపర్ అందం అనిపిస్తుంది. ఈ స్థాయి లో అందంగా ఉన్న కావ్య థాపర్ కి మరిన్ని సినిమాల్లో ఆఫర్లు రావాలి, స్టార్ హీరోయిన్ పీస్ అంటూ నెటిజన్స్ ఈ ఫోటోలకు తెగ కామెంట్స్ చేస్తున్నారు.

# స్టార్ హీరో గోపీచంద్, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ శ్రీను వైట్ల చేతుల మీదుగా "ధూం ధాం" సినిమా టీజర్ విడుదల,సెప్టెంబర్ 13న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న మూవీ




చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "ధూం ధాం". సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్ పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. "ధూం ధాం" సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా దర్శకుడు సాయి కిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. ఈ సినిమా సెప్టెంబర్ 13న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు "ధూం ధాం" సినిమా టీజర్ ను స్టార్ హీరో గోపీచంద్, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ శ్రీను వైట్ల చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ డైరెక్టర్ శ్రీను వైట్ల మాట్లాడుతూ – "ధూం ధాం" సినిమా టీజర్ చాలా బాగుంది. చాలా కలర్ ఫుల్ గా కనిపిస్తోంది. "ధూం ధాం" సినిమాకు పనిచేసిన టీమ్ లో చాలా మంది నాకు దగ్గరి వాళ్లు. గోపీ మోహన్ నాతో ఎంతగా ట్రావెల్ చేశాడో మీకు తెలుసు. ఆయన మంచి సెన్సబుల్ రైటర్. ఈ సినిమాకు మంచి స్టోరీ స్క్రీన్ ప్లే చేశారు. డైరెక్టర్ సాయి కిషోర్ నా దగ్గర డైరెక్షన్ డిపార్ట్ మెంట్ లో దుబాయ్ శీను నుంచి బాద్ షా మూవీ వరకు వర్క్ చేశాడు. ప్యాషన్, డెడికేషన్ ఉన్న డైరెక్టర్. నిర్మాత రామ్ కుమార్ గారు నాకు మంచి మిత్రులు. ఆయన విదేశాల్లో ఉండి సినిమా మీద ప్యాషన్ తో ఇండస్ట్రీకి వచ్చారు. వాళ్ల అబ్బాయితో ఫస్ట్ ర్యాంక్ రాజు వంటి మూవీస్ చేశారు. "ధూం ధాం" సినిమా భారీ బడ్జెట్ తో లావిష్ గా నిర్మించారు. విదేశాల్లో షూటింగ్స్ చేశారు. ఈ సినిమా రామ్ కుమార్ గారికి, హీరో చేతన్ కృష్ణకు మంచి సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నా. అన్నారు. హీరో గోపీచంద్ మాట్లాడుతూ – "ధూం ధాం" సినిమా టీజర్ ఆకట్టుకునేలా ఉంది. మంచి సాంగ్స్ ఉన్నాయి. శ్రీను వైట్ల గారి ద్వారా నాకు రామ్ కుమార్ గారు పరిచయం అయ్యారు. ఆయన మంచి ప్రొడ్యూసర్. డైరక్టర్ సాయి నాకు ఎప్పటినుంచో తెలుసు. డెడికేషన్ ఉన్న పర్సన్. ఈ సినిమాకు స్టోరీ స్క్రీన్ ప్లే చేసిన గోపీ మోహన్ సెన్సబుల్ రైటర్. నాతో లౌక్యం సినిమా నుంచి వర్క్ చేస్తున్నారు. సెప్టెంబర్ 13న "ధూం ధాం" సినిమాను రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమా సక్సెస్ అయ్యి రామ్ కుమార్ గారికి, సాయికి, చేతన్ కృష్ణకు మంచి పేరు తీసుకురావాలి. రామ్ కుమార్ గారు నిర్మాతగా మరిన్ని మూవీస్ చేయాలని కోరుకుంటున్నా. అన్నారు. డైరెక్టర్ సాయికిశోర్ మచ్చా మాట్లాడుతూ – "ధూం ధాం" సినిమా టీజర్ లాంఛ్ చేసిన హీరో గోపీచంద్ గారికి, మా శ్రీను వైట్ల గారికి థ్యాంక్స్ చెబుతున్నా. మా మూవీలో మంచి మ్యూజిక్ ఇచ్చిన గోపీ సుందర్, పాటలు రాసిన రామజోగయ్య శాస్త్రి గారికి థ్యాంక్స్. అలాగే మా ప్రొడ్యూసర్ రామ్ కుమార్ గారు, ఈ సినిమాకు వర్క్ చేసిన టీమ్ అంతా నాకు మంచి సపోర్ట్ ఇచ్చారు. మేమంతా ఒక మంచి మూవీ చేశాం. సెప్టెంబర్ 13న మీ ముందుకు రాబోతున్నాం. మీరు ఆదరిస్తారని కోరుకుంటున్నా. అన్నారు. నిర్మాత ఎంఎస్ రామ్ కుమార్ మాట్లాడుతూ – మా "ధూం ధాం" సినిమా టీజర్ ను హీరో గోపీచంద్, డైరెక్టర్ శ్రీను వైట్ల గారి చేతుల మీదుగా రిలీజ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. ఇండస్ట్రీలో నాకు ఉన్న మిత్రుల్లో గోపీచంద్ గారు ముఖ్యులు. తన గైడెన్స్ మాకు ఇస్తుంటారు. ఈ సినిమాను డైరెక్టర్ సాయి అందరికీ నచ్చేలా రూపొందించాడు. ప్రతి చిన్న విషయంలో జాగ్రత్తలు తీసుకుని పర్ఫెక్ట్ గా తెరకెక్కించాడు. గోపీ మోహన్ గారి కథ, స్క్రీన్ ప్లే ఆకట్టుకుంటాయి. గిరి. "ధూం ధాం" మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్ మూవీ. సెప్టెంబర్ 13న మా మూవీని థియేటర్స్ లోకి తీసుకొస్తున్నాం. మీరంతా సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాం. అన్నారు. స్టోరీ, స్క్రీన్ ప్లే రైటర్ గోపీ మోహన్ మాట్లాడుతూ– "ధూం ధాం" సినిమా టీజర్ ను హీరో గోపీచంద్ గారు, డైరక్టర్ శ్రీను వైట్ల గారు రిలీజ్ చేయడం సంతోషంగా ఉంది. గోపీచంద్ గారి హ్యాండ్ మంచిది. ఆయనతో లౌక్యం అనే సూపర్ హిట్ సినిమాకు వర్క్ చేశాను. ఈ సినిమా కూడా లౌక్యంలాగే మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్ అవుతుంది. "ధూం ధాం" మంచి విజయం సాధిస్తుందని నమ్ముతున్నాం. అన్నారు. నటుడు వినయ్ వర్మ మాట్లాడుతూ – "ధూం ధాం" సినిమాలో నటించే అవకాశం గోపీ మోహన్ గారి ద్వారా వచ్చింది. ఈ సినిమాలో హీరోయిన్ ఫాదర్ గా నటిస్తున్నాను. మీ అందరికీ నచ్చేలా సినిమా ఉంటుంది. అన్నారు.

# టెలివిజన్ బ్యూటీ గ్లామర్ డోస్.. రెండు కళ్ళు సరిపోవేమో..



టెలివిజన్ ప్రపంచంలో కొంత మంది నటీమణులు తమ గ్లామర్‌తో ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకున్నారు. ఆ లిస్ట్‌లో జ్యోతి రాయ్ కూడా ముందున్నా పేరు. టెలివిజన్ ప్రపంచంలో 'జగతి' పాత్ర ద్వారా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన జ్యోతి రాయ్, ప్రస్తుతం సోషల్ మీడియాలో తన గ్లామర్ ఫోటోలతో సంచలనం సృష్టిస్తుంది. జ్యోతి ఇటీవల సుకు పూర్వాజ్ అనే దర్శకుడితో ప్రేమ వివాహం చేసుకొని తన పేరును జ్యోతి పూర్వాజ్‌గా మార్చుకున్న విషయం తెలిసిందే. తన కొత్త పేరు, కొత్త లుక్‌తో ఆమె మరింత ఆకట్టుకుంటోంది. ఇటీవల, ఆమె మినీ డ్రెస్సులో పోస్ట్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అయ్యాయి. టాటూ అందాలు చూసేందుకు రెండు కళ్ళు సరిపోవడం లేదని ఫాలోవర్స్ పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. ఈ కొత్త లుక్ లో ఆమె మరింత అందంగా మెరుస్తున్నట్లు పలువురు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. జ్యోతి కెరీర్ విషయానికి వస్తే, 'గుప్పెడంత మనసు' సీరియల్ ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఆమె, తరువాత సోషల్ మీడియా ద్వారా యూత్‌ను ఆకర్షించింది. జ్యోతి, తన భర్త సుకు పూర్వాజ్‌తో కలిసి ప్రముఖ చిత్ర దర్శకుడు రూపొందిస్తున్న 'ఏ మాస్టర్ పీస్' చిత్రంలో ఒక ముఖ్యమైన పాత్రలో నటిస్తోంది. ఈ చిత్రం విజయవంతమైతే, జ్యోతి కెరీర్‌కు కొత్త ఒరవడి తీసుకురావచ్చు. ప్రస్తుతం, ఆమె వెబ్ సిరీస్‌లు, సినిమాలతో బిజీగా ఉన్నా, తన గ్లామర్‌తో కూడా ప్రేక్షకులను ఆకర్షించడంలో ముందంజలో ఉంది. భవిష్యత్తులో హీరోయిన్‌గా స్థిరపడాలన్న లక్ష్యంతో ఈ సుందరి కృషి చేస్తోంది. మరి భవిష్యత్తులో ఆమెకు ఎలాంటి అవకాశాలు అందుతాయో చూడాలి.

# మరణించిన వారు మళ్ళీ జన్మిస్తారా? పాయింట్‌తో 'డిమాంటి కాలనీ-2'



మరణించిన వారు మళ్ళీ జన్మిస్తారా? అనే పాయింట్‌ను ఆధారంగా చేసుకుని 'డిమాంటి కాలనీ-2' సినిమా తీశామని ఆ చిత్ర దర్శకుడు అజయ్ జ్ఞానముత్తు అన్నారు. అరుళ్ నిధి, ప్రియా భవానీ శంకర్ హీరోహీరోయిన్లుగా నటించగా, అరుణ్‌పాండ్యన్, మీనాక్షి గోవిందరాజన్, అర్చన, ముత్తుకుమార్ తదితరులు ఇతర పాత్రలు పోషించారు. శ్యామ్ సీఎస్ సంగీతం అందించిన ఈ చిత్రాన్ని నిర్మాతలు బాబీ బాలచంద్రన్, విజయసుబ్రమణియన్, ఆర్‌సీ రాజ్‌కుమార్ సంయుక్తంగా నిర్మించారు. ఈ నెల 15న ఈ చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర బృందం తాజాగా మీడియాతో ముచ్చటించింది. దర్శకుడు అజయ్ జ్ఞానముత్తు మాట్లాడుతూ, 'ఇది 2015లో వచ్చిన హార్రర్ డ్రామా 'డీమాంటి కాలనీ'కి సీక్వెల్. తొలి భాగంలో అందులోని వారంతా చనిపోతారు. ఆ క్లైమాక్స్‌లో వదిలేసిన చిన్న పాయింట్ ఆధారంగా చేసుకుని ఈ సినిమా రూపొందించాం. చనిపోయిన మనసుషులు మళ్ళీ జన్మిస్తారా? అన్నది ప్రధాన పాయింట్. తొలిభాగం స్టోరీకి ముందు ప్రీ సీక్వెల్ ఉంటుంది. దానికి, ఇపుడు రెండో భాగానికి లింక్ చేస్తూ ఈ సీక్వెల్ కొనసాగుతుంది' అన్నారు. హీరో అరుళ్‌నిధి మాట్లాడుతూ, 'ఇందులోని దెయ్యం సినిమాల్లో ఇప్పటివరకు చూసిన దెయ్యంలా ఉండదు. కొత్త అనుభూతిని కలిగించే దెయ్యం. ఎంతో భయానకంగా సీట్ ఎడ్జ్ థ్రిల్లింగ్‌గా స్క్రీన్‌ప్లే కొనసాగుతుంది' అన్నారు. హీరోయిన్ ప్రియా భవానీ శంకర్ మాట్లాడుతూ, 'ఈ సినిమాలో నాకు అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు. సినిమా చాలా బాగావచ్చింది. మీడియా సపోర్ట్ చేయాలని' అన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ, 'ఈ నెల 15న తమిళనాడులో 300కు పైగా స్క్రీన్లలో రెడ్ జెయింట్ మూవీస్, అమెరికా, మలేసియా, సింగపూర్ తదితర దేశాల్లో టెంట్‌కొట్టాయ్ రిలీజ్ చేస్తుంది' అని తెలిపారు.

# కవిత నెక్స్ట్ స్టెప్ ఏంటీ



**హైదరాబాద్ :** ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఈఏడాది మార్చి 15న అరెస్ట్ అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ తనయ ఐదు నెలలుగా జైల్లోనే ఉన్నారు. ఆమె బెయిల్ కోసం అనేక కారణాలతో వేసిన పిటిషన్లను ఇటు రవూస్ అవెన్యూ కోర్టు.. అటు ఢిల్లీ హైకోర్టు తిరస్కరించాయి. దర్యాప్తు సంస్థలు బెయిల్ ఇవ్వకూడదని వాదిస్తున్నాయి. దీంతో ఆమె ఇప్పటి వరకు చేసిన బెయిల్ ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. తాజాగా ఆమె ఢిల్లీ మద్యం కేసులో ఈడీ, సీబీఐ దాఖలు చేసిన కేసుల్లో తనకు బెయిల్ ఇవ్వాలంటూ కల్వకుంట్ల కవిత సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాకు బెయిల్ రావడంతో కల్వకుంట్ల కవిత కూడా తనకు బెయిల్ వస్తుందన్న నమ్మకంతో ఉన్నారు. కానీ సర్వోన్నత న్యాయస్థానంలో కూడా ఆమెకు నిరాశే ఎదురైంది. మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు జస్టిస్ గవాయి, జస్టిస్ విశ్వనాథన్ ధర్మాసనం నిరాకరించింది. ఎమ్మెల్సీ కవిత తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారుఓ ప్రజాప్రతినిధిగా, మహిళ అయిన కవితను ఇంకెంత కాలం జైల్లో ఉంచుతారు అంటూ రోహత్గీ వాదనలు వినిపించారు. ఈ కేసులో ఇప్పటికే బెయిల్ పొందిన మనీశ్ సిసోడియా, కేజ్రీవాల్ కేసులను ఉదహరించారు. అయితే, రోహత్గీ వాదనల సందర్భంగాం కేసు పెట్టిన ఈడీ, సీబీఐలకు తాము నోటీసులు జారీ చేస్తామని జస్టిస్ గవాయి స్పష్టంగా చేశారు. దీంతో కనీసం మధ్యంతర బెయిల్ అయినా ఇవ్వండి అని కవిత లాయర్ రోహత్గీ ధర్మాసనానికి విజ్ఞప్తి చేశారు. ఇందుకు జస్టిస్ గవాయి నిరాకరించారు. వారి అభిప్రాయాలను వెల్లడించిన తర్వాతే వాదనలు వింటామని తెలిపారు. అప్పటి వరకు మధ్యంతర బెయిల్ ఇవ్వలేమని స్పష్టం చేశారు. తదుపరి విచారణను ఆగస్టు 20వ తేదీకి వాయిదా వేశారు. ఈ లోపు అఫిడవిట్ ఫైల్ చేయాలని ఈడీ, సీబీఐలకు ఆదేశాలు జారీ చేశారు.ఇదిలా ఉంటే.. ఇప్పటికే కవిత రవూస్ అవెన్యూ కోర్టును, ఢిల్లీ హైకోర్టును పలుమార్లు బెయిల్ కోసం ఆశ్రయించారు. దర్యాప్తు సంస్థలు బెయిల్ ఇవ్వొద్దని వాదించాయి. ఈ స్కాంలో కవితే కీ పిన్ అని, ఆమె సాధారణ వ్యక్తి కాదని, బయటకు వస్తే సాక్షాలు తారుమారు చేస్తారని తెలిపాయి. ఇప్పటికే మద్యం పాలసీ కేసులో కవిత సాక్ష్యాలను ధ్వంసం చేయడంతోపాటు సాక్షులను ప్రభావితం చేయడానికి ప్రయత్నించారని విన్నవించాయి. మహిళ అనే కారణంగా బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేస్తారని, అత్యంత ప్రభావం చూపే వ్యక్తిగా కవితను దర్యాప్తు సంస్థలు పేర్కొన్నాయి. దర్యాప్తు సంస్థల వాదనలతో కోర్టులు ఏకీభవించాయి. దీంతో బెయిల్ పిటిషన్లను తిరస్కరించాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఆరోపణలు ఎదుర్కొంటూ భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు. ప్రస్తుతం ఆమె ఢిల్లీలో తీహార్ జైల్లో శిక్ష అనుభవిస్తున్నారు. దాదాపు 5 నెలల నుంచి ఆమె జైల్లోనే ఉంటున్నారు. ఈ క్రమంలో బెయిల్ కోసం ఆమె చేయని ప్రయత్నాలు అంటూ లేదు. తాజాగా సోమవారం కూడా సుప్రీంకోర్టులో బెయిల్ కు సంబంధించి కవితకు మరోసారి చుక్కెదురైంది. మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు జస్టిస్ గవాయి, జస్టిస్ విశ్వనాథన్ ధర్మాసనం ఒప్పుకోలేదు. కవిత తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. " కవిత ఒక మహిళా ప్రజా ప్రతినిధి. ఎమ్మెల్సీగా ఉన్నారు. విచారణ పేరుతో ఆమెను ఇంకెంతకాలం జైల్లో ఉంచుతారు. ఇప్పటికే ఈ కేసులో మనీష్ సిసోడియా, అరవింద్ కేజ్రీవాల్ కు ఊరట లభించింది. వారికి బెయిల్ మంజూరయింది. కవితకు కూడా బెయిల్ మంజూరు చేయాలని" రోహత్గీ వాదించారు.రోహత్గీ వాదనల సమయంలోనే ఈడీ, సీబీఐ లకు నోటీసులు జారీ చేస్తామని జస్టిస్ గవాయి పేర్కొనడం విశేషం. ఇదే క్రమంలో కనీసం మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత తరఫు లాయర్ రోహత్గీ న్యాయస్థానాన్ని విన్నవించారు. ఇందుకు గవాయి ఒప్పుకోలేదు. వారు అభిప్రాయాలను వెల్లడించిన తర్వాతే.. వాదనలు వింటామని.. అప్పటివరకు ఆమెకు మధ్యంతర బెయిల్ ఇవ్వలేదని స్పష్టం చేశారు. తదుపరి విచారణను ఆగస్టు 20 కి వాయిదా వేస్తూ ధర్మాసనం నిర్ణయం తీసుకుంది. ఈలోపు అఫిడవిట్ ఫైల్ చేయాలని ఈడీ, సీబీఐ కి ఆదేశాలు జారీ చేసింది. ఇక కవిత ఇప్పటికే దిగువ న్యాయస్థానాలలో బెయిల్ కోసం పిటిషన్లు దాఖలు చేశారు. అయితే అందుకు కేంద్ర దర్యాప్తు సంస్థలు గట్టిగా కౌంటర్ ఇచ్చాయి.."కవిత సామాన్యమైన వ్యక్తి కాదు. ఆమె సాక్షులను తీవ్రంగా ప్రభావితం చేస్తారు. ఇలాంటి సమయంలో విచారణ అనేది పక్కదారి పడుతుంది. అలాంటప్పుడు ఆమె జైల్లోనే ఉండాలని" దర్యాప్తు సంస్థలు కోర్టుకు విన్నవించాయి. వారి వాదనలతో ఏకీభవించిన కోర్టు కవితకు బెయిల్ మంజూరు చేయలేదు. మనీష్ సిసోడియాకు బెయిల్ రావడంతో.. కవితకు కూడా ఊరట లభిస్తుందని అందరూ భావించారు. కానీ అలా జరగలేదు. దీంతో భారత రాష్ట్ర సమితి నాయకులు మరోసారి నిరాశలో మునిగిపోయారు. కాగా ఇటీవల కవిత అరెస్టుకు సంబంధించి తొలిసారి కేసీఆర్ స్పందించారు. బిడ్డ అరెస్టు అయితే ఈ తండ్రికి మాత్రం బాధ ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు.

# అంగన్వాడి కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను పక్కాగా పర్యవేక్షించాలి - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, ఆగస్టు-13: జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లల ఎదుగుదలను పక్కాగా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పనితీరు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. అంగన్ వాడి కేంద్రాల పనితీరు, అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు లబ్ధిదారుల వివరాలు, పూర్వ విద్యా కేంద్రాల ఏర్పాటుకు అంగన్వాడీ టీచర్లకు అందించిన శిక్షణ మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రంలోని పిల్లల ఎదుగుదలను పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలని, పిల్లల ఎదుగుదల పర్యవేక్షణలో అవసరమైతే సిబ్బందికి శిక్షణ అందించాలని అన్నారు. బరువు తక్కువ ఉన్న పిల్లలు, ఎదుగుదల లేని పిల్లలను గుర్తించి వారికి అవసరమైన అదనపు పౌష్టికాహారం అందజేయాలని కలెక్టర్ సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో సామ్ (బరువు తక్కువ) , స్టంట్ (ఎత్తు తక్కువ) పిల్లలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు బాలామృతం ప్లస్ పోషకాహారం అందజేయాలని కలెక్టర్ తెలిపారు. పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా మానిటర్ చేయాలని, అంగన్ వాడి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడి కేంద్రాలను పూర్వ విద్యా కేంద్రాలుగా (ప్రీ స్కూల్) గా ప్రభుత్వం తీర్చిదిద్దిందని, ప్రతి అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు ప్రీస్కూల్ పాఠ్యాంశాలు సిలబస్ తూచా తప్పకుండా అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అందించిన కరదీపిక ,ప్రియదర్శిని ప్రకారం పిల్లలకు పాఠ్యాంశాల సిలబస్ బోధన జరగాలని అన్నారు. ప్రీ స్కూల్ నిర్వహణ ను సూపర్వైజర్లు నిరంతర తనిఖీలతో పర్యవేక్షించాలని, అంగన్వాడి టీచర్లకు అవసరమైన శిక్షణ, సలహాలు ఎప్పటికప్పుడు అందించాలని, పిల్లలకు వినూత్న పద్ధతులలో పాఠ్యాంశాలు బోధించే అంశం లో అంగన్వాడీ టీచర్లచే అవసరమైన యాక్టివిటీస్ చేయించాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, గర్భిణీ స్త్రీలు రెగ్యులర్ గా అంగన్వాడి కేంద్రానికి వచ్చి పౌష్టికాహారం తీసుకుంటున్నారా లేదా అనే అంశాన్ని సూపర్వైజర్ పర్యవేక్షించాలని, గర్భిణీ స్త్రీలు రాని పక్షంలో దానికి గల కారణాలను తెలుసుకుంటూ వారిని ఫాలో అప్ చేయాలని కలెక్టర్ సూపర్ వైజర్ లకు సూచించారు. అనంతరం బేటి బచావో బేటి పడావో కు సంబంధించిన హెల్ప్ లైన్ నంబర్లకు సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్,సిడిపిఓ కవిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపూర్ లో సాంఘిక సంక్షేమ పాఠశాలను డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్కమంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ అది



జగిత్యాల ఆగస్టు 13 తెలంగాణ నుండి ఫోకస్ ప్రతినిధి : జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం పెద్దాపూర్ లో సాంఘిక సంక్షేమ పాఠశాలను డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క,మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ ,మేడిపల్లి సత్యం,సంజయ్ కుమార్ గార్ల తో కలసి ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సందర్శించారు. ఇటీవల పెద్దాపూర్ గురుకుల స్కూల్ లో మరణించిన విద్యార్థుల తల్లిదండ్రులను పరామర్శించి జరిగిన ఘటన పై ప్రిన్సిపల్ తో పాటు విద్యార్థులు ,వారి తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు..

# సీతారామ ప్రాజెక్ట్ ఘనత కాంగ్రెస్, బీఆర్ఎస్ క్రెడిట్ వార్ షురూ



**ఖమ్మం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు ప్రారంభానికి సిద్ధమయింది. ఇప్పటికే ట్రయల్ రన్ విజయవంతంగా నిర్వహించారు. ఈ పంప్ హౌస్ నిర్మాణం పూర్తి కావడంతో ఆగస్టు 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిని ప్రారంభించనున్నారు. తర్వాత రేవంత్ రెడ్డి బహిరంగసభలో ప్రసంగించనున్నారు. 2026 ఆగస్టు నాటికి సీతారామ ప్రాజెక్టు కింద ప్రతి ఎకరాకు సాగునీరు అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ చెబుతోంది. బిఆర్ఎస్ ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన సీతారామ ప్రాజెక్టు ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో పూర్తయ్యే దశకు చేరుకుందని మంత్రులు ప్రకటించారు. గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు ద్వారా పూర్తి ఆమోదం పొందామని.. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు గోదావరి నది నుండి 67 టిఎంసిల నీరు అందుతుందని స్పష్టం చేస్తున్నరు. బీఆర్ఎస్ పాలనలో అసమర్థత, వృథా ఖర్చులు ఉన్నాయని, రీడిజైనింగ్ ముసుగులో ప్రాజెక్టు వ్యయాన్ని రూ. 2,400 కోట్ల నుంచి రూ. 18,000 కోట్లకు పెంచారని అంటున్నారు. ఎన్ని సమస్యలు ఎదురైనా.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టును పూర్తి చేస్తోందన్నారు.సీతారామ ప్రాజెక్టు బీఆర్ఎస్ కష్టానికి ప్రతిఫలమని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కేసీఆర్ సాధించిన విజయాలను మీవిగా చెప్పుకోవడానికి తాపత్రయం పడుతున్నారని మండిపడ్డారు. ఎనిమిది నెలల కాలంలో ఒక్క మంచి పని కూడా చేయలేదన్నారు. సీతారామ ప్రాజెక్టు నిర్మాణం కోసం మేం కృషి చేస్తుంటే ఇదే కాంగ్రెస్ నాయకులు కోర్టుల్లో కేసులు వేశారు... అప్పుడు బీఆర్ఎస్‌లో మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వర్ రావు మాట మార్చారున్నారు. సీతారామ ప్రాజెక్టు నిర్మాణం బీఆర్ఎస్ పార్టీ ఘనత కాదని తుమ్మలను గుండెల మీద చేయి వేసుకోని చెప్పాలని సవాల్ చేశారు. కేసీఆర్ లేకుండా ఉంటే అంత గొప్పగా సీతారామ ప్రాజెక్టుకు రూపకల్పన జరిగేది కాదని సీతారామ కేసీఆర్ కల.. ఇది ఆయన కృషి ఫలితం అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో 90 శాతం ప్రాజెక్టు పూర్తయిందని హరీష్ రావు లెక్కలు చూపించారు. పంపులు, మోటార్లు కూడా అప్పుడే పెట్టాం. సబ్ స్టేషన్ల నిర్మాణం కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే జరిగింది. ఇది అందరికీ తెలుసు. ఇదంతా కాంగ్రెస్ ప్రభుత్వం చేసినట్లు ప్రజలను నమ్మించడం పొరపాటన్నారు. మీ పరిపాలనలో నిర్మించినప్పుడు మీ ఘనతగా చెప్పుకుంటే మాకు అభ్యంతరం లేదు. ఇతరుల ఘనతను తమ ఘనతగా చెప్పుకునే దరిద్రం నుంచి బయటకు రావాలని హరీశ్‌రావు సలహా ఇచ్చారు. మొత్తంగా పదిహేనో తేదీన రేవంత్ రెడ్డి ప్రారంభించనున్న సీతారామ ప్రాజెక్టు మరింత రాజకీయ దుమారం రేగడం ఖాయంగా కనిపిస్తోంది.

# రాజన్న 33 రోజుల హుండీ ఆదాయం

## రూ.1కోటి,31లక్షల,19వెయిల,460రూపాయిల 92 గ్రాముల బంగారం




వేములవాడ ఆగస్టు 13 తెలంగాణ నుండి ఫోకస్ ప్రతినిధి : వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో భక్తులు సమర్పించిన కానుకలు నగదును మంగళవారం రోజు ఆలయ కళాభవన్ లో లెక్కింపు నిర్వహించారు ఈ లెక్కింపులో .1కోటి,31లక్షల,19వెయిల,460రూపాయిల నగదు రాగా 92 గ్రాముల బంగారం :9కిలోల,600మిలిగ్రాములు. వెండి సమకూరినట్లు ఈఓ కె వినోద్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో ఈ ఓ లు పర్యవేక్షకులు ఆలయ సిబ్బంది తో పాటుగా ఏసీ కార్యాలయం పరిశీలకులు సత్యనారాయణ లతో శ్రీ శివ రామకృష్ణ భజన మండలి సేవా సమితి హుండీ లెక్కింపు లో పాల్గొన్నారు. ఎస్పీఎఫ్ సిబ్బంది వారు భద్రత ఏర్పాట్లు చూసారు.

# మెరుగైన, పారదర్శకమైన వైద్య సేవలు అందించాలి : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



సిరిసిల్ల 13, ఆగష్టు : వైద్యం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన, పారదర్శకమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ సిరిసిల్ల పట్టణం పీఎస్ నగర్ లోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా చేసి, ఔట్ పేషెంట్ రిజిష్టర్, ల్యాబ్, ఫార్మసీ, ఇన్ పేషెంట్ బెడ్స్, తదితర వాటిని పరిశీలించారు. ప్రతీరోజూ ఎంత మంది రోగులు ఆరోగ్య కేంద్రానికి వస్తారు..? ఎలా వైద్యం అందిస్తారు..? ఎన్ని శాంపిల్స్ ను టీ హబ్ కు పంపిస్తారు అనే వివరాలను సంబంధిత మెడికల్ ఆఫీసర్ ను అడిగి కలెక్టర్ ఆరా తీశారు. వైద్యం కోసం వచ్చే రోగులకు వైద్య సేవలు అందించడంలో అలసత్వం ప్రదర్శించవద్దని, వారితో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. డెంగ్యూ కేసులపై కలెక్టర్ ఆరా తీశారు. ఎన్ని కేసులు రిజిష్టర్ అయ్యాయి.. ఎంత మంది మెరుగయ్యారు అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్ర స్థాయిలో ఉన్న ఏఎన్ఎం లు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. క్రమం తప్పకుండా ఏఎన్సీ చెకప్ లు చేయాలని ఆదేశించారు. తనిఖీలో మెడికల్ ఆఫీసర్ లక్ష్మీప్రసన్న, సిబ్బంది ఉన్నారు.

# రాజ్యసభకు పెరుగుతున్న ఆశవహులు



**హైదరాబాద్ :** లంగాణలో రాజ్యసభ ఎన్నిక జరగనుంది. కాంగ్రెస్ పార్టీకి రాజ్యసభ స్థానం దక్కుతుంది. బలాబలాలను పరిశీలిస్తే కాంగ్రెస్ కే రాజ్యసభ పదవి దక్కుతుంది. కె.కేశవరావు బీఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరడంతో ఈ ఎన్నిక జరుగుతుంది. కేకే రాజ్యసభ పదవికి కూడా రాజీనామా చేశారు. దీంతో ఈ పోస్టుకు ఎన్నిక జరుగుతుంది. పదేళ్ల తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆశావహుల సంఖ్య కూడా ఎక్కువగా ఉంది. రాజ్యసభ స్థానం దక్కించుకోవడానికి అనేక మంది పోటీ పడుతున్నారు. సీనియర్ నేతల నుంచి గత ఎన్నికల్లో టిక్కెట్ రాని వాళ్లంతా ఈ పోస్టుకోసం ప్రయత్నిస్తున్నారు. తెలంగాణ కాంగ్రెస్ లో సీనియర్ నేతలకు కొదవలేదు. పార్టీని నమ్ముకుని పదేళ్ల నుంచి ఉన్న వారు అనేక మంది ఉన్నారు. పార్టీ జెండాను వదలకుండా అధికారంలోకి వచ్చినా, రాకపోయినా పార్టీని బలోపేతం చేయడం కోసం చాలా మంది చాలా రకాలుగా ప్రయత్నాలు చేశారు. ఇప్పుడు వాళ్లంతా పదవుల కోసం ఎదురు చూస్తున్నారు. కొందరు 2023 ఎన్నికల్లో పోటీ చేసి ఓటమిపాలయిన నేతలు కూడా తమకు రాజ్యసభ స్థానం ఇవ్వాలని ప్రయత్నిస్తున్నారు. ఢిల్లీలో లాబీయింగ్ చేస్తున్నారని తెలిసింది. తాము ఇన్నేళ్లు పడిన కష్టానికి తమకు ఒక అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. హైకమాండ్ ఇంకా దీనిపై వారికి ఎలాంటి హామీ ఇవ్వలేదు.. అయితే సీనియర్ నేత వి. హనుమంతరావు ఈ పోస్టుపై బాగా ఆశలు పెట్టుకున్నారు. అలాగే గత ఎన్నికల్లో టిక్కెట్ దక్కని అద్దంకి దయాకర్ సయితం తనకు పదవి వస్తుందని ఆశతో ఉన్నారు. వీరితో పాటు గత ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలయిన మధుయాష్కీ వంటి వారు కూడా తమకున్న పలుకుబడితో ఢిల్లీలో పార్టీ పెద్దలను కలసి తమకు రాజ్యసభ స్థానం ఇవ్వాలని అభ్యర్థిస్తున్నట్లు తెలిసింది. వీరితో పాటు మరికొందరు సీనియర్ నేతలు కూడా ఇప్పటికే ఢిల్లీ బాట పట్టారు. కొందరు నేతలు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలసి తమ పేరును హైకమాండ్ కు పంపాలంటూ వినతులను అందచేస్తున్నారు.కానీ హైకమాండ్ ఆలోచన వేరే విధంగా ఉందన్న ప్రచారం జరుగుతుంది. సీనియర్ నేత అభిషేక్ సింఘ్వీ పేరును హైకమాండ్ పరిశీలిస్తున్నట్లు ఢిల్లీ లెవెల్లో ప్రచారం జరుగుతుంది.

# జాతీయ జెండా ను ఆవిష్కరించనున్న ప్రభుత్వ విప్ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ



సిరిసిల్ల, ఆగస్టు 13 : భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం సిరిసిల్ల జూనియర్ కాలేజి గ్రౌండ్ లో ఆవిష్కరించనున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం నుంచి జారీ అయిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

Edited, Printed, Published and Owned by B. Narsingh, Printed at Vijetha Graphics & Offset Printers, H.No. 19-6-109, Godavarkhani,Karimnagar, Telangana State.
Published at H.No. 15-4-76/4, Jawaharnagar, Godavarikhani, Karimnagar, Telangana State,. Editor B. Narsingh, Email : kranthi995@gmail.com, tnfocus5@gmail.com
Website : telangananundifocus.com Cell : 7995282199, 9959954795.